ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్ కార్యకలాపాలు

**ANDHRA PRADESH**
**LEGISLATIVE COUNCIL DEBATES**

అధికార నివేదిక

# OFFICIAL REPORT

సోమవారం, ఫిబ్రవరి 09, 2009

ఏడవ సమావేశము, సంపుటము I నంబరు 4

సర్వధారి నామ సంవత్సర మాఘ శు. 15.

**MONDAY, THE 9th FEBRUARY, 2009**

**SEVENTH SESSION, VOLUME I, NO.4**

**20 MAGH, 1930 S.E.**

* * * * *

శాసన పరిషత్తు సచివాలయము,
పబ్లిక్ గార్డెన్స్,
హైదరాబాద్ – 500 004.

**LEGISLATURE SECRETARIAT,**
**PUBLIC GARDENS,**
**HYDERABAD - 500 004.**

## ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| చైర్మన్ | : | డా. ఎ. చక్రపాణి |
| డెప్యూటీ చైర్మన్ | : | శ్రీ మహ్మద్ జానీ |
| ఉపాధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ వాసిరెడ్డి వరద రామారావు |
| | | శ్రీ బి. కమలాకర రావు |
| | | డా. రాయపాటి శ్రీనివాస్ |
| | | డా. మసాల పద్మజ |
| కార్యదర్శి | : | డా. ఎస్. రాజ సదారామ్ |
| ప్రత్యేక కార్యదర్శి | : | శ్రీ కె. గోపాల కృష్ణయ్య |
| సంయుక్త కార్యదర్శి | : | శ్రీ డి. శివరావు |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ ఎం. పాండురంగాచార్య |
| | | శ్రీ ఎం.వి.వి. సత్యానందం |
| | | శ్రీ పి. సీతారాములు |
| | | శ్రీ డి. నర్సింహులు |
| | | శ్రీ పి. సత్యనారాయణ |
| | | శ్రీ కె. సుభాష్ చంద్రబోస్ |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ డి. సత్యనారాయణ |
| | | శ్రీ ఎ. రాంరెడ్డి |
| | | శ్రీ టి. రాంచందర్ |
| | | శ్రీమతి వి. గిరిజాసుందరి |
| | | శ్రీ ఎస్. జయరాం |
| | | శ్రీ కె. సత్యనారాయణరావు |
| | | శ్రీ మహ్మద్ జహీరుద్దీన్ |
| | | శ్రీమతి ఎ. సాయి లక్ష్మి |
| | | శ్రీమతి ఎస్.ఎ. జ్యోతి |
| | | శ్రీ జి. వెంకట కృష్ణ |
| | | శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు |
| | | శ్రీ జి.ఎల్. నరసింహారావు |
| | | శ్రీమతి వి. ప్రభ |
| | | శ్రీమతి వై. వెంకట రమణమ్మ |
| మార్షల్ | : | శ్రీ ఆర్. సీతారామారావు |
| చీఫ్ రిపోర్టర్ | : | ఎల్. తిరుమలరావు |

* * * * *

## ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు కార్యకలాపములు
## అధికార నివేదిక
## సోమవారం, ఫిబ్రవరి 09, 2009

### విషయ సూచిక


1. సభా కార్యక్రమము :
విషయము: వాయిదా తీర్మానముల అనుమతి గురించి.

2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానాలు :

3. సభా సమక్షంలో ఉంచిన పత్రములు :

4. అర్జీల సమర్పణ :

5. ప్రత్యేక ప్రస్తావనలు :

6. గవర్నరు ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే ప్రతిపాదనపై చర్చ :
(కొనసాగింపు)

7. 2008 - 2009 సంవత్సరానికి వ్యయపు అనుబంధ అంచనాల సమర్పణ :


* * * * *

# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు

**2009, ఫిబ్రవరి 9 వ తేది, సోమ వారము**

**ఏడవ సమావేశపు నాలుగవరోజు**

**(గౌరవ ఛైర్మన్ గారు అధ్యక్ష స్థానం వహించారు. ఉదయం 10.00 గం. లకు సభ సమావేశమైంది.)**

**సభా కార్యక్రమము**

**విషయం: వాయిదా తీర్మానముల అనుమతుల గురించి**

శ్రీ చేరుపల్లి సీతారాములు (అసెంబ్లీ) : అధ్యక్షా, మేం అడ్జోర్న్‌మెంట్ మోషన్ యిచ్చామండీ.

శ్రీ దాడి వీరభద్ర రావు (విశాఖ పట్టణం) : అధ్యక్షా, చట్ట సభలలో బి.సి. లకు 33 ఒకటీ బై మూడు రిజర్వేషను కల్పించడం గురించి కూడా గతంలో శాసన సభలో తీర్మానం చేశారనీ, దానిని శాసన మండలిలో కూడా తీర్మానం పెట్టవలసిందిగా మేం డిమాండ్ చేయడం, తమరిని అడగడం జరిగింది. తర్వాత సెషన్‌లో పెడతామని రాజశేఖర రెడ్డి గారు చెప్పడం జరిగింది. కాని పెట్టలేదు. ఈ సారి అయినా ఆ రెజల్యూషన్‌ను పెడితే బాగుంటుందని తమరిని అభ్యర్థిస్తున్నాను.

మిస్టర్ ఛైర్మన్: మరి మీరు అడుగుతున్నారు. కాని ఇది అసలే రిజర్వుడ్ ఫర్ నాన్ అఫిషియల్ డే.

శ్రీ దాడి వీరభద్ర రావు : అధ్యక్షా, గవర్నమెంటు ఈ తీర్మానాన్ని శాసన పరిషత్తులో పెట్టేందుకు ముందుకు వస్తుందని అన్నారు కాబట్టి, గవర్నమెంటును ఈ తీర్మానాన్ని పెట్టవలసిందిగా రిక్వెస్టు చేస్తున్నాను.

MR.CHAIRMAN: I have received two Adjournment Motions. One from Sri Dadi Veera Bhadra Rao and another from Sri Ch. Seetaramulu. Both the Adjournment Motions are disallowed. Other than that, I have not received any other adjournment motion from any body or from you.

శ్రీ బి. మోహన్ రెడ్డి (మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్) : అధ్యక్షా, ఎయిడెడ్ టీచర్సు గురించి, రిక్రూట్‌మెంట్స్ లేకపోవడం గురించి మాట్లాడేందుకు అవకాశం యిస్తామని మొన్న తమరే చెప్పారండీ. ఆ రోజు మేం వెల్‌లో కూర్చుని, డైరెక్టరు ప్రభుత్వానికి వ్యతిరేకంగా పని చేస్తున్నదని చెప్పాము. వారలా ఎందుకు పని చేస్తున్నారో తెలుసుకోవాల్సి వుందని, అడిగినప్పుడు, తమరు డైరెక్టరు గారిని పిలిచి, మమ్మల్ని పిలిచి మాట్లాడిస్తామని హామీ యిచ్చారు.

శ్రీ పోచిం రెడ్డి సుబ్బారెడ్డి (కడప, అనంతపూర్, కర్నూల్) : అధ్యక్షా.....

మిస్టర్ ఛైర్మన్ : సుబ్బా రెడ్డి గారూ మీరు దయచేసి కూర్చోండి. క్వశ్చనవర్ చాలా ముఖ్యమైంది. You cannot take the time of the House as you like. This is the procedure. Because, there are two Adjournment Motions before me, I have replied to them and not to you. Please take your seat. Kindly understand it.

**నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాదానాలు**

**శ్రీకాకుళం జిల్లా, రాజాం మండలం, ఒంజరంపేట దళితులపై దాడి**

ప్రశ్న నెం. 31 (2307)
శ్రీ ఎమ్.వివిఎస్. శర్మ :

గౌరవనీయులైన హోం శాఖ మంత్రి గారు దయచేసి ఈ కింది సమాచారం తెలియజేస్తారా?

అ) 15.01.2009 వ తేదీన శ్రీకాకుళం జిల్లా, రాజాం మండలం, ఒంజరం పేట దళితులపై అగ్ర కులాల వారు దాడి జరిపిన విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా?

ఆ) దాదాపు ఒక సంవత్సరం పూర్వం అదే గ్రామానికి చెందిన దళితులపై ఇదేరీతిలో దాడి జరిగిన విషయం కూడా వాస్తవమేనా?

ఇ) అయితే, ఈ విషయంలో, దళితుల రక్షణకు తీసుకున్న చర్యలేమిటి?

ఈ) దాడికి గురయిన దళితులకు ఏదేని నష్ట పరిహారం చెల్లించడమయిందా?

హోం శాఖ మంత్రి గారు (శ్రీ కె. జానా రెడ్డి):

అ) అవునండీ.

శ్రీకాకుళం జిల్లా, రాజాం మండలం, ఒంజరం పేట, సారంథి గ్రామం వద్ద బి.సి కులానికి చెందిన గ్రామస్థులు ఎస్.సి. కులాల వారిపై దాడి జరిపారు. ఈ సంఘటన 14.01.2009 వ తేదీన 22 గంటల 15 నిమిషాలకు చోటు చేసుకుంది. 1989, ఎస్.సి లు అండ్ ఏస్.టి.లు (పి.ఎ.ఓ) చట్టంలోని (3)(1)(x), ఐ.పి.సి. 34 తోబాటు 448, 323 సెక్షనుల క్రింద నేరం నెం. 06/09 గా రాజాం పోలీసు స్టేషనులో కేసు నమోదు చేయడమయింది.

ఆ) లేదండీ.

దాదాపు సంవత్సరం పూర్వం అదే గ్రామంలో ఇట్టి సంఘటన ఏదీ జరుగలేదు.

ఇ) 14.01.2009 తేదీనాడు జరిగిన సంఘటనలో, 9 మంది నేరస్థులను అరెస్టు చేసి రిమాండుకు పంపడమయింది. ఈ సంఘటన జరిగిన వెనువెంటనే పోలీసులు హుటాహుటిన ఆ గ్రామానికి చేరుకున్నారు. గ్రామంలో సాధారణ పరిస్థితులు నెలకొనేంత వరకు మూడు రోజుల పాటు పోలీసు పికెటును ఏర్పాటు చేయడమయింది. ఈ కేసు దర్యాప్తులో వుంది.

ఈ) 14.01.2009 వ తేదీన జరిగిన ఈ సంఘటనలో షెడ్యూల్డు కులాలకు చెందిన ఎనిమిది మంది గాయపడ్డారు. కోర్టులో కేసు ఛార్జిషీటు దాఖలు చేసిన వెంటనే సాధ్యమైనంత త్వరలో దాడికి గురయిన వ్యక్తులకు నష్ట పరిహారం యివ్వడమవుతుంది. అంటే ఛార్జిషీటును కోర్టుకు పంపిన వెంటనే 25 శాతం సహాయాన్ని, మిగిలిన 75 శాతం మొత్తాన్ని కింది కోర్టులో నేరస్తులను శిక్షించిన వెంటనే చెల్లించడమవుతుంది.

శ్రీ ఎమ్.వి.ఎస్. శర్మ (శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం) : అధ్యక్షా, తమరి ద్వారా మంత్రి గారిని నేను వివరణ కోరుతున్నాను. మొదటిది దాడికి గురైన 14 మంది దళితుల మీద కంప్లైంటు నమోదు చేశారు. అయితే, వారిలో నలుగురిని ఇంతవరకూ అరెస్టు చేయలేదు. దానికి కారణం ఏమిటి? పోలీసు వారు 9 మందిని అక్యూస్డ్‌గా నిర్ణయించడం ఎంతవరకు న్యాయం? అయినా నిందితులుగా నిర్ణయించిన వారిలో కొందరిని అరెస్టు చేసి, కొందరిని చేయకపోవడం ఏమిటి? ఎస్.సి, ఎస్.టి, ఎట్రాసిటీస్ కింద కేసులు నమోదు చేయాలని చాలా స్పష్టంగా చట్టం వున్నది. అయినప్పటికీ ఆ చట్టం కింద నిందితులపై ఎందుకు ఇంతవరకూ కేసు నమోదు చేయలేదు? అయితే, దిగువ స్థాయి అధికారులు ఇందులో వున్న వాస్తవాలను యింతవరకూ చెప్పారో లేదో, గత సంవత్సరం యిదే సమయంలో అక్కడ ఇటువంటి దాడి జరిగితే, ఆ ఊరిలో వున్నటువంటి పెద్దలు, సర్పంచి, స్థానిక అధికారులు అందరూ కలసి కూర్చుని, ఇకముందు ఇలాంటివి జరుగకుండా చూస్తామని హామీ యిచ్చి, ఎటువంటి కేసూ లేకుండా మాఫీ చేశారు. ఆ హామీని ఉల్లంఘించి ఈ రోజు మళ్లీ దాడి జరిగింది. కాని హోం మంత్రి గారికి అటువంటి సంఘటనే జరుగలేదనే రిపోర్టు వచ్చింది. అంటే దిగువ స్థాయి అధికారులు మంత్రి గారికి సమగ్రమైనటువంటి సమాచారాన్ని ఇస్తున్నట్లు లేదు. సమగ్రమైన రిపోర్టు పంపినట్లు లేదు. కాబట్టి, దయచేసి మంత్రి గారు మరొకసారి అధికారులను ఆదేశించి, దిగువ స్థాయి వాస్తవాలను మరొకసారి విచారించి, ఇంకా అరెస్టు కాని నిందితులను అరెస్టు చేసే విధంగా ఆదేశాలివ్వాలి.

అలాగే, నష్టపోయిన వారికి నష్ట పరిహారం చెల్లించడం జరిగిందని ఇందులో వారు చెబుతున్నారు. కాని ఇంతవరకూ ఎక్కడా కూడా ఒక్క పైసా కూడా ఎవరికీ చెల్లించబడలేదు. ఆ వాస్తవాన్ని కూడా వారు వెరిఫై చేసి, ఆ నష్ట పరిహారాన్ని చెల్లించే విధంగా వారికి న్యాయం చేస్తారా? ఎస్.సి, ఎస్.టి, ఎట్రాసిటీస్ యాక్టు కింద కేసు బుక్ చేసి వారిని అరెస్టు చేస్తారా లేదా అన్న విషయాన్ని హోం మంత్రి గారిని చెప్పవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కె. జానా రెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యులు నేను ప్రశ్నకు సమాధానం యిచ్చినప్పుడు దానిని గమనించినట్లు లేరు. Protection from atrocities. కేస నమోదు చేయడం జరిగిందని నేను నా సమాధానంలో చెప్పాను. సభ్యులు దానిని గమనించాలి .

ఆల్‌రెడీ ఎస్.సి, ఎస్.టి, ఎట్రాసిటీస్ యాక్టుతోబాటు యితర సెక్షన్సు కూడా కలిపి కేసు నమోదు చేయడం జరిగింది. కేసు నెంబర్ 6 నమోదు చేయడం జరిగింది. దాని తర్వాత 14 మంది అని వారికి ఇన్ఫర్మేషను వుండవచ్చు. కాని కేసు నమోదు చేసింది 9 మంది మీదనే. అక్కడ 20 మంది వుండవచ్చు, 30 మంది వుండవచ్చు. కాని కేసు నమోదు చేసింది 9 మంది మీదనే. ఇన్వెస్టిగేషన్ ద్వారా నిర్ధారణ చేసింది 9 మంది మీదనే. వారి మీదనే కేసు పెట్టడం జరిగింది. యిచ్చిన పేర్లలో ఇంకా ఎక్కువ మంది వున్నట్లయితే, వాటిని సాక్ష్యాధారలతో మాకు తెలియజేసినట్లైతే, ఇన్వెస్టిగేషన్ పూర్తయినా కూడా వారి పేర్లను యాడ్ చేయడం, లేదు వున్న వారికి దీనితో సంబంధం లేదని సాక్ష్యాధారాలతో తెలిపినట్లైతే వారి పేర్లను డిలీట్ చేయడం

జరుగుతుంది అధ్యక్షా. అడ్వకేట్‌గా మీకు ఈ విషయం తెలిసిందే అధ్యక్షా. అందువల్ల గౌరవ సభ్యులు చెప్పిన అంశాన్ని దృష్టిలో పెట్టుకుని తప్పుని సరిగా ఇంకా ఎక్కువ మంది వున్నారంటే, వారందరికీ న్యాయం చేయడం జరుగుతుంది. ఇన్వెస్టిగేషన్ సక్రమంగా చేయడానికి మేం ఎఫర్ట్ చేస్తాము.

అలాగే సభ్యులు కాంపెన్సేషన్ గురించి మాట్లాడుతూ, ఎక్కడా కాంపెన్సేషన్ గురించి స్పష్టంగా చెప్పలేదు, ఎక్కడా ఒక్క పైసా చెల్లించబడలేదు అన్నారు. కాని నేను తెలిపిన సమాధానంలో చాలా స్పష్టంగా తెలియజేశాను. గౌరవ సభ్యులు ఒకసారి దానిని గమనించాలి.

ఉ. 10.10

స్పష్టంగా చెబుతున్నాను. గౌరవ సభ్యులు గ్రహించాలి. కాంపెన్‌సేషన్ ఇస్తాం. కాని నష్టపరిహారం చెల్లించడానికి ఒక పద్ధతున్నది, చట్ట మున్నది, గైడ్‌లైన్స్ ఉన్నాయి. ఏమిటీ అంటే, చార్జ్ షీట్ వేసిన తరువాత ఇవ్వవలసిన నష్టపరిహారంలో 25 శాతం బాధితుడికి ఇవ్వాలి. తరువాత లోయర్ కోర్టులో శిక్ష పడిన తరువాత మిగిలిన 75 శాతం ఇవ్వాలి. ఇప్పుడు చార్జ్‌షీట్ ఇంకా ఫైనల్ చేసి కోర్టులో సబ్‌మిట్ చేయలేదు. చార్జ్‌షీట్ సబ్‌మిట్ చేసిన వెంటనే 25 శాతం చెల్లిస్తామనిచెప్పాం. అందులో సరిగ్గా మళ్లీ చూడండి.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు (అసెంబ్లీ): అధ్యక్షా, హోమ్ మినిస్టర్‌గారు మాట్లాడుతూ, శ్రీకాకుళం జిల్లాలోని దళితుల మీద జరిగిన అంశం మీద సమాధానం చెప్పారు. ఈ ప్రభుత్వం అట్రాసిటీస్ జరిగిన ప్రతి సందర్భంలో కూడా పెద్దవాళ్ల తరపున ఉండడం అనేది సర్వసాధారణగా జరిగేటువంటి అంశం. ఇక్కడ కూడా ఎక్యూస్డ్‌గా ఎఫ్.ఐ.ఆర్ ఫైల్ చేసినప్పుడు, ఎక్కువ మంది అందులో ఇన్వాల్వ్‌అయి ఉన్నారని రిపోర్ట్ ఇవ్వడం జరిగింది. ఏ ఇన్వెస్టిగేషన్ అని వారు అంటున్నారో, కొంతమందిని తగ్గించి 9 మంది మీద కేసు పెట్టారు. ఆ ఇన్‌వెస్టిగేషన్ యొక్క సారాంశం మనకు ఇప్పుడే అర్థమవుతుంది. అట్లాగే చార్జ్ షీట్ ను హేజన్ చేయడానికి ప్రయత్నం చేయకపోతే, ఇన్ని రోజులైన సరే, ఆ ఇస్తామన్న కాంపెన్‌సేషన్ 35 శాతం కూడా బాధితులకు సకాలంలో ఇవ్వకపోవడం వలన వారి యొక్క వైద్య ఖర్చులకు ఇబ్బందిపడ్డారు. అందుకని ఇన్సిడెంట్ జరిగిన తరువాత ఎంత కాలంలో చార్జ్‌షీట్ పెడతారు? కనీసం ఈ దళితుల మీద జరిగేటువంటి కేసుల విషయంలోనైనా ఛార్జ్‌షీట్ వెంటవెంటనే పెట్టడానికి ప్రయత్నం చేస్తారా? అందులో ఎవరినైతే ఎక్యూస్డ్‌గా సైడ్ చేసారో, వారందరినీ అందులో ఇన్వాల్వ్‌చేయడానికి ప్రయత్నం చేస్తారా? దయచేసి చెప్పవలసినదిగా తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ చేరుపల్లి సీతారాములు : అధ్యక్షా, ఛార్జ్‌షీట్ ధాఖలుచేయడానికి సమయం ఇంత అని ఏమైనా ఒక పద్ధతి అనేది ఉన్నదా? కొన్ని సందర్భలలో అధికారులకు ఇష్టం ఉంటే, ఛార్జ్‌షీట్ రెండు నెలల్లో వేస్తారు. కొన్ని కేసులలో ఏడాది, రెండేళ్లు అయినా ఛార్జ్‌షీట్ వేయరు. దీనికి గల కారణాలేమిటి? దీనికి కూడా ఏదైనా పద్ధతి ఉంటే, దయచేసి తెలియజేయాల్సిందిగా తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ బి.మోహన్ రెడ్డి : అధ్యక్షా, దళితుల మీద దాడి జరగడం అన్నది ఒక అంశం. ఈ ఎస్సీ, ఎస్టీ ఎట్రాసిటీ కేసు అనేది ఎవరి మీదంటే వారిమీద పెట్టి భయపెట్టేస్తున్నారు. మరి ఆ చట్టం దుర్వినియోగం కాకుండా, ఏమైనా చర్యలు తీసుకుంటున్నారా అని తమరి ద్వారా గౌరవ హోమ్ మినిస్టర్‌గారిని అడుగుతున్నాను.

మిస్టర్ ఛైర్మన్: ఇది ప్యూర్లీ జనరల్ క్వశ్చన్.

శ్రీ ఎం.వి.ఎస్.శర్మ: అధ్యక్షా, దాడికి గురైన వారు, 14 మంది మీద ఫిర్యాదు చేసారు. వారిలో 9 మందిని మాత్రమే కేసులో పెట్టి, మిగతా వాళ్లను వదిలిపెట్టారు. మెయిన్‌గా దాడి చేసిన వాళ్ల మీద కేసు నమోదు చేయలేదు. వాళ్లు గ్రామంలో తిరుగుతూ, దళితులను బెదిరిస్తూ, మమ్మల్ని ఎవరూ ఏమీ చేయలేరని, అక్కడ అభద్రత సృష్టిస్తున్నారు. ప్రభుత్వం వారి పట్ల ఉపేక్షా భావంతో ఉండటం, స్థానిక అధికారులు వాళ్లను కవర్ చేసే పద్ధతిలో వ్యవహరించడం వల్ల, అక్కడ తీవ్రమైన un-certainty ఉన్నది. దీనిని గౌరవ హోమ్ మంత్రిగారు దృష్టిలో ఉంచుకొని, ఆ మిగిలిన వాళ్ల మీద కూడా మళ్లా విచారణ జరిపి కేసు నమోదు చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ జూపూడి ప్రభాకరరావు (నామినేటెడ్) : అధ్యక్షా, దళితుల మీద అగ్రవర్ణాలకు చెందిన వాళ్లు, అవసరమనుకున్నప్పుడు దాడులు చేసి, తరువాత కాంపెన్‌సేషన్ 25 శాతం, 75 శాతం ఇస్తామని, ఆ ఇచ్చేదాంట్లో కూడా కొద్దిగా లేటు ఉండవచ్చునని అంటున్నారు. ఇది ఎందుకో కొంచెం బాధగా ఉంది. ప్రస్తుతం ఉన్న చట్టాలను ఉపయోగించి, అసలు దళితుల మీద దాడులు జరగకుండా, పోలీసు యంత్రాంగానికి సరైన విధానాన్ని ఇచ్చి, అక్కడున్న వాళ్లను జాగ్రత్తపరచలేమా?

రెండవది, జరిగిన తరువాత main accused ను వదిలేసి, అమాయకులైన వాళ్లను కొంతమందిని తీసుకువెళ్లి, అరెస్ట్ చేసామంటే అరెస్ట్ చేసామని చెప్పడం. మిగతా వాళ్లందరూ కూడా కాలర్ ఎగరేసుకుని, ఈ రాష్ట్రంలో గాని, మా ఊళ్లో గాని, "దళితులలో ఎవడైనా దమ్ముంటే మమ్ములను కాదని ఏమైనా చేయగలరా?" అనే స్టేజీకి రావడం జరుగుతుంది. ఇది ప్రెజర్ వచ్చింది కాబట్టి, ప్రత్యేకంగా దీని గురించే మాట్లాడదాం. నిన్నగాక మొన్న పొదిలిలో కూడా ఇలాంటి విషయం జరిగింది. అక్కడ 14 మంది మీద కేసు పెడితే, 14 మందిలో ముగ్గురిని తప్పించి, మిగతా అమాయకులైన వాళ్లను, రెడ్లను తీసుకువెళ్లి జైలులో పెట్టారు. ఆ ముగ్గురు మాత్రం బ్రంహ్మాండంగా బయట తిరుగుతున్నారు. వాళ్లను ఎందుకు అరెస్ట్ చేయలేదంటే, "మాకు ప్రెజర్స్ ఉన్నాయని", అక్కడున్న సి.ఐగారు నాతోటి ప్రత్యక్షంగా చెప్పడం జరిగింది. ప్రెజర్స్ ఉంటే ఉండవచ్చుగాని, అసలు న్యాయం ఎవరు చేయాలి? ప్రభుత్వం చేయకుండా, అధికారులు చేయకుండా, వీళ్లకు న్యాయం ఎవరు చేయాలి? వాళ్లు ఎటుపోవాలి?

మూడవది, ఇలాంటి పనులు జరిగినప్పుడు, గౌరవ సభ్యులు మోహన్ రెడ్డిగారు మాట్లాడుతూ, ఎట్రాసిటీ యాక్ట్ దుర్వినియోగం అవుతుందన్నారు. అసలు మాకు ఏమి న్యాయం జరగడం లేదు, అన్యాయం జరుగుతుందని దళితులందరూ అంటూ ఉంటే, ఎక్కడో ఒక చోట దుర్వినియోగం జరిగితే, దానిని బూతద్దంలో చూపించి, అసలు జరుగుతున్న దానిని ప్రక్కదారి పట్టించే విధానం కూడా ఒకటి కనిపిస్తున్నది. దీనిని కూడా మనం చాలా కూలంకషంగా చర్చించి...

మిస్టర్ ఛైర్మన్: మోహన్ రెడ్డిగారు ఎప్పుడు సెకెంట్ సైడ్‌గా ఆర్గ్యూ చేస్తారు.

శ్రీ జూపూడి ప్రభాకరరావు: అధ్యక్షా, వారు ఆర్గ్యూ చేయకూడదని నేను చెప్పడంలేదు. అసలు విషయం వచ్చినప్పుడు అది దుర్వినియోగం అవుతుందంటే... అసలు విషయాన్ని ప్రక్కదారి పట్టించడానికి

చేస్తున్న అంశంగా నేను భావిస్తున్నాను. ఎక్కడైనా ఒకచోట దుర్వినియోగం కాలేదని నేను చెప్పడంలేదు. దుర్వినియోగం జరిగితే, జరిగి ఉండవచ్చునుగాని, నిజంగా జరిగిన అంశాలను ఎవరు చూపించాలి?

శ్రీ బి.మోహన్ రెడ్డి: అధ్యక్షా, దళితుల రక్షణ ఎంత ఇంపార్టెంటో, ఇతర కులాల రక్షణ కూడా అంతే ఇంపార్టెంట్.

మిస్టర్ ఛైర్మన్: ఇది మళ్లీ డిస్కషన్‌గా అయిపోతుంది, ప్రభాకర్ గారూ....

శ్రీ జూపూడి ప్రభాకరరావు: అధ్యక్షా, అందరినీ రక్షించడం కోసమే, ఈ ప్రభుత్వాలు, ప్రభుత్వ యంత్రాంగం ఉన్నది. అయితే, దళితుల మీద దాడులు చేసి, ఇతర కులాల రక్షణ కూడా అవసరం అంటే, అదేదో ఒక సామెత చెప్పినట్లు ఉంటుంది. ఆ సామెత ఇక్కడ చెపితే, బాగుండదు మొరటుగా ఉంటుంది. దళితులెక్కడ కూడా ఇతర కులాల మీద దాడులు చేసిన దాఖలాలు లేవు. ఇతర కులాలకి రక్షణ అంటే, ఈ రాష్ట్రంలో....

MR.CHAIRMAN: I am not allowing, please take your seat. Why don't you raise these points in the discussion "Vote on Account" and "Discussion on Governor's address"? I will give you time.

శ్రీ కె.జానారెడ్డి: అధ్యక్షా, ఇంకొక విషయం గౌరవ సభ్యుల దృష్టికి తీసుకువస్తున్నాను. గత సంవత్సరం జరిగిన ఇన్సిడెంట్ మన దృష్టికి రాలేదు. పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేయలేదు. ఎటువంటి కేసు జరిగినట్లు సమాచారం లేదు. ఒక వేళ అక్కడ జరిగిన ఘర్షణలలో, కౌన్సిలింగ్ మాదిరిగానో, పెద్ద మనుషులలోనూ, అటువంటివి జరగకుండా ఉండాలని చెప్పి, వారువారిగా చేసుకొని ఉంటారేమే తప్ప, పోలీసు స్టేషన్‌లో మాత్రం కేసు నమోదు కాలేదు. గత సంవత్సరం ఎటువంటి ఇన్సిడెంట్ లేదు. ఇది పూర్తి సమాచారం ఒకటి రెండుసార్లు అడిగి తెలుసుకున్న విషయం. ఇది టెక్నికల్, మీరు చెప్పేది ప్రాక్టికల్.

రెండవ విషయం 14 మంది కానివ్వండి, 50 మంది కానివ్వండి, మీకు తెలుసు ఒక రిప్రజెంటేషన్ ఎంతమంది మీద ఇచ్చినా ఎవిడెన్స్ ఎస్టాబ్లిష్ అయ్యేంతవరకూ, వాస్తవాన్ని పరిశీలించిన తరువాతనే కేసు నమోదు చేయబడుతుంది. 14 మంది మీద రిప్రజెంటేషన్ ఇచ్చారు. కాని, 9 మంది మీదనే ఎవిడెన్స్ ఎస్టాబ్లిష్ అయ్యింది కాబట్టి, 9 మంది మీదనే కేసు పెట్టినారు. గౌరవ సభ్యులు చెపుతున్నారు కాబట్టి, మళ్లీ ఒకసారి వెరిఫైచేయించి, అడిషనల్ ఇన్ఫర్మేషన్ ఏదైనా వస్తే తప్పకుండా యాక్షన్ తీసుకుంటాం.

శ్రీ జూపూడి ప్రభాకరరావు: అధ్యక్షా, Main accused మీద కేసు ఎస్టాబ్లిష్ కాకుండా పోతుందా?

శ్రీ కె.జానారెడ్డి: అధ్యక్షా, already main accused ని అరెస్ట్ కూడా చేసాము.

మిస్టర్ ఛైర్మన్: ఛార్జ్ షీట్ ఫైల్ అయ్యిందా?

శ్రీ కె.జానారెడ్డి: అధ్యక్షా, already charge sheet filed.

శ్రీ జూపూడి ప్రభాకరరావు: అధ్యక్షా, ఎవరైతే తప్పించుకొని తిరుగేవాళ్లు ముగ్గురున్నారో, ఆ ముగ్గురే main accused అని అక్కడ ఉన్న దళితుల నుండి వచ్చిన సమాచారం.

శ్రీ కె. జానారెడ్డి: అధ్యక్షా, ఒక వేళ గౌరవ సభ్యులు రెయిజ్ చేసిన దాని ప్రకారం మరోసారి మేము ఇన్వెస్టిగేషన్ చేయించి, రుజువుకు ఎస్టాబ్లిష్ అయ్యే ఆధారాలు ఉంటే తప్పనిసరిగా న్యాయం చేయడం జరుగుతుంది. తరువాత కాంపెన్సేషన్ ఇవ్వడం అనేటువంటిది మీకు ముందుగానే చెప్పాను. యాక్ట్‌లో ఉన్నదాని ప్రకారం, ఛార్జ్‌షీట్ వేసిన వెంటన్ 25 శాతం ఇవ్వాలి. ఆ తరువాత శిక్షపడిన తరువాత 75 శాతం ఇవ్వాలి. 25 శాతం ఇవ్వడానికి ఛార్జ్‌షీట్ వేయాలి. ఛార్జ్‌షీట్ వేయడానికి కూడా ఎన్నాళ్లు పడుతుందని గౌరవ సభ్యులు అడిగారు. ఈ యాక్ట్ ప్రకారం అయితే 30 రోజుల్లోనే ఛార్జ్‌షీట్ వేయాలి. ఇప్పుడు గౌరవ సభ్యులు ఒకటి గమనించాలి, ప్రస్తుతం సదరు కేసు విషయంలో 25 రోజులే అయ్యింది. అప్పుడే గౌరవ సభ్యులు చాలా ముందుకు పోతున్నారు. 25 రోజులే అయ్యింది, 14 తారీకున ఇన్సిడెంట్ జరిగింది. వెంటనే వారిని అరెస్ట్ చేయడం జరిగింది. వాళ్లను జైల్లో పెట్టడం జరిగింది. ఆ తరువాత ఛార్జ్‌షీట్ వేయడానికి యాక్ట్ ప్రకారం ఇంకా అయిదారు రోజులు అవకాశం ఉంది. ఇక జనరల్‌గా గౌరవ సభ్యులు శ్రీ చేరుపల్లి సీతారాములుగారు అడిగినదాని ప్రకారం, జనరల్ ఛార్జ్ షీట్ వేస్తే దాంట్లో, ఏదైనా కేసులో తగిన అధారాలన్నింటినీ ఋజువుచేసుకొని, ఇన్వెస్టిగేషన్‌కు పూర్తి ఆధారాలతో కోర్టులో ఫైల్ చేయకుంటే, అధ్యక్షా, మీకు తెలుసు, ఏ ఆధారాలు సరిగా లేకపోయినా ఒట్టిగానే కేసు పోతుంది. కేసును సాక్షాధారాలతోటి సరిగ్గా పరిశోధన పూర్తిచేసి, శిక్షపడేటట్లుచూడాలి. అందుకు, కొద్దిగొప్పో లేటవుతూ ఉండవచ్చును. కాని, ఇష్టంవచ్చినట్లు మొత్తానికి లేటుచేయడం కూడా కాదు. ప్రతి నెల రెవ్యూ జరుగుతుంది. నేను కూడా జిల్లాలకు వెళ్లినప్పుడు రెవ్యూచేస్తున్నాను. ఎన్ని నెలల నుండి పెండింగులో ఉన్నది, ఎందుకున్నది, చూసి దీంట్లో అధికారుల నిర్లక్ష్యం ఉంటే వారిపై యాక్షన్ తీసుకుంటున్నాం.

ఉ. 10.20

గౌరవ సభ్యులు కోరిన విధంగా వీటిని ఇంకా స్ట్రింజెంటుగా వ్యవహారించడానికి ఏర్పాటు చేస్తామని నేను మీ ద్వారా వారికి తెలియజేస్తున్నాను.

## <u>అంతర్జాతీయ పర్యాటక కేంద్రంగా అనంతగిరి</u>

ప్రశ్న నెంబర్: 32 (2231)
సర్వశ్రీ వి.భూపాల్ రెడ్డి, కనుకుల జనార్ధన్ రెడ్డి, యస్. ఇంద్రసేన్ రెడ్డి :

గౌరవనీయులైన పర్యాటన, సాంస్కృతిక శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) కేంద్ర ప్రభుత్వ, మెగా పర్యాటక ప్రాజెక్టు క్రింద ఇంటర్నేషనల్ టూరిస్టు సెంటర్‌గా రంగారెడ్డి జిల్లా అనంతగిరిని అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం ఉద్దేశిస్తున్న విషయం వాస్తవమేనా;

ఆ) అయితే, కేంద్ర ప్రభుత్వం నుండి రాష్ట్రానికి మంజూరైన మొత్తం ఎంత;

ఇ) మెగా పర్యాటక ప్రాజెక్టు క్రింద అభివృద్ధి పర్చేందుకు రాష్ట్రంలో ఏవేని ఇతర పర్యాటక కేంద్రాలను గుర్తించడమయిందా;

ఈ) అయితే, ఆ వివరాలేమిటి?

పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి (శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి):

అ) లేదండి.
ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.
ఇ) లేదండి.
ఈ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ వి. భూపాల్ రెడ్డి (మెదక్): అధ్యక్షా, మీ ద్వారా గౌరవ మంత్రి గారిని నేను కోరేదేమిటంటే, రెండు మాసాల క్రిందట, స్థానిక సర్పంచ్ ఇచ్చిన సమాధానం ప్రకారం, కేంద్ర ప్రభుత్వ నిధులతో అక్కడ ఫౌండేషన్ వేయబడింది కానీ, ఇంతవరకు అక్కడ ఎటువంటి పనులు చేపట్టబడలేదని, వాటిని అతి త్వరగా చేపట్టేటట్లు చూడాలని వారు నన్ను కోరడం జరిగింది. తద్వార నేను ఈ యొక్క విషయాన్ని సభలో ప్రస్తావించడం జరిగింది. నిజానికి అక్కడ ఫౌండేషన్ వేసిన రెండు మాసాల తరువాత కొన్ని పనులను చేపడుతున్నారనే సమాచారం కూడా నా వద్దకు వచ్చింది. దానిపైన సరైన వివరణను ఇవ్వవలసిందిగా నేను మీ ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ కనుకుల జనార్థన్ రెడ్డి (నామినేటెడ్): అధ్యక్షా, మొదటి ప్రశ్నకు సమాధానాన్ని సోదర మంత్రి గారు మీ ద్వారా చెప్పారు. నేను చెప్పేదేమిటంటే ఇది మొదట్లో రంగారెడ్డి జిల్లా కాక ముందు హైదరాబాదు జిల్లా. నిజాం సర్కార్ కుడా అక్కడకు పోయి నివసించేవాడు. ఇప్పుడు అక్కడ చాలా అభివృద్ధి చెందింది. ఇంకా వెనుకబడిన ప్రాంతం. ఇంతకు ముందు గౌరవ సభ్యులు, భూపాల్‌రెడ్డి గారు ప్రస్తావించినట్లుగా అక్కడ రెండు, మూడు మాసాల క్రిందట అభివృద్ధి చేయడానికి శంఖుస్థాపన చేసిన మాట వాస్తవమేనా? సమాధానం చెప్పాల్సిందిగా నేను మీ ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను. దీన్ని చేయడం వలన చాలా మటుకు, మొదటి నుంచి అంటే నిజాం సర్కార్ హయాం నుంచి కూడా అనంతగిరి హిల్స్ అంటే తెలంగాణా ప్రాంతంలో చాలా ప్రసిద్ధి చెందినవనేది వాస్తవం. ఇది అందరికి తెలిసిందే. దీన్ని అభివృద్ధి పరిచేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టినట్లైతే చాలా బాగుంటుందని నేను మీద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను. ఇక రెండవ విషయమేమిటంటే అక్కడ కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏమైనా ఇన్స్టిట్యూట్ పెట్టే ఆలోచన వుందా? తెలియజేయవలసిందిగా గౌరవ మంత్రి గారిని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ టి.జి.వి.కృష్ణా రెడ్డి (గుంటూరు): అధ్యక్షా, ఇ) ప్రశ్నకు సమాధానం 'లేదండి' అని గౌరవ మంత్రివర్యులు సమాధానం చెప్పడం జరిగింది. గతంలో మెగా టూరిజం ప్రాజెక్టు క్రింద సభలో ప్రశ్నవేసి అడిగినప్పుడు, నాగార్జున సాగర్‌లో మెగా టూరిజం ప్రాజెక్టును ఏర్పాటు చేసే ఉద్దేశం ప్రభుత్వానికి వుందని చెప్పి గౌరవ మంత్రి గారు వెలిబుచ్చడం జరిగింది. మరి ఇప్పుడేమో రాష్ట్రంలోని ఇతర పర్యాటక కేంద్రాలను మెగా టూరిజం క్రింద గుర్తించారా అంటే, మంత్రి గారు లేదని అంటున్నారు మెగా టూరిజం క్రింద. గతంలో

వివరాలను మెగా టూరిజం క్రింద చేపట్టడం జరుగుతోందని వారు చెప్పడం జరిగింది. అందువల్ల వాటి వివరాలను గౌరవ మంత్రి గారు తెలియజేయవలసిందిగా నేను మీ ద్వారా వారిని కోరుతున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : సభ్యులు రంగారెడ్డి జిల్లా అనంతగిరి హిల్స్‌కు సంబంధించి అడిగారు. Question relates to Ananthagiri.

శ్రీ టి.జి.వి.కృష్ణారెడ్డి: లేదు సార్, ఇ) ప్రశ్న ఏమిటంటే, "మెగా పర్యాటక ప్రాజెక్టు క్రింద అభివృద్ధి పర్చేందుకు రాష్ట్రంలో ఏవేని ఇతర పర్యాటక కేంద్రాలను గుర్తించడమయిందా? " ఆ ప్రశ్నకు సంబంధించి అడిగాను.

శ్రీ చేరుపల్లి సీతారాములు: సార్, మంత్రి గారి నుండి మీరు అడిగిన ప్రశ్నకు సమాధానం 'లేదండి' అని వచ్చింది.

శ్రీ టి.జి.వి. కృష్ణా రెడ్డి: లేదండి అంటే ఎట్లా? గతంలో చేపట్టడం జరుగుతుందని మంత్రి గారు సమాధానం చెప్పారు కాబట్టి నేను ఆ విషయాన్ని ప్రస్తావిస్తున్నాను.

శ్రీ చుక్కా రామయ్య (నల్‌గొండ, వరంగల్, కమ్మం): అధ్యక్షా, అనంతగిరిలో ఓల్డ్ హైదరాబాద్ స్టేట్ వున్నప్పుడు అక్కడ టి.బి.ఆడిటోరియం వుండేది. అంటే రోగులకు అక్కడి వాతావరణం బాగా అనుకూలిస్తుందని గుర్తించారు. ఈ విషయం గురించి ప్రభుత్వానికి ఏమైనా తెలుసా? దీన్ని దృష్టిలో పెట్టుకుని ఆ ప్రాంతాన్ని ఇంకా అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం ఏమైనా చర్యలు చేపడుతోందా, తెలియజేయవలసిందిగా గౌరవ మంత్రి గారిని నేను మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ చేరుపల్లి సీతారాములు: సార్, ఇంతకు ముందు సభ్యులు, శ్రీ టి.జి.వి.కృష్ణా రెడ్డి గారు ప్రస్తావించినట్లుగా, నాగార్జున సాగర్ విషయంతో పాటుగా నల్లగొండ జిల్లా పానగల్ ప్రాంతాన్ని కూడా టూరిజం డిపార్టుమెంటు క్రింద గుర్తించారు. కానీ, ఇంతవరకు దానిపై ఏ విధమైన అభివృద్ధికి చర్యలు ప్రభుత్వం తీసుకోలేదు. ఆ విషయం కూడా తెలియజేయాల్సిందిగా నేను మీ ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ పోచిం రెడ్డి సుబ్బారెడ్డి: అధ్యక్షా, మీ ద్వారా గౌరవ మంత్రి గారిని అడిగేదేమిటంటే, ఈమధ్య కేంద్ర ప్రభుత్వం నుంచి దేవాలయాల అభివృద్ధి కోసం బడ్జెట్ విడుదల అయ్యిందని, కడప జిల్లాకు సంబంధించి రూ.38.00 కోట్లు మంజూరైందని, ఇది టూరిజం డిపార్టుమెంటు వారు చేపడతారా, లేకపోతే దేవాదాయ శాఖ వారు చేపడతారా? దయచేసి వివరాలను తెలియజేయాల్సిందిగా మీ ద్వారా గౌరవ మంత్రి గారిని తెలియజేయవలసిందిగా నేను కోరుతున్నాను.

శ్రీ బి.మోహన్‌రెడ్డి: అధ్యక్షా, టూరిజం డెవెలప్‌మెంట్ రోజు, రోజుకు చాలా పెద్ద యెత్తున అభివృద్ధి చెందుతున్నటువంటి తరుణంలో మన రాష్ట్రంలోని హైదరాబాద్ నగరంలోని హుస్సేన్ సాగర్ నడిబొడ్డులో ఉన్న బుద్ధుడి విగ్రహం ప్రక్క ఒక అంతర్జాతీయస్థాయి హోటల్‌ను నిర్మించినట్లైతే, నగర ప్రజలకు, అట్లాగే నగరాన్ని చూడడానికి వచ్చే రాష్ట్ర ప్రజానీకానికి చాలా ప్రయోజనం వుంటుందని, ఆ ఆలోచన ఏమైనా ప్రభుత్వానికి వుందా తెలియజేయాల్సిందిగా నేను మీ ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ పాటూరి సుధాకర్ రెడ్డి (మాబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్): అధ్యక్షా, అనంతగిరి హిల్స్ ప్రాంతంలోని వాతావరణం పర్యాటకులకు బాగుంటుందనే విషయాన్ని ఇదివరకే పర్యాటక శాఖ గమనించి, గుర్తించింది. దానికి అనుగుణంగా అక్కడ మెగా ప్రాజెక్టును నిర్వహిస్తున్నట్లుగా గతంలో పత్రికల్లో ప్రకటనలు కూడ వచ్చాయి. కానీ ఇప్పుడు తీరా, గౌరవ మంత్రి గారి వద్ద నుండి అక్కడ అటువంటి ప్రతిపాదనలే ప్రభుత్వం వద్ద లేవనే మాటలు వస్తున్నాయి. కాబట్టి ఆ విషయంలో బాగా ఆక్షేపణ వున్నది. తెలంగాణా ప్రాంతంలో పర్యాటక కేంద్రంగా అత్యంత ప్రసిద్ధిగాంచిన అనంతగిరి హిల్స్ ప్రాంతాన్ని అభివృద్ధి పరచాల్సిందిగా ప్రభుత్వాన్ని, గౌరవ మంత్రి గారిని నేను మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ గాదె శ్రీనివాసులు నాయుడు (శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్టణం): అధ్యక్షా, మా విశాఖపట్టణం జిల్లాలోని, అరకు కొండలు, అనంతగిరి తదితర ప్రాంతాలను గౌరవ మంత్రి గారి ఆధ్వర్యంలో టూరిజం శాఖ వారు బాగానే అభివృద్ధిపరిచారు. గౌరవ మంత్రి గారు ప్రత్యక్షంగా ఆ ప్రాంతాలను సందర్శించారు. కానీ, ఇంకా అక్కడ వచ్చిన పర్యాటకులకు ప్రత్యేకంగా టూరిజం శాఖకు సంబంధించి విశాఖపట్టణం నుండి అనంతగిరి ప్రాంతానికి మధ్య దూరంలో అంటే దాదాపు 110 కిలోమీటర్ల మధ్యలో ఎటువంటి షల్టర్‌కూడా లేదు. దయచేసి యస్.కోట ప్రాంతంలో టూరిజం శాఖ ద్వారా ప్రభుత్వాన్ని షల్టర్స్‌ను ఏర్పాటుకు చర్యలు చేపట్టాల్సిందిగా గౌరవ మంత్రి గారిని నేను మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ పల్లె రఘునాథ రెడ్డి (అనంతపూర్): సార్, రాష్ట్రంలోని అనంతపురం జిల్లాలో ప్రపంచంలోనే ప్రసిద్ధిగాంచిన "తిమ్మమాను మర్రి మాను" అనే ఒక వటవృక్షం వున్నది. దాన్ని ఏమైనా అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందా? మెగా ప్రాజెక్టు క్రింద ఆ ప్రాంతాన్ని చేపట్టి అభివృద్ధిపరచేందుకు ఏమైనా చర్యలు ప్రభుత్వం తీసుకుంటుందా తెలియజేయాల్సిందిగా గౌరవ మంత్రి గారిని నేను మీ ద్వారా కోరుతున్నాను.

MR. CHAIRMAN: Mr. Indrasain Reddy, You didn't rise.

SRI S. INDRASAIN REDDY (Assembly): My Name is there Sir.

MR. CHAIRMAN: But, You didn't ask.

SRI S. INDRASAIN REDDY: Just I am waiting for a chance.

MR. CHAIRMAN: Don't waste the time.

శ్రీ యస్. ఇంద్రసేన్ రెడ్డి: సార్, ప్రశ్న రంగారెడ్డి జిల్లా అనంతగిరి హిల్స్‌కు సంబంధించినది. I would like to know through you, whether there are any future plans to develop Anantagiri Hills. Recently, as per the market survey, Hyderabad has been declared as third position in the year 2020. If resorts around Hyderabad are developed, it will be a boon to us. Whether there are any proposals to develop Anantagiri Hills, because instead of going to Ooty and other places, people will go to this resort. Why not we develop this as hill resort? Ananthagiri is a noted place in the history of Hyderabad.

మిస్టర్ ఛైర్మన్: మంత్రి గారు సమాధానం చెప్పండి.

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి : అధ్యక్షా, ఇక్కడ మనకున్నటువంటి ప్రధానమైన ప్రశ్న, రంగారెడ్డి జిల్లాలోని అనంతగిరి హిల్స్ పైన వచ్చినది. అందుకనే ఆ ప్రధానమైన ప్రశ్నకు సంబంధించినటువంటి సమాధానం చెప్పడానికి ప్రయత్నం చేయడం జరిగింది. ఈ అనంతగిరికి సంబంధించి ప్రధానమైన ప్రశ్నలో, గతంలో మెగా ప్రాజెక్టును అక్కడ ప్రభుత్వం చేపడుతుందని చెప్పారు, ఇప్పుడు లేదంటు అన్నారని, సభ్యులు చెప్పడం జరిగింది. ఆ విషయానికి సంబంధించి ఒకటి చెప్పేదేమిటంటే, ప్రభుత్వానికి వున్నటువంటి టూరిజమ్ ప్రాజెక్ట్సులో మెగా టూరిజమ్ ప్రాజెక్టులు లేవు గానీ, మెగా టూరిజమ్ సర్క్యూట్స్ అని కేంద్ర ప్రభుత్వం నుంచి కొన్ని సర్క్యూట్స్ ప్రోగ్రామ్స్‌ను మనకు ఇవ్వడం జరుగుతుంది. అదే విధంగా మెగా టూరిజమ్ డెస్టినేషన్స్ అని కొన్ని ప్రోగ్రామ్స్‌కు సంబంధించిన పనులకు గాను మనకు కొన్ని సాంక్షన్స్ ఇవ్వడం జరిగింది.

ఉ. 10.30

ఆ తేడాలు టెక్నికల్‌గా టూరిజం ప్రాజెక్టు అని కాకుండా టూరిజం సర్క్యూట్స్, డెస్టినేషన్స్ అనే మెగా ప్రోగ్రామ్స్ మనకున్నాయి. ఈరోజు రంగారెడ్డి జిల్లాలోని అనంతగిరికి సంబంధించి రూ.6 కోట్లతో రాష్ట్ర ప్రభుత్వం రూ.3 కోట్లు, ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవలప్‌మెంటు కార్పోరేషన్ రూ.3 కోట్లతో అనంతగిరి హిల్స్‌ను టూరిజం డెస్టినేషన్ క్రింద చేయడానికి ఇప్పటికే చర్యలు తీసుకున్నాం. దానికి స్థానిక రంగారెడ్డి జిల్లాకు సంబంధించినటువంటి మంత్రివర్యులు, అక్కడ ఉన్నటువంటి శాసన సభ్యులతో కలిసి ఆ యొక్క ప్రాజెక్టుకు శంకుస్థాపన చేయడం, పనులు కూడా మొదలు పెట్టడం జరిగింది. ఇవాళ ఈ పనులకు సంబంధించి టెండర్స్ అన్ని కూడా పిలిచి పనుల ఎగ్జిక్యూషన్ గురించి ఏజెన్సీస్‌కు అప్పజెప్పడం జరిగింది. పనులన్నీ కూడా ప్రారంభ దశలో ఉన్నాయి. తప్పకుండా రూ.6 కోట్ల పనులు ఏవైతే రాష్ట్ర ప్రభుత్వం నుంచి మంజూరు చేశామో ఆ పనులన్ని కూడా ప్రారంభమవుతాయి. త్వరితగతిన వాటిని పూర్తి చేయడానికి ప్రభుత్వం అన్నిచర్యలు తీసుకుంటుంది.

అదే విధంగా ఇవాళ కేంద్ర ప్రభుత్వం నుంచి ఏదైనా ఇన్‌స్టిట్యూట్ వచ్చే అవకాశం ఉన్నదా అని గౌరవ సభ్యులు అడగడం జరిగింది అధ్యక్షా. ఇవాళ నార్త్, ఈస్ట్ స్టేట్స్‌లో గాని అలాగే ఉత్తరాంచల్ ఆ ప్రాంతాలలో గాని ఎక్కడైతే పర్వత శ్రేణులు ఉన్నాయో ఆ పర్వత శ్రేణులు ఉన్న ప్రాంతాలలో కేంద్ర ప్రభుత్వం అడ్వెంచర్ ఇన్‌స్టిట్యూషన్ ఒకటి ఏర్పాటు చేయడం జరిగింది, ఆ రాష్ట్రాలలో, ఆ ప్రాంతాలలో ఉంది. అయితే మన రాష్ట్రంలో ఉన్నటువంటి అనంతగిరిని కూడా దృష్టిలో పెట్టుకొని ఈ ప్రాంతం యొక్క ప్రాధాన్యతను మనం కేంద్ర ప్రభుత్వానికి తెలియచెప్పడం జరిగింది. ఈ అడ్వెంచర్ ఇన్‌స్టిట్యూట్‌ను ఒకటి రంగారెడ్డి జిల్లా అనంతగిరిలో పెట్టినట్లైతే అక్కడ ఉన్నటువంటి పర్యావరణం కాని, అక్కడ ఉన్నటువంటి వాతావరణ పరిస్థితులు చాలా అనుకూలంగా ఉన్నాయి కాబట్టి ఇది మంచి డెస్టినేషన్ టూరిజంకు వస్తుందన్న విషయంలో కేంద్ర ప్రభుత్వానికి నివేదించడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం నుంచి అనుమతులు వచ్చి, దాని మంజూరులు వచ్చిన వెంటనే ఈ యొక్క ఇన్‌స్టిట్యూట్‌ను ఏర్పాటు చేయడానికి కావలసిన పనులన్ని కూడా ఈ రాష్ట్ర ప్రభుత్వం చేయడానికి అన్ని చర్యలు తీసుకుంటుంది అధ్యక్షా.

అదే విధంగా హుస్సేన్ సాగర్ లేక్ ప్రక్కన ఒక స్టార్ హోటల్ లాంటిది ఏర్పాటు చేస్తే బాగుంటుందన్న సూచన ఒకటి వచ్చింది. ప్రస్తుతం ఉన్న పరిస్థితులలో సుప్రీం కోర్టు రాష్ట్ర ప్రభుత్వానికి చాలా ఖచ్చితమైన ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఎక్కడైతే గైడ్‌లైన్స్ ఉన్నాయో, వాటర్ పాయింట్స్ ఉన్న దగ్గర కాని మరీ ముఖ్యంగా హుస్సేన్‌సాగర్ లేక్ ప్రాంతాలలో ఏ రకమైనటువంటి పర్మెనెంట్ కన్‌స్ట్రక్షన్ రాకూడదు అని చెప్పి వాళ్లు

కొన్ని నిబంధనలను కూడా విధించడం జరిగింది. కాబట్టి అక్కడ ఈ స్టార్ హోటళ్ల నిర్మాణానికి ఇంత వరకు ప్రభుత్వంలో అలాంటి ఆలోచన ఏమీ లేదని చెప్పి తమరికి తెలియజేస్తున్నాను.

మెగా టూరిజం ప్రాజెక్టులు అనేవి రూ.50 కోట్లకు పైబడినటువంటి పనులను మాత్రమే మెగా టూరిజం ప్రాజెక్టుల క్రింద తీసుకోవడం జరుగుతుంది. అయితే మన రాష్ట్రంలో చేపడుతున్నటువంటి ప్రాజెక్టులన్నీ కూడా రూ.50 కోట్ల లోపలే ఉన్నాయి కాబట్టి మెగా టూరిజం ప్రాజెక్టు అనేది లేదు అన్నాను, కాని మెగా టూరిజం సర్క్యూట్స్, మెగా టూరిజం డెస్టినేషన్స్ ఇవాళ రాష్ట్రంలో పెద్దయెత్తున చేయడం జరుగుతుంది. నేను ఇప్పుడు చెప్పినట్లు అనంతగిరికి రూ.6 కోట్లు ఇవ్వడం జరిగింది. అదే విధంగా అనంతగిరిలో ఉన్నటువంటి అనంత పద్మనాభస్వామి దేవస్థానం యొక్క పునర్నిర్మాణానికి, ఆ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడానికి రూ. 26,55,000/- లతో పనులు ప్రారంభించడం జరిగిందని చెప్పి ఈ సందర్భంగా తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తూ, కడప జిల్లాలో ఉన్నటువంటి ఈ టూరిజం సర్క్యూట్‌కి సంబంధించి టూరిజం డిపార్టుమెంటు చేపడుతుందా లేక దేవాదాయ శాఖ చేపడుతుందా అని గౌరవ సభ్యులు అడగడం జరిగింది. టూరిజం శాఖ ద్వారానే పనులన్నీ కూడా పంచాయతీరాజ్ డిపార్టుమెంటు ద్వారా ఎగ్జిక్యూట్ చేయడానికి పర్యాటక శాఖ, పంచాయత్‌రాజ్ శాఖ రెండూ కూడా సమన్వయంగా చేయడానికి జిల్లా కలెక్టర్ నాయకత్వంలో, జిల్లా కలెక్టర్ ఆధీనంలో ఈ డబ్బును ఏర్పాటు చేశాం.

కడప జిల్లాలో రూ.36,92,89,000/-టూరిజం సర్క్యూట్స్ మనకు మంజూరు అయింది. దీంట్లో రూ.18 కోట్ల 46 లక్షల రూపాయలు కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు విడుదల అయ్యాయి. ఈ మొత్తాన్ని కూడా మనం కడప జిల్లా కలెక్టర్ గారి ఆధీనంలో పెట్టి కడప జిల్లాలో ఉన్నటువంటి పంచాయతీరాజ్ శాఖ ద్వారా పనులు చేపట్టడానికి ప్రక్రియ చేయడం జరిగింది. అలాగే అనంతగిరిలో ఒక ఎకో టూరిజం ప్రాజెక్టుకు కూడా రూ.3 కోట్లను అదనంగా నిధులు ఇవ్వడానికి ఇయర్ మార్క్ చేశాం. త్వరలోనే ఎకో టూరిజం ప్రాజెక్టుకు సంబంధించినటువంటి కార్యక్రమాలను కూడా అనంతగిరిలో చేయడం జరుగుతుంది. అలాగే అనంతగిరి అనేది రెండు ప్రాంతాలలో ఉన్నది అది ఒకటి విశాఖపట్టణం జిల్లాలో ఉంది, మరొకటి రంగారెడ్డి జిల్లాలో ఉంది. ఇవ్వాళ మొత్తం ఈ ప్రశ్న అనుబంధం అంతా రంగారెడ్డి జిల్లాకు సంబంధించిన అనంతగిరిది. అయితే గౌరవ సభ్యులు అడిగినట్లు మనం విశాఖపట్టణం నుంచి అరకువ్యాలి కి వెళ్లే దారిలో బొర్రా కేవ్స్ ఉన్నాయి, అనంతగిరి రిసార్ట్స్ ఉన్నాయి, రిషికొండ రిసార్ట్స్ ఉన్నాయి. అలాగే ఒక ఎకో టూరిజం ప్రాజెక్టు ఉంది. వీటన్నింటితో అరకు ప్రాజెక్టుకు కూడా అక్కడ రిసార్ట్స్ ఉన్నాయి. కాబట్టి ఒక లైన్‌లో దాదాపు నాలుగు టూరిజం ప్రాజెక్టులు విశాఖపట్టణం నుంచి అరకు లోపల మన ప్రభుత్వ పర్యాటక శాఖ ద్వారా నెరవేర్చడం జరుగుతుంది.

మిస్టర్ ఛైర్మన్:- అనుబంధ ప్రశ్నలకే ఫుల్ సమాధానం వచ్చింది, చాలా ధన్యవాదాలు, House is happy. Sometimes supplementaries are necessary. సప్లిమెంటరీస్ వేసినప్పుడే మొత్తం సమాధానం వచ్చింది.

Question Nos.33 & 34 are postponed. Next Question No.35 Vacation of residents in Bheemraobada.

## A.M.R.P. AND S.L.B.C. PROJECTS

Q.No.33 (2346)
Postponed.

## NATIONAL MALARIA ERADICATION PROGRAMME

Q.No. 34 (2291)
Postponed.

## భీంరావ్ బాడలో నివశిస్తున్న వారిని ఖాళీ చేయించుట

ప్రశ్న నెం. 35 (2181)

శ్రీ చేరుపల్లి సీతారాములు:

గౌరవనీయులైన రెవిన్యూ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) హైదరాబాదులోని భీంరావ్‌బాడాలో నివసిస్తున్న పేద ప్రజలు పట్టాలను కలిగి వున్న విషయం వాస్తవమేనా;

ఆ) అయితే, వారిని ఖాళీ చేయించడానికి గల కారణాలు ఏమిటి?

ఇ) వారికి ఏవైనా ప్రత్యామ్నాయ స్థలాలను ఇవ్వడమయిందా?

ఈ) పేద ప్రజలను ఖాళీ చేయించిన తరువాత సదరు భూమిని ఏ ప్రయోజనం కోసం, ఎవరికి కేటాయించడమవుతుంది?

రెవిన్యూ, సహాయ, పునరావాస శాఖ మంత్రి (శ్రీ ధర్మాన ప్రసాదరావు):

అ) హైదరాబాదు, రెవిన్యూ డివిజనల్ అధికారి 1996 సంవత్సరంలో నివసిస్తున్న 83 మందికి డి -ఫాం సర్టిఫికెట్లను జారీ చేశారు.

ఆ) 2007 లో డబ్ల్యు.పి.నెం. 13841 లో గౌరవ హైకోర్టు ఆదేశాల ప్రకారం తాజా ప్రకటనలను జారీ చేసిన తరువాత 11-4-2008 తేదీ గల ప్రొసీడింగుల నెం.ఎఫ్/11430/2005 ద్వారా 83 మంది పట్టా సర్టిఫికేట్లను హైదరాబాదు జాయింటు కలెక్టరు రద్దు చేశారు. 1956, ఆంధ్రప్రదేశ్ మురికివాడల అభివృద్ధి చట్టం, 16వ విభాగం క్రింద భీంరావ్‌బాడా మురికివాడను "డీ నోటిఫై" చేస్తూ 24-3-2008 తేదీ గల ఎం .ఎ అండ్ యు.డి (ఎఫ్. 2) శాఖ వారి జి.ఓ.ఎం .ఎస్.నెం . 251 లో మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ ఉత్తరువులను జారీ చేసింది. ప్రకటిత మురికివాడల జాబితానుండి భీంరావ్‌బాడా మురికివాడను తొలగించవలసిందిగా ఉత్తరువు చేసింది. ఈ ఉత్తరువును 27-3-2008 తేదీగల ఆంధ్రప్రదేశ్ అసాధారణ గెజిటు నెం. 47 లో ప్రచురించడమయింది.

ఇ) భీంరావ్‌బాడా మురికివాడనుండి 2 కి.మీ. దూరంలో అన్ని పౌర వసతులను సమకూర్చుతూ అఫ్జల్‌సాగర్ వాంబే గృహనిర్మాణ పథకం క్రింద కొత్తగా నిర్మిస్తున్న గృహాలలో భీంరావ్‌బాడా 96 కుటుంబాలకు పునరావాసాన్ని కల్పించడమయింది.

ఈ) 25-11-2005 తేదీగల గృహనిర్మాణ (హెచ్‌బి.2) శాఖ జి.ఓ.ఎం.ఎస్.నెం.76 లో భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యస్థానాల నిర్మాణం కోసం ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ పేరిట టి. ఎస్. నెం. 4-11 బ్లాక్ ఎం, వార్డ్ నెం. 47 లో 5,176 చదరపు మీటర్ల విస్తీర్ణం మేరకు గల భూమిని కేటాయించడమయింది. దీనిలో భీంరావ్‌బాడా మురికివాడ వారు 1,153.09 చదరపు మీటర్ల విస్తీర్ణం మేరకు ఆక్రమించుకొని వున్నారు. మురికివాడలోని 96 కుటుంబాలకు అఫ్జల్‌సాగర్‌లో పునరావాసం కల్పించిన తరువాత భూమిని కేటాయింపుదారుని ప్రతినిధికి అప్పగించడమయింది.

ఉ. 10.40

శ్రీ చేరుపల్లి సీతారాములు :-అధ్యక్షా, మంత్రిగారు చెప్పినటువంటి సమాధానంలోనే అనేక లోపాలున్నాయి. ఇందులో వారు చెపుతున్నదేమంటే 1996 సంవత్సరం నుంచే డీఫార్మ్స్ సర్టిఫికేట్స్ జారీచేశారు అని చెపుతున్నారు. కానీ అదే సందర్భంలో వారు నైజాం కాలం నుండి అక్కడనే జీవిస్తున్నారు. ఆ అంశాన్ని మంత్రిగారు తెలియజేయాలని తమరి ద్వారా కోరుతున్నాను. ఇవాళ్టి విషయం కాదది, దాదాపు 100 సంవత్సరములనుంచి అక్కడ ఉంటున్నారు. ఇళ్లు కట్టుకుని జీవిస్తున్నారు. వాళ్ళకి సర్టిఫికేట్స్ 1996వ సంవత్సరంలో ఇచ్చారు. కాంగ్రెస్‌పార్టీ దరఖాస్తు 1976లో పెట్టారు. 1976లో పెడితే 1996లో డీఫార్మ్స్ సర్టిఫికెట్స్ ఇచ్చారు. అంటే 20 సంవత్సరముల తరువాత. 1996 నుంచి 2008 సంవత్సరం దాకా ఎందుకు చర్యలు తీసుకోలేదు? ఇన్ని సంవత్సరముల గ్యాప్. 1976లో మీకిస్తే ఆ పేదలకు కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి సంబంధించిన భూమి ఆక్రమించారు అని ఉన్నది. 20 సంవత్సరముల నుంచి ఆ భూమిని ఆక్రమిస్తే చట్టపరంగా చర్యలు ఎందుకు తీసుకోలేదు? దీనికి కారణం ఏమిటి? అదే విధంగా 24.03.2008న మున్సిపాలిటీ వాళ్లు ఒక జీ.వోను ఇవ్వడం, అది 27.03.2008న ఆంధ్రప్రదేశ్ అసాధారణ గెజిట్‌లో ప్రచురితం కావడం అనేది జరిగిందని, మంత్రిగారు సమాధానం చెప్పారు. అంటే 24.03.08 – 27.03.08 అంటే 3 రోజులలో కార్యక్రమం అయిపోయింది. అంటే 1976లో కాంగ్రెస్ పార్టి కేటాయిస్తే ఈ మూడు రోజులలో ఇంత ఆఘమేఘాలమీద ఈ పేదల మీద అధికారం జులుం చేయాల్సిన అవసరం ఎందుకు వచ్చింది?

మిస్టర్ ఛైర్మన్ :- దానికేమో ఇంత డిలే అన్నారు. దీనికేమో తొందర అంటున్నారు.

శ్రీ చేరుపల్లి సీతారాములు :- అవునండి. 1976వ సంవత్సరం నుంచి ఆగిన వాళ్లు మూడు రోజులలో ఆఘమేఘాలమీద ఆ పేదల మీద జులుం చేసి భూమిని ఆక్రమించడం ఏమి న్యాయమని అడుగుతున్నాం. 100 సంవత్సరముల నుంచి వారందరూ మత్స్యకారులు. అందులో ఉన్నటువంటివారు వృత్తిదారులు, దళితులు, మైనారిటీల వారు ఇలాంటి వారున్నారు. అలాంటి వారి మీద అర్థరాత్రిపూట దాడులు చేసి, వాళ్ళ సామానులను బయటవేసి, నానా భీభత్సం చేసి, కాంగ్రెస్‌పార్టీ ఆఫీసు స్థలం తీసుకోవలసిన అవసరం ఎందుకు వచ్చింది ఇంకొక విషయం 100 సంవత్సరముల నుంచి నివాసముంటున్నటువంటి ఆ పేదలకు అదే స్థలంలో ఇళ్లు నిర్మాణం చేసేటటువంటి ఆలోచన, ప్రయత్నం ఏమైనా ఉన్నదా అని మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను. ఆ విధంగా అక్కడే నిర్మాణం చేసి ఇవ్వాలని కోరుకుంటున్నాను. ఇంకొక విషయం

ఏమిటంటే ఆ స్థలం గజానికి 20 వేల రూపాయల చొప్పున హౌసింగ్ బోర్డు ద్వారా ప్రభుత్వం ఖరీదు చేసింది. గజానికి 20 వేల రూపాయల చొప్పున ఖరీదు చేసినటువంటి భూమిని, కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి అప్పగించడం జరిగింది. ఇది కూడా దారుణమైనటువంటి విషయం. విషయం చాలా సీరియస్ ఎందుకనంటే, మంత్రిగారు చెపుతున్నటువంటి అంశాలలోనే అనేక లొసులుగున్నాయి. అలాంటి భూములను తిరిగి వాళ్ళకు ఇవ్వాలనీ, అక్కడే వాళ్ళకు ఇళ్లు కట్టించాలనీ, వాళ్ళకి న్యాయం చేయాలని, మా డిమాండ్.

(అంతరాయం)

శ్రీ అనుముల రేవంత్ రెడ్డి (మహబూబ్ నగర్) :- ఓన్లీ సప్లిమెంటరీ, దీనికి అనుబంధం. బొల్లారంలో కాంగ్రెస్ పార్టీ శిక్షణా శిబిరాలకోసం 10 ఎకరాలను, ఎకరాకు 2 లక్షల రూపాయల చొప్పున ఏమైనా కేటాయించారా? కేటాయిస్తే 10 ఎకరాలు అక్కడ ఎగ్జిస్టింగ్ స్కూల్స్ ఇవన్నీ ఖాళీ చేయించి, కేటాయించారా, కేటాయించిన తరువాత ఇక్కడ మళ్ళీ 106 సంవత్సరముల నుంచి ఉన్న ఇండ్లను ఖాళీ చేయించి ఎందుకు ఇవ్వవలసి వచ్చిందో మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

(అంతరాయం)

శ్రీ బి. చంగళ రాయుడు (అసెంబ్లీ) :- అధ్యక్షా, మొదటిది భీంరావ్ వాడా ప్రాంతంలో 96 మంది కుటుంబీకులున్నారని చెప్పి మంత్రిగారు సెలవిచ్చారు. అందులో క్లాసిఫికేషన్ ఉద్యోగస్థులు ఎంతమంది? అబోవ్ క్వాలిటీ లేనివాళ్ళు ఎంతమంది? ఒరిజినల్‌గా ఉండవలసిన వాళ్ళే ఉన్నారా? రెండవది నిన్నటిలాగా పుట్టిన పార్టీలు అన్నీ స్వంత కార్యాలయాలు కట్టుకున్నప్పుడు, ఎప్పుడో 1976 లో కాంగ్రెస్ పార్టీ అప్లికేషన్ పెట్టుకున్నప్పుడు

(అంతరాయం)

ప్రభుత్వ స్థలాలు ఆక్రమించుకుంటున్నారు. ఎవిక్టింగ్ చేసే సందర్భంలో ప్రభుత్వం మీద పడుతున్నారు. ఎక్కడైనా సరే అవసరం వచ్చినప్పుడు ప్రభుత్వమే జాగాలు ఇచ్చి ఇళ్లు కట్టిస్తున్నారు. వాళ్లు కూడా కొన్ని కట్టించారు, మంత్రిగారు కూడా చెప్పారు. ఈ విషయంలో కాంగ్రెస్ పార్టీకే కార్యాలయం కట్టినారు, కట్టినారు అనే ఉద్దేశ్యంతో మాట్లాడడం మంచిది కాదు, వాళ్ళకి కూడా ప్రభుత్వమే మంచి స్థలాన్ని ఇచ్చినటువంటి విషయాన్ని కూడా గుర్తుచేస్తున్నాను. భారతీయ జనతా పార్టీకి కూడా ఇచ్చింది, టి.ఆర్.ఎస్.కి కూడా ఇచ్చింది.

(అంతరాయం)

శ్రీ బూదాటి రాధాకృష్ణయ్య (నామినేటెడ్):- అధ్యక్షా, ఈ అనాథరైజ్డ్ ఆక్యుపేషన్స్, ప్రభుత్వ స్థలాలు, రెవెన్యూ, ఇరిగేషన్, పంచాయతీరాజ్ వగైరా స్థలాలను ఆక్యుపై చేయడం, వాటిని ఎవిక్టింగ్ చేయడం, ఆ ఎవిక్ట్ చేసేటప్పుడు ఎవిక్ట్ చేయబడేవాళ్ళకి బాధలు, ప్రభుత్వ అవసరాలు, కొన్ని పార్టీలకు ఆనందదాయకం, జండాలు పట్టుకుని వాళ్ళమీద ఎదురు దాడికి రావడం, ఇవన్నీ అవాయిడ్ చేస్తూ, అసలు ఈ గవర్నమెంట్ స్థలాలు

అనాథరైజ్డ్ ఆక్యుపేషన్స్ కాకుండా ఏమైనా చర్యలు తీసుకుంటారా చెప్పవలసిందిగా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ బొమ్మిడి నారాయణరావు :– పునరావాసం కల్పించారన్నారు. అసలు ఈ పునరావాసం కల్పించిన స్థలంలోకి బాధితులు వెళ్ళారా లేదా?

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు :– అధ్యక్షా, మనం కొద్దిగా ఇబ్బందికరమైనా, ఒక వాస్తవాన్ని చర్చించాల్సిన పరిస్థితి వస్తోంది, ఎవర్నీ గాయపర్చడానికి కాదు, ఇదే స్థలం మీద మన రాష్ట్ర కాంగ్రెస్‌లో పెద్ద నాయకులు కూడా ఆ పేదవాళ్ళ తరఫున దెబ్బలాడినటువంటి అంశం, మీ అందరికీ కూడా గుర్తుండే ఉంటుంది. చనిపోయిన పీ.జె.ఆర్ కూడా భీంరావ్ వాడలో ఈ పేద ప్రజలు ఉండడానికి ఆందోళన చేసినటువంటి మాట వాస్తవం. వీ.హెచ్‌గారు, మీలాంటివాళ్ళు, మనమందరం చాలాసార్లు వెళ్ళాం. అక్కడ ఉన్నటువంటి పేదవాళ్ళకి స్థాన భ్రష్టుత్వం చేసి, కాంగ్రెస్ పార్టీ కార్యాలయం, గాంధీభవన్ ఉంది కానీ, ఇంకా ఎక్కడైనా మంచి స్థలం తీసుకుని కట్టుకోవడానికి మాకేమీ అభ్యంతరం లేదు.

(అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్ :– 122 సంవత్సరాల పార్టీకి ఆఫీసు లేదని చెపుతున్నారు ఇంద్రసేన్ రెడ్డి.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు :– అధ్యక్షా, స్థలం ఎక్కడ కావాలంటే అక్కడ దొరుకుతుంది. మనకు తెలుసు. వారు కావాలంటే కట్టుకోవచ్చు. మేము వ్యతిరేకం కాదు. ప్రతి పార్టీకి కార్యాలయం కట్టడానికి కావలసిన మంచి స్థలం ఇవ్వడానికి కూడా మాకేమీ అభ్యంతరం లేదు. కానీ ఇన్ని సంవత్సరాలనుంచీ కారణాలేమైనా నిజాంల నాటి కాలం నుంచి అక్కడ పేద వాళ్ళు ఉంటున్నారు. ఇది వివాదాస్పదం కావడం మీకు కానీ, మాకు కానీ, మన రాష్ట్రానికి కానీ మంచిది కాదు. పేదవాళ్ళు ఉండేటటువంటి ఆ స్థలాన్ని మినహాయించి తతిమా భాగంలో ఎక్కడైనా సరే మంచి స్థలం ఇప్పించి, కట్టిస్తే మాకేమీ అభ్యంతరం లేదు. ఆ చర్య తీసుకుంటారా, అక్కడ నుంచి ఖాళీ చేయించిన వాళ్ళకి అక్కడే ఇళ్ళు కట్టించి ఇవ్వడానికి కావలసిన చర్యలు తీసుకుంటారా లేదా అని మీ ద్వారా కోరుతున్నాము. తరువాత మా అభిప్రాయం చెపుతాం.

శ్రీ బి. మోహన్ రెడ్డి :– అధ్యక్షా, కాంగ్రెస్‌కు చాలా సంవత్సరాల నుంచీ పార్టీ ఆఫీసు లేదు. రెండవది, ఎవరైతే మాట్లాడుతున్నారో వాళ్ళది పర్మనెంట్‌గా బిల్డింగ్‌లు కట్టుకున్నవాళ్ళే. వాళ్ళకొక రూలు, మాకొక రూలు. ఎవరైతే నిజంగా పేదవాళ్ళ గురించి మాట్లాడుతున్నారో, నిజంగా పేదవాళ్ళ గురించే మాట్లాడుతున్నారా? డాక్టర్ రాజశేఖర్‌రెడ్డిగారు, ఎంతమంది పేదవాళ్ళకి ఇళ్ళు కట్టించినారు?

(అంతరాయం)

అంతా రాజకీయం చేస్తున్నారు.

ఉ. 10.50

వీళ్లు పార్టీలకి కొత్త కొత్త బిల్డింగులు కట్టుకుని రాజకీయాలు చేస్తున్నారు. ఈ విధంగా టీవీల్లో మీడియాలో కనిపిస్తూ చెబుతున్నారు.

(శ్రీ చేరుపల్లి సీతారాములు నుంచి అభ్యంతరాలు)

శ్రీ రుద్రరాజు పద్మరాజు (అసెంబ్లీ): ఇదివరలో పార్టీలకు వారి ఆఫీసుల నిమిత్తం భూమి ఎలాట్ చేయడం ఆనవాయితీగా వస్తోంది. గత టిడిపి హయాంలో బీజేపీకి కాంగ్రెసు పార్టీ ఉన్న గాంధీ భవన్‌కి ఎదురుగా భూమిని కేటాయించడం జరిగింది. అక్కడ కూడా సుమారు 50 నుంచి 100 వరకూ గుడిసెలు ఉన్నాయి. వారి హయాంలో అక్కడ ఎవాక్యుయేట్ చేసిన వారికి పునరావాసం కల్పించారా? ఇన్ని మాట్లాడుతున్న సీతారాములు గారు గాని, వారు గాని. ఇదివరలో చిక్కడపల్లిలో వారికి ఇచ్చింది కూడా కాంగ్రెసు పార్టీయే. 123 సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర కలిగిన పార్టీకి ఉన్న కేంద్ర కార్యాలయం కేవలం ఒక ట్రస్టుకు సంబంధించి మాత్రమే. అంటే, మీకు ఇచ్చినపుడు బాగానే వుంది. కాని, మా గురించి ఒక్క ఎకరం మిగిలిన వారితో సమానంగా ఇస్తే బాధగా వుందా? దయచేసి, అర్థం చేసుకోండి. నిన్న కాక మొన్న వచ్చిన టిఆర్ఎస్ పార్టీకి కూడా జుబిలీ హిల్సులో ఇచ్చారు.

(తెలుగుదేశం పక్షానికి చెందిన గౌ. సభ్యులు, శ్రీ చేరుపల్లి సీతారాములు నుంచి అంతరాయం)

శ్రీ ధర్మాన ప్రసాదరావు : అసలు నా సమాధానం వినడం లేదు.

శ్రీ జూపూడి ప్రభాకర రావు : అధ్యక్షా.

MR. CHAIRMAN: I am not allowing anybody. Please take your seat. Nothing will go on record.

శ్రీ ధర్మాన ప్రసాదరావు : గౌరవ సభ్యులు ఈ ప్రశ్నను తెచ్చి, కొన్ని వాస్తవాలు చెప్పే అవకాశం కల్పించినందుకు, ఈ ప్రశ్న వేసిన సభ్యులకు ధన్యవాదాలు చెబుతున్నాను. దురదృష్టవశాత్తు ఈ రాష్ట్రంలో అసలు వాస్తవాలు తెలియని ప్రక్రియ జరుగుతూ వుంటుంది ప్రతి సందర్భంలో. ఈ పర్టిక్యులర్ కేసులో కొంతమంది ఆవేశ కావేశాలకు లోనయ్యారంటే దానిలో అర్థం వుంది, నేను కాదనడం లేదు. అయితే కేవలం పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియాలలో చూసి కొంతమంది ఆవేశపడుతున్నారు. నాకు అభ్యంతరం లేదు గానీ, నా జవాబు వినండి. ఏదైనా తప్పు జరిగిందేమో చెప్పండి. తేది 25-11-95 న హైదరాబాదు డివిజన్ ఆర్‌డివో 47 కుటుంబాలకు, 83 మంది ఆక్యుపెంట్స్‌కు డీఫారం పట్టాలు ఇచ్చారు. అప్పుడు కాంగ్రెసు ప్రభుత్వం లేదు. తెలుగుదేశం ప్రభుత్వం ఉంది అప్పట్లో. అసలు ఈ భూమి ఎవరిది? అది వారు కూడా చూసుకోలేదు. రెవెన్యూ డిపార్టుమెంటుది కాదు. హౌసింగ్ బోర్డుది. హౌసింగ్ బోర్డు స్థలం రెవిన్యూ డిపార్టుమెంటు ఇచ్చే అధికారం లేదు. హౌసింగ్ బోర్డు భూమి మీద రెవిన్యూ వాళ్లు 1100 చదరపు గజాలకు పట్టాలు ఇచ్చారు.

హౌసింగ్ బోర్డుకు ప్రభుత్వం ఇస్తుంది. ఒకసారి ఇచ్చేక తిరిగి సూమోటుగా తీసుకోలేదు. గవర్న మెంటులో ఒక డిపార్టుమెంటుకి ఎలాట్ చేశాక ఇంకొక డిపార్టుమెంటు క్రింది స్థాయి అధికారికి మార్చడానికి అధికారం లేదు. ప్రభుత్వ స్థాయిలో అయినా జరగాలి, లేదా వారి విల్లింగ్‌తో అయినా చేయాలి.

తేది 25-11-2005 న కాంగ్రెసు పార్టీకి 5,117.68 చదరపు గజాలు నాంపల్లి వద్ద ఎ.పి. కాంగ్రెసు కమిటీ రాష్ట్ర హెడ్ క్వార్టర్సు ఆఫీసుకు ఎలాట్ చేశారు. ఇంతకు ముందు ఆఫీసు వుంది కదా అని సభ్యులు కొందరంటున్నారు. కాంగ్రెసు పార్టీకి ఆఫీసు లేదని మనవి చేస్తున్నాను. స్వంత భవనం లేదు. ఇప్పుడు ఉంటు న్నది రెంటెడ్ అకామిడేషన్. అందువల్ల దీనిని నామినల్ కాస్టుకి రూ.100 చొప్పున కాంగ్రెసు పార్టీకి ఎలాట్ చేయడం జరిగింది. ఇది ఎ.పి. హౌసింగ్ బోర్డు వారు జీవో ఇష్యూ చేశారు ఈ కాస్టు మీద ఇవ్వడానికి ప్రభు త్వంతో సంప్రదింపుల మీద. తేది 19-12-06న కోర్టుకు పోయారు ఇప్పుడున్న ఆక్యుపెంట్స్. పోతే డ్యూ ప్రాసెస్ ఆఫ్ లా ఇదంతా చేయమని కోర్టు డైరెక్షను ఇచ్చింది. సబ్‌సీక్వెంటుగా మళ్లీ ప్రొసీజరల్‌గా చేస్తే, జాయింట్ కలెక్టరు దీనిని క్యాన్సిల్ చేయడం జరిగింది. పట్టా భూమి హౌసింగ్ బోర్డుది. ఇచ్చింది ఆర్‌డివో. దానికి అసలు లీగాలిటీయే లేదు. క్యాన్సిల్ చేయడం జరిగింది. సబ్‌సీక్వెంటుగా షోకాజ్ నోటీసు ఇచ్చి, కోర్టు డైరక్షను మేరకు సిస్టమేటిక్‌గా చేయడం జరిగింది. ఫైనల్‌గా కోర్టులో స్టేటస్‌కో ఆర్డరు తెచ్చారు. ఆ స్టేటస్‌కో తేది 4-4-08 వరకూ మాత్రమే ఇచ్చారు. కోర్టులో ఆర్గ్యుమెంట్సు జరిగినపుడు ఆ స్టేటస్‌కోను పొడిగించలేద ని చెప్పారు. రెవిన్యూ డిపార్టుమెంటు దానిని తీసుకుని కాంగ్రెసు పార్టీకి హౌసింగ్ బోర్డు ఇచ్చిన జీవో ద్వారా ఎలాట్ అయింది కాబట్టి డబ్బు కట్టించుకుని హేండోవర్ చేసే కార్యక్రమం అయిపోయింది.

రెండు విషయాలు అర్థం చేసుకోవాలి. ప్రజాస్వామ్య వ్యవస్థలో పొలిటికల్ పార్టీల ఆఫీసులు బలంగా పని చేయాలి. ఈ వ్యవస్థలో కార్యాలయాలకు భూమిని ఇవ్వడం తప్పని భావిస్తున్నారా? కాంగ్రెసు పార్టీకి ఇచ్చా మంటున్నారు. పొలిటికల్ పార్టీలు బలంగా వుండాలని అనుకుంటూ ఆ విధంగా ఇవ్వడం తప్పని భావిస్తే ఇది ధర్మం కాదు. ఇది మనల్ని మనం అవమానించుకోవడం అంటున్నాను.

ఇక రెండవ యాస్పెక్ట్. దీనికి ఎవరికీ అభ్యంతరం వుండదనుకుంటాను. అతి చిన్న పార్టీ సిపిఐ(ఎం) ఖమ్మంలో వుంటే వారికి కూడా స్థలం ఇవ్వడం జరిగింది. నాగేశ్వరరావు గారికి కూడా తెలుసు. వారికి కూడా అన్ని రకాల సహకారం అందించడం జరిగింది. టిఆర్‌ఎస్ కూడా తీసుకుంది. బీజేపీ, టీడీపీలు కూడా తీసుకు న్నాయి. కాంగ్రెసు, కాంగ్రెసు అని అనడం తప్పు. పొలిటికల్ పార్టీలు బలంగా వుండాలి. వాటికి మంచి కార్యా లయాలు ఉండాలి. నిరంతరం అవి పని చేసే ఆఫీసులుంటేనే వ్యవస్థ బలపడుతుందని నా అభిప్రాయం. పొలి టికల్ పార్టీలు ఎప్పటికీ కూడా నా వ్యక్తిగత అభిప్రాయం ప్రకారం, చాలా అవసరం. అవి బలంగా వుండాలి. ఇప్ప టికి కూడా బాధ్యతాయుతంగా అవి పని చేస్తున్నాయని నా భావం. అటువంటి వారికి కార్యాలయాలు వద్దంటే వారి అవగాహనా లోపానికి నేను బాధపడాలి తప్ప మరొకటి కాదు.

మరొక యాస్పెక్ట్. పత్రికలలో చెప్పడం కాదు. కాని అసలు ఏం జరిగింది? వాంబేలో రెండు కిలోమీ టర్ల దూరంలో నాంపల్లిలో ఇళ్లు కట్టడం జరిగింది. 1100 చదరపు గజాలు. కాంగ్రెసు పార్టీకి కేటాయించింది 5,117 చదరపు గజాలు అయితే వీరు ఆక్యుపై చేసింది కేవలం 1100 చదరపు గజాలు మాత్రమే. ఈ ల్యాండు 1324 స్క్వేర్ మీటర్సు. ఈ ల్యాండులో సుమారు 96 కుటుంబాలు ఉన్నాయి.

ఉ. 11.00

అది సహజం కాదు. ఈ 96 ఇళ్లకు మామూలుగా అయితే ఇళ్లు కట్టివ్వడం కూడా కాదు. పోనీ, ఇళ్లు ఇక్కడ కట్టించి ఇద్దామంటే సాధ్యమయ్యేది కాదు. ఒక స్లమ్‌లో ఉండేవారికి 'వాంబే స్కీమ్' క్రింద సిస్టమేటిక్‌గా 4000 స్క్వేర్ యార్డ్స్‌లో ఇళ్లు కట్టిస్తే వారంతా వెళ్లిపోయారు. ఇళ్లు ఆక్యుపై చేసుకొన్నారు. ఈ స్థలంలో వారు ఉంటే వారికి ఎప్పటికీ ఇళ్లు రావు. స్థలం ఇచ్చింది రెవెన్యూ వారు, స్థలం హౌసింగ్ బోర్డ్‌ది. అందులో ఉన్న ఆక్యుపెంట్స్ ఎలా ఉన్నారంటే, ఒరిజినల్‌గా పొసెషన్ ఇచ్చిన 93 మందిలో పట్టా పొసెషన్ ఉంది 53 మందికే. పట్టా లేకుండా 35 మంది ఉన్నారు. అందులో 27 మంది ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నారు. ఈ స్థలం రక రకాల వారి చేతులు మారింది. వీరికి లీగల్‌గా అవకాశం ఎప్పటికీ రాదు.

శ్రీ జూపూడి ప్రభాకర రావు : దీంట్లో ఎస్.సి.లు ఎంతమంది ఉన్నారు?

మిస్టర్ ఛైర్మన్ : ప్రతి దానికీ you are asking Quota. It is too much on your part.

శ్రీ ధర్మాన ప్రసాదరావు: ఇక్కడున్న 93 మంది వాంబే స్కీమ్‌లో 360 స్క్వేర్ మీటర్స్‌లో బాత్రూమ్, ల్యావెటరీ వంటి అన్ని వసతులతో కట్టిన ఇళ్లుకి వారు వెళ్లి పోయారు. పొలిటికల్ పార్టీలు వెళ్లి ఇదో ఇస్యూగా తీసుకొన్నారు. నదిలో కొట్టుకు పోతున్న వాడికి గడ్డి పోచ దొరికినట్లుగా భీమ్‌రావ్ బాడ అంశాన్ని పట్టుకొని పొలిటికల్‌పార్టీల వారు వెళుతున్నారు. దీనికి అర్థం ఉందా అని అడుగుతున్నాను. హైదరాబాద్ లాంటి సిటీలో 360 స్క్వేర్ ఫీట్ కలిగిన సొంత ఇంటిని లీగల్‌గా పట్టాతో ఇస్తే వారంతా సుఖంగా ఉంటే, మనం వెళ్లి పోరాడతామని అనడం ఏమి ధర్మమని అడుగుతున్నాను. 1100 స్క్వేర్ యార్డ్స్‌లో 93 మంది ఇల్లీగల్‌గా ఉంటున్న అంశాన్నీ పట్టుకొని మీరు వెళుతున్నారు. మీరెప్పుడు రికార్డ్స్‌లోకి వెళ్లలేదే. పొలిటికల్ పార్టీలుగా మీరు చేస్తున్నది ఎంతో తప్పు. ఏ పొలిటికల్ పార్టీ అయిన ఇటువంటిది చేస్తున్నప్పుడు...... స్థలం నుండి వెకేట్ చేసినప్పటికీ వీరికి అవసరమైన ఇళ్లు కట్టి ఇచ్చాము. ఇప్పటికీ నాకు హైదరాబాద్‌లో ఇల్లు లేదు. చాలా మందికి ఇళ్లు లేవు. శాసనమండలి సభ్యులకు ఇళ్లు లేవు. అయినప్పటికీ, ఈ బాడా వారికి అన్ని వసతులతో ఇళ్లు కట్టి ఇచ్చాము. దీన్ని మీరు అభినందిస్తారా లేక విమర్శిస్తారా? కెమెరాలు, పత్రికలు ఉన్నాయని, కాంగ్రెస్ పార్టీ అన్యాయం చేసినట్లు ప్రాజెక్ట్ చేశారు. రాష్ట్రంలోని ప్రజలు పొరపాటు పడ్డారు. బహుశా వీరు ఎవరికీ ఏమీ ఇవ్వలేదని అనుకొన్నారు.

(అంతరాయం)

మీరు అన్యాయం చేశారని అనుకొంటున్నారు. ఇది అభినందించాల్సిన విషయమని తెలియజేస్తున్నాను. ఈ విషయమై పూర్తిగా చర్చించాలి. వాస్తవాలు ప్రజల్లోకి వెళ్లాలి.

(అంతరాయం)

ది.18.12.2003 లో 3000 స్క్వేర్ యార్డ్స్ స్థలాన్ని తెలుగుదేశం పార్టీ కి హైదరాబాద్‌లో ఇవ్వడం జరిగింది. ఎన్.టి.ఆర్. మెమోరియల్ ట్రస్ట్ కి 3891 స్క్వేర్ మీటర్స్ ఇవ్వడం జరిగింది. భారతీయ జనతా పార్టీకి 2332 స్క్వేర్ యార్డ్స్ స్థలం హైదరాబాద్‌లో ఇవ్వడం జరిగింది. గత సంవత్సరం తెలంగాణా రాష్ట్ర

సమితికి 4840 స్క్వేర్ యార్డ్స్ ఇవ్వడం జరిగింది. నామినల్ రేటుకి ఇవ్వడం జరిగింది. నా బాధ అంతా ఏమంటే, పత్రికలు ఉన్నాయని, మనం చెప్పిందంతా వ్రాస్తారని, నాలుగు టీవీ ఛానళ్ల వారిని పట్టుకొని వెళ్లి భీమ్‌రావు బాడా విషయం వివాస్పదం చేశారు. వాస్తవాలను మీరు గమనించారా అని అడుగుతున్నాను. ఆ బాడాలో ఉన్న ప్రతి కుటుంబానికి ఇళ్లు ఇచ్చాము. వారు సంతోషంగా హైదరాబాద్‌లో ఒక ఇల్లు సమకూరిందని అనుకొంటుంటే మీరేమో దీన్ని పట్టుకొని పోరాటం చేస్తున్నారు. పూర్తిగా పొలిటికల్ పార్టీలు బాధ్యతా రాహిత్యంతో వ్యవహరిస్తున్నాయని తెలియజేస్తున్నాను.

(అంతరాయం)

(తెలుగుదేశం పార్టీ సభ్యులు భీమ్‌రావ్ బాడ ఇళ్ల స్థలాలను రెగ్యులరైజ్ చేయాలని నినాదాలు చేశారు)

మిస్టర్ ఛైర్మన్ : ఈ ప్రశ్నపై అరగంటకు పైగా మాట్లాడారు. నేను ఎక్కువ సమయాన్నే ఇచ్చాను.

(అంతరాయం)

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు : మేము ప్రొటెస్ట్ తెలియజేస్తాము.

(అంతరాయం)

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, మంత్రి గారు చాలా ఎలాబరేట్‌గా సమాధానం ఇచ్చారు. వారి సమాధానం సంతృప్తికరంగా లేదు. ఇప్పటికే చాలా కుటుంబాలు అక్కడ నుండి వెళ్లి పోయారని చెపుతున్నారు. వెళ్లలేదని నేను చెపుతున్నాను. వారు ఇక్కడే ఉంటామని చెపుతున్నారు. ఇక్కడే స్థలం కావాలని అక్కడ ఉన్న లబ్ది దారులు కోరుతున్నారు. దీని విషయంలో హౌజ్ కమిటీ వేస్తారా? దీని విషయంలో విచారణ చేసి మీరు చెప్పిన రిప్లైలో సత్యాలు ఉన్నాయని అనుకొంటే, నిజంగా లబ్ది దారులు అక్కడ ఉన్నారా, లేక వెళ్లిపోయి వేరే చోట ఉంటున్నారా, తెలుసుకోవాల్సిన ఇంట్రస్ట్ మాకు ఉంది. దీనిపై పరిశీలన చేద్దాము. పేద వారు స్థలం ఆక్రమించుకొంటే ప్రభుత్వం రెగ్యులరైజ్ చేసే విధానాన్ని ఇప్పటికే అమలు చేశారు. 93 మంది 1100 చదరపు గజాల్లో ఉంటున్నారు. ఇటువంటి వారిని మీరు రెగ్యులరైజ్ చేయడానికి మీకు వచ్చిన అభ్యంతరం ఏమిటి? మిగిలిన నాలుగు వేల చదరపు మీటర్ల స్థలంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం కట్టుకోవచ్చు. వీరికి రెగ్యులరైజ్ చేయడానికి మీరు అవకాశం ఇవ్వడం లేదు. వారిని ఎందుకు నెగ్లెక్ట్ చేస్తున్నారు? ఇప్పటికే పది ఎకరాల స్థలాన్ని బొల్లారంలో కాంగ్రెస్ పార్టీ హెచ్.ఆర్.డి. పేరుతో తీసుకొన్నారు. ఇక్కడ మరో స్థలం తీసుకొంటున్నారు. ఇంకెన్ని స్థలాలు కాంగ్రెస్ పార్టీ కార్యాలయాల పేరుతో మీరు సేకరించదలచుకొంటున్నారు?

ఉ. 11.10

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు : సార్, రెవెన్యూ మంత్రిగారు చాలా బాధ్యతతో సమాధానం చెప్పేటటువంటి మంత్రి. అయితే ఈ అంశం చర్చకు రావడం ఇష్టం లేద నుకుంటా, దురదృష్టవశాత్తు ఆయనకు కూడా కొద్దిగా బాధ కలిగి అలా అని వుండవచ్చు. రాజకీయ పార్టీ కార్యాలయాలకు చాలా మంది స్థలాలు తీసుకున్నారు, అందరికి ఇచ్చాం, కాంగ్రెస్ పార్టీ విషయానికొచ్చేసరికి వద్దని అంటున్నారన్నారు. అధ్యక్షా, మేము

ఈ సభాముఖంగా చెప్పదలుచుకున్నాం. రిజిస్టర్ అయిన ఏ రాజకీయ పార్టీకైనా సరే ఎక్కడ అవకాశం వుంటే అక్కడ కార్యాలయాలకు ప్రభుత్వం స్థలాలు ఇవ్వడానికిమాపార్టీకి సంబంధించినంత వరకు మేము అభ్యంతరం పెట్టం. అలాగే మీరు (కాంగ్రెస్ పార్టీ) కూడా కార్యాలయానికి చాలా పెద్ద స్థలం తీసుకోవడానికి మాకభ్యంతరం లేదు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ చాలా కాలం నుంచి పరిపాలన చేస్తోంది. అటువంటి పార్టీకి మంచి స్థలం ఇవ్వడానికి మాకు అభ్యంతరం లేదు. మంత్రిగారు సాధారణంగా ప్రవోక్ అయ్యే మనిషి కాదు. కానీ గడ్డిపోచను పట్టుకుని మీరేదో రాజకీయం చేస్తున్నారని అంటున్నారు. అంత అవసరం మాకేమి లేదు. వంద సంవత్సరాలకు పైబడి అక్కడ పేదవాళ్లు ఉంటున్నారు. It is a fact. కాదంటే మీకిష్టమైన ఎంక్వైరీ కమిషన్‌ను వేయండి, మేము ఓపెన్‌గా హౌస్‌లో క్షమాపణలు చెబుతాం. పేదవాళ్లుండే ఈ భీమ్‌రావ్‌బాడ గాంధీభవన్ ప్రక్కన వుంది. గాంధీభవన్ వారిదని(కాంగ్రెస్ పార్టీ) నేను చెప్పలేదు. నాకు తెలుసు, ఒక రూపాయి పద్ధతిన మీరు భవనాన్ని ఉపయోగించుకుంటున్నారు, అది ట్రస్టు క్రింద వుంది. అధికారంలో వున్నా లేకపోయినా మీరు పార్టీకి కాపలా కాస్తున్నారు, you have taken the responsibility to go there పార్టీని ఆర్గనైజ్ చేయడానికి. అధ్యక్షా, బి.ఆర్. గురించి సరదాగా చెప్పాం, ఇప్పుడు లేరు, వారు దివంగతులు. ఇప్పుడు విహెచ్ గారున్నారు, శశిధర్ రెడ్డిగారున్నారు. చాలా మంది పెద్దలున్నారు. వీరంతా ఎక్కడికిపోయారంటే ........ ఏ గడ్డిపోచను పట్టుకోవడానికి పోయారు? మేము కూడా పేద వారి ఇళ్లను కూల్చడానికి వ్యతిరేకమని చెప్పాం, స్థలాలు ఇవ్వడానికి మేము వ్యతిరేకం కాదని చెప్పాం. కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి ఎక్కడ కావాలంటే అక్కడ మంచి స్థలం ఇవ్వండి. అయితే ఇక్కడ పేదవాళ్లున్నారు. అక్కడ దెబ్బలాట జరుగుతోంది. దయచేసి మనం ఆవిధంగా వివాదాల లోకి వెళ్లొద్దు. అది మీకు శ్రేయస్కరం కాదు, మాకూ శ్రేయస్కరం కాదు. పేదవారి ఇళ్లను కూల్చిన పద్ధతి బాగోలేదని చెప్పాం. అక్కడ వున్న వారికి ప్రత్యామ్నాయం చూపిస్తే చాలా సంతోషం. కొంతమంది పాలు పొంగించుకున్నారని నేను కూడా విన్నాను. కొంతమంది సంతోషంగా వున్నారు, ఇంకా కొంతమంది సంతోషంగా లేరు. కాంగ్రెస్ పార్టీకి ఈరోజు కూడా ఎటువంటి వివాదం లేనటువంటి మంచి స్థలాన్ని ఇవ్వడానికి అవకాశం వుంది. ఇది హౌసింగ్ బోర్డు స్థలమని టెక్నికల్‌గా రెవెన్యూ మంత్రిగారు చెప్పారు, రైట్.

మిష్టర్ ఛైర్మన్ : నాగేశ్వరరావుగారు, చెప్పిందే చెబుతున్నారు. త్వరగా ముగించండి. You should be conscious of time also.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు : అధ్యక్షా, ప్రొటెస్ట్ చేస్తున్నపుడు ఎందుకు చేస్తున్నామో ప్రజలకు చెప్పవలసిన అవసరం వుంది. మేము చాలా conscious గా చెబుతున్నాం. ప్రభుత్వం తరపున హౌసింగ్ బోర్డుకు డబ్బులు కట్టి మీరు ఆ స్థలాన్ని ట్రాన్స్‌ఫర్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నారని అంటున్నారు. ఎవరైతే పేదవాళ్లు ఆ 1150 గజాల స్థలంలో గుడిసెలు వేసుకుని వుంటున్నారో ఆ స్థలం గురించే వివాదం, మిగతా స్థలం గురించి ఎటువంటి వివాదం లేదు. మీరు ఆ పేదవారి గుడిసెలను తొలగించిన పద్ధతి బాగాలేదని మేము నిరసిస్తున్నాం. తిరిగి ఆ స్థలాన్ని అక్కడ వుంటున్న పేదవారికి ఇవ్వవలసిన అవసరం వుంది. కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి మరొక స్థలం ఇవ్వడానికి మాకు అభ్యంతరం లేదు.

MR. CHAIRMAN: Nageswarrao garu, you are a senior member. You are not accommodating other members. మీరు చెప్పిందే చెబుతున్నారు. The essence has already come.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు : ఎసెన్స్ వచ్చింది. మాకు డెమోక్రటిక్‌గా ఒక అవకాశం ఇవ్వాలి. మీ పర్మిషన్‌తోటే మేము మాట్లాడుతున్నాం. డెమోక్రటిక్‌గా ప్రొటెస్ట్ చేసే అవకాశం మాకుంది. The way how the government is replying అన్నది న్యాయసమ్మతం కాదని మేము భావిస్తున్నాం. మేమైతే డిస్‌కషన్‌లో పార్టిసిపేట్ చేయదలుచుకోలేదు. అందుకుని ఈ అంశంపై ప్రభుత్వ వైఖరి పట్ల నిరసన తెలియజేస్తూ వాకౌట్ చేస్తున్నాం.

(సిపిఐ సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు.)

శ్రీ చెరుపల్లి సీతారాములు : అధ్యక్షా, మంత్రిగారు తన సమాధానంలో రెండు అంశాలు చెప్పారు. ఒకటి – ఆఫీసులకు మేము వ్యతిరేకమని అన్నారు, మేము ఆఫీసులకు వ్యతిరేకం కాదని పదేపదే చెప్పాం. రెండు – పత్రికలున్నాయి, టివిలున్నాయి, గడ్డిపోచలాంటి దాన్ని పట్టుకుని వీళ్లు రాజకీయం చేస్తున్నారని అంటున్నారు, ఇది చాలా తప్పు. మంత్రిగారి సమాధానం మాత్రం చాలా అసంతృప్తిగా వుంది. ఒక బాధ్యతాయుతమైన మంత్రిగా వుండి మాకు ఏవో పత్రికలు వున్నాయని అంటున్నారు. పత్రికలు మాకున్నాయో లేక ఎవరికున్నాయో జనానికి తెలుసు. పత్రికల జోలికి వెళ్లడం న్యాయం కాదు కదా! పత్రికల వాళ్లు వాళ్ల ధర్మాన్ని వాళ్లు నెరవేరుస్తున్నారు. మంత్రిగారు చెబుతున్నదేమంటే, మేము ఇంతకన్నా ఎక్కువ స్థలమే ఇచ్చామంటున్నారు. ఇక్కడ గజం రూ. 50వేలు వుంది, వంద సంవత్సరాల నుంచి ఇక్కడ వుంటున్నారు. అటువంటి వారిని, గజం రూ. 50 వేలున్న భూమిని లాక్కొని ఎక్కడో అవసరం లేని స్థలాన్ని కేటాయించి అక్కడ వుండమంటే ఎలా న్యాయం సార్ ఇది? ఇది అన్యాయమైన విషయం కదా! దానికి నిరసనగా మేము సభ నుంచి వాకౌట్ చేస్తున్నాం. ప్రభుత్వ వైఖరిపై నిరసన వ్యక్తం చేస్తూ వాకౌట్ చేస్తున్నాం .

(సిపియం పార్టీ సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు.)

శ్రీ ధర్మాన ప్రసాదరావు : అధ్యక్షా, ఈ విషయంపై ఎన్ని గంటల చర్చకైనా మేము సిద్ధం. ఎందుకంటే గౌరవ సభ్యులు కొన్ని విషయాలు వక్రీకరించడం జరిగింది. గడ్డిపోచలాంటిదాన్ని అని నేను అనడం లేదు. వరదలో కొట్టుకుని పోతున్న వారు గడ్డిపోచను పట్టుకుని బ్రతకాలనే ప్రయత్నం చేస్తున్నారు, నేను చెప్పొచ్చేది అది. ఇష్యూలు ఏమీ లేనపుడు ఇటువంటి న్యాయమైన విషయాన్ని అభినందించాల్సింది పోయి, కొట్టుకపోతున్న వాళ్లు గడ్డిపోచను పట్టుకుంటున్నారన్నదే నా అభిప్రాయం.

సార్, అపోజిషన్ లీడర్‌గారు రెండు విషయాలు చెప్పారు. ఒకటి – మీరు రెగ్యులరైజ్ చేస్తారా? అన్నారు. రెండు – ఈ విషయంపై సభాసంఘాన్ని వేస్తారా? అని అడిగారు. అసలు సభాసంఘం ఎందుకండీ? మీరు అభినందించవలసిన అవసరం వుంది. హైదరాబాదు సిటీలో అసలు ఏ పట్టాలేని, ఇల్లీగల్‌గా వుంటున్న వాళ్లను తీసుకుని పోయి వారికి మూడు వందల చదరపు అడుగుల ఇళ్లు కట్టించి, పూర్తి సదుపాయాలతో ఇళ్లు కట్టిస్తే, సంతోషంగా వాళ్లు పాలుపొంగించుకుంటుంటే, మాకు హైదరాబాదులో ఇళ్లు వచ్చిందని కుటుంబాలంతా సంతోషంగా వుంటే, మీరెందుకు ఇక్కడ ఆవేదన చెందుతున్నారని అడుగుతున్నాను.

పదెకరాల గురించి అడిగారు. ఆ పదెకరాల గురించి నాకు చాలా ఆవేదన వుంది. కాంగ్రెస్ పార్టీకి సంబంధించి మీరెందుకు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు? ఈ దేశంలో లక్షలాది ఎకరాలను ప్రజలకు అందించిన నాయకులతో ఏర్పాటు చేయబడిన పార్టీ సార్ ఈ కాంగ్రెస్ పార్టీ. అన్ని రాజకీయ పార్టీలకు సంబంధించి మానవ వనరుల అభివృద్ధికోసం పది ఎకరాలలో ఒక ఇనిస్టిట్యూషన్ ఏర్పాటు చేస్తున్నాం, అది ఒక్క కాంగ్రెస్ పార్టీదే కాదు. ఈదేశంలో వుండే అన్ని రాజకీయ పార్టీలకు ట్రెయినింగ్ ఇవ్వాలనే దృక్పథంతో మొదలు పెట్టబడిన సంస్థ ఇది. అటువంటి దానికి ఎక్కడో outskirts లో పదెకరాల భూమి ఇస్తే మీకెందుకు అభ్యంతరమని అడుగుతున్నాను. మీపార్టీల వాళ్లు కూడా అక్కడ ఏదైనా డెవలప్ చేసుకోవడానికి అవకాశం వుంది. అత్యున్నతమైన ఫ్యాకల్టీని తీసుకొచ్చి, నిపుణులను తీసుకొచ్చి వారితో అవసరమైన ట్రెయినింగ్ ఇప్పించడం జరుగుతుంది, అది నేషనల్ ఇనిస్టిట్యూషన్. అది ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీకి సంబంధించి మాత్రమే కాదు. అది నేషనల్ ఇనిస్టిట్యూషన్ గనుక అందరికీ ఉపయోగపడుతుంది. కాంగ్రెస్ పార్టీకి ఈదేశంలో ఏదైనా అడిగే హక్కు వుందని మనవి చేస్తున్నాను. లక్షలాది ఎకరాలను ప్రజలకు పంచిపెట్టిన వాళ్లు కాంగ్రెస్ నాయకులు. తుపాకీ గుళ్లకు ఎదురు నిలబడిన వాళ్లు. అలాంటి వాళ్లకు చెందిన పార్టీకి భూమినివ్వడానికి మీరు ఈరోజు అభ్యంతరం చెబుతున్నారంటే అసలు మిమ్ములను ప్రజలు ఏమనుకుంటారో అర్థం చేసుకోండి.

అధ్యక్షా, సీతారాములు గారు మాట్లాడుతూ రెగ్యులరైజ్ చేయమని అడిగారు. చట్టం ఏమి చెబుతోంది? కేవలం గవర్నమెంటు రెవెన్యూ ల్యాండ్స్‌ను మాత్రమే రెగ్యులరైజ్ చేయడానికి అవకాశం వుందే తప్ప హౌసింగ్ బోర్డు భూములను, చెరువు, పోరంబోకు, శిఖం భూములను ప్రభుత్వం రెగ్యులరైజ్ చేయదు. దేవాలయ భూములను కూడా ప్రభుత్వం రెగ్యులరైజ్ చేయదు. సెక్షన్ –166 క్రింద ఏదైనా వుంటే చెప్పండి, రెగ్యులరైజ్ చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా వుంది. సీతారాములుగారు మాట్లాడుతూ, పత్రికలున్నాయన్నారు. పత్రికలలో ఏమైంది? మీరు పొరపాటు పడడానికి కారణం అదే. పత్రికలు అసలు విషయాన్ని ఎప్పుడూ రాయలేదే? 13వందల చదరపు గజాలలో వున్న కుటుంబాలు ఎటువంటివో మీకు తెలుసా? వాళ్లందరూ పేదవాళ్లని అంటున్నారు. కానీ వారెవరనే విషయంపై సర్వే చేయిస్తే – అందులో 27 వంది ప్రభుత్వ ఉద్యోగులున్నారు, వారికి మీరు భూమిని ఇవ్వమంటున్నారు. 50 చదరపు గజాల లోపు వున్న వారికి ధరకు ఇచ్చేమంటున్నారు. ధరకు ఇస్తారండీ ఆ భూమిని? ఇళ్లు కట్టుకోవడానికి ఇస్తారు గానీ. హైదరాబాదు సిటీలో ఉండే పద్ధతి ఏమిటి? ఏ పేదవాళ్లకైనా ఇళ్లు కట్టిచ్చి ఇస్తారు. వాళ్లంతా unauthorized గా occupy చేస్తే దానికి మీరు ధరను లెక్కిస్తారా? ఇవన్నీ వాస్తవాలను వక్రీకరించే మాటలు కాదా? పట్టాలు లేకుండా unauthorized గా 35 మంది అందులో వున్నారు. వాళ్లంతా ఎవరెవరి ద్వారానో వచ్చిన వాళ్లు. ఇల్లీగల్‌గా పట్టాలు పొందిన వారు 53 మంది వున్నారు. ఈ వాస్తవాలను మీరు ప్రజలకు తెలియజేయలేదే? ఈ సంఘటన జరుగుతున్నపుడు కరెక్టుగా నేను బెంగుళూరులో వున్నాను. ఆ తర్వాత ఫ్లైటులో దిగుతున్నపుడు ఒకాయన అన్నాడు, మీరు అన్యాయంగా వారందరినీ అక్కడి నుంచి పంపిస్తున్నారని

ఉ. 11.20

నేను వెంటనే కాంటాక్టు చేస్తే, సార్ వీళ్ల కోసం ఇళ్లు రెడీ అయ్యాయి, వాళ్లకు ఎలాట్‌మెంట్ ఆర్డర్సు యిచ్చాము. అందరూ సంతోషంగా ఆ ఇళ్లలోకి వెళ్లడానికి సిద్ధంగా వున్నారని అన్నారు. కాని ఇతర పొలిటికల్ పార్టీలు ప్రొవోక్ చేసి చెబుతున్నారు. రూ. 50 వేల విలువ గల భూమిని తీసుకుంటున్నారు అంటున్నారు. వాళ్ల ఆస్తి విలువ రూ. 50 వేలు అంటున్నారు. అసలు రూ. 50 వేలు ఆస్తి అమ్ముకోవడానికి అవకాశం వుందా?

అలియనేషన్ ఇచ్చినటువంటి భూమిని అమ్ముకోవడానికి అవకాశం వుంటుందా? ఆ విషయం మీకు తెలుసు కదా? ఇలాంటి మాటలు మీరు అమాయకులకు చెబితే వారు మోసపోతారు కదా? మీరు వున్న విషయాన్ని పక్కదారి పట్టించడం తప్పు కా దా? ఈ ప్రభుత్వం హైదరాబాదులాంటి సిటీలో ఇళ్లు కట్టి, ఒక కాలనీ ఖాళీ చేసినప్పుడు ఆ 93 మందిని తీసుకు వెళ్లి వేరే చోట ఇళ్లు యిచ్చి, వారికి ఏర్పాటు చేస్తే దానిని మీరు అభినందించాలి. అలా కాకుండా ఈ విధంగా చేయకూడదు. ఎక్కడైనా ఈ విధంగా చేసినటువంటి ఇన్సిడెంటును ఒక దానిని మీరు చూపించండి.

గతంలో టిడిపి ప్రభుత్వం అధికారంలో వున్నప్పుడు బిజెపికి మూడు ఎకరాల భూమిని యిస్తే, అక్కడ ఖాళీ చేయించిన కుటుంబాల విషయమై మీరు ఏం చేశారు? ఆ విధంగా ఖాళీ చేయించిన తర్వాత మూడు సంవత్సరాలు, ఆ కుటుంబాలన్నీ దిక్కులేని పరిస్థితిలో వున్నారు. మీ పెర్ఫామెన్సు ఏమైనట్లు? అక్కడ భూమి ఖాళీ చేయించిన వారిని పైకి పంపించారే. కనీసం వారికి ఒక స్థలం చూపించారా? ఇక్కడ ఆ విధంగా భూమిని ఖాళీ చేయించిన వారికి స్థలాన్ని యివ్వడమే కాదు, ఇళ్లును కట్టించి అన్ని విధాలుగా సౌకర్యాలూ చేసి, పౌర సదుపాయాలు చేసి వారికి అప్పగించడం జరిగింది. వారు ఇప్పటికైనా ఈ విషయాన్ని తెలుసుకుని, మీరు చేసింది తప్పని తెలుసుకుని, బాధపడతారు అనుకున్నాను. కనీసం చేసిన దానిని సరిదిద్దుకుంటారని నా అభిప్రాయం. ఈ విషయమై ఎన్ని గంటలు చర్చించడానికైనా మేం సిద్ధమే. మీరు ఈ విషయంలో ప్రభుత్వాన్ని అభినందించాల్సిన సంగతి. కానీ మీరు బాధ్యత లేకుండా మేం చేసిన దానిని చూసి బాధపడుతున్నారండీ. నిజానికి ఈరోజు బాధితులు ఎవరూ బాధపడటం లేదు. బాధితులు ఈ ఇళ్లు తీసుకుని సంతోషంగా వున్నారు. పేదలు సంతోషంగా వున్నారు. మీరు బాధితుల వైపు వకాల్తా తీసుకుని, మాగ్నిఫై చేసి, మీరు వారికి అన్యాయం జరిగిపోయినట్లుగా చూపించడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఈ విధంగా చేయడం కరెక్టు కాదు.

పొలిటికల్ పార్టీలకు స్థలం యివ్వడం అన్నది అత్యున్నత్తమైన విషయం. అసలు అన్ని ఆఫీసుల కంటే టాప్ ప్రియారిటీ పొలిటికల్ పార్టీది నా దృష్టిలో. పొలిటికల్ పార్టీలకు యిస్తాము. మీరడిగితే కూడా యిస్తాము. ఇంకా ఏ పొలిటికల్ పార్టీ స్థాపించుకున్నా యిస్తాం. దానికి ఒక యూనీఫార్మ్ పాలసీ చేశాం. పొలిటికల్ పార్టీల వ్యవస్థ బలంగా వున్నప్పుడే ఈ వ్యవస్థ చాలా బలంగా వుంటుంది. ఈ విషయంలో మా తప్పేమీ లేదని తెలియజేస్తున్నాను.

(అంతరాయం)

MR.CHAIRMAN: I am not allowing.

శ్రీ దాడి వీరభద్ర రావు : సార్, వాకౌట్ చేస్తాము. అధ్యక్షా, మేం వారు చెప్పినటువంటి సమాధానంతో ఏమాత్రం ఏకీభవించడం లేదు. మేం వారు చెప్పిన సమాధా నం ఒప్పుకోవడం లేదు. దానికి ఒక హౌస్ కమిటీని వేయవలసిందిగా కోరాము. వారు వేయడం లేదు. నిరాకరించారు. ఏది ఏమైనప్పటికీ పేద ప్రజలపై చేసిన ఈ దౌర్జన్యాలూ, ఈ ఇల్లీగల్ చర్యలూ చూస్తే ఇవన్నీ టర్క్‌మెన్ ఉదంతాన్ని మళ్లీ గుర్తు చేస్తున్నాయి. ఏమైనా సరే దీని మూలంగా ఆ నాడు కాంగ్రెస్ ప్రభుత్వం ఏ విధంగా కూలిపోయిందో, ఇప్పుడు ఇక్కడ మీ ప్రభుత్వం అదే విధంగా కూలిపోతుందని తెలియజేస్తూ, సభ నుంచి వాకౌట్ చేస్తున్నాము.

(తెలుగు దేశం పార్టీకి చెందిన గౌరవ సభ్యులంతా సభ నుంచి వాకౌట్ చేశారు.)

MR.CHAIRMAN: Remaining questions are deemed to have been answered.

**RATION SHOPS IN TWIN CITIES**

Q.No. 36 (2351)
Sri Peer Shabbir Ahmed:

Will the Minister for Food and Civil Supplies be pleased to state:

a) Whether it is fact that the ration shops in the twin cities of Hyderabad and Secunderabad Districts, Mandals, Villages and Remote Areas are not proportionate to the population;

b) Whether there is any proposal to increase the number of ration shops in those areas particularly in twin cities; and

c) Whether there is any quota fixed for sanctioning of ration shops to the minorities?

MINISTER FOR FOOD AND CIVIL SUPPLIES (SRI KASU VENKATA KRISHNA REDDY)

a) Sir, the rational shops in the Twin Cities are almost commensurate with the population,

b) Sir, As per the G.O.Ms.No. 35, CAF & CS (CS.I) Dept., Dt.17.9.2007, there is a provision to rationalize the F.P. Shops under which there is a proposal to create (139) new F.P. Shops in twin cities in addition to the already existing 975 Fair Price Shops.

c) No Sir, there is no such quota fixed for the minorities.

**REPAIRS TO BREACHED TANKS**

Q.No. 37 (2301)

MR.CHAIRMAN: Question No. 37 (2301) is postponed.

**SALARIES TO OUTSOURCING EMPLOYEES**

Q.No.38 (2178)
Sri B.Kamalaker Rao:

Will the Chief Minister be pleased to state:

a) Whether it is a fact that the Outsourcing Agencies are not paying the Salaries to its employees as per the norms fixed by the Government;

b) Whether it is also a fact that the Agencies are recovering PF amounts from the salaries of its employees and not remitting the same to the Government Account; and

c) If so, the details thereof and the action taken in the matter?

CHIEF MINISTER (DR.Y.S.RAJASEKHARA REDDY).

(a) and (b) No such thing has come to the notice of the Government

c) Does not arise.

**CASES REGISTERED BY ACB / VIGILANCE**

Q.No.39 (2199)
Sri Dadi Veerabhadra Rao, Anumula Revanth Reddy and Venkata Siva Reddy Mundla:

Will the Chief Minister be pleased to state:

a) the number of cases registered, in consequence of the raids conducted by the ACB and Vigilance Departments, against the employees trapped and the employees having disproportionate assets;

b) the details of the cases in which employees have been recommended to be suspended and the number of employees suspended therein;

c) the number of employees on hoom suspension has been revoked ; and

d) whether the details of those officials be placed on the Table?

CHIEF MINISTER (DR.Y.S.RAJASEKHARA REDDY):

a) Sir, the Bureau laid 925 traps from 2004 to 2008 involving 1453 persons and registered 285 disproportionate assets cases involving 399 persons.

b) During the year from 2004 to 2008, the Bureau recommended to place 1,131 Accused Officers in Trap cases and 255 Accused Officers in Disproportionate Assets cases under suspension. Government has issued suspension orders in 1,111 Trap cases and 236 in Disproportionate Assets cases.

c) Out of the suspended employees in both the trap and disproportionate assets cases. 548 persons were subsequently re-instated into service.

d) Yes Sir, if the Hon'ble Members desire so.

**KASTURBA GANDHI BALIKA VIDYALAYAS IN MANDALS**

Q.No.40 (2199)
Smt. Pulla Padmavathi, Smt.Ch.Ganga Bhavani:

Will the Minister for Sarvasiksha Abhiyan be pleased to state:

a) Whether it is fact that the Central Government have released funds to the tune of Rs. 120 Crores to the State for establishment of Kasturba Gandhi Balika Vidyalayas in 390 Mandals; and

b) If so, the time by which they will be established?

MINISTER FOR SARVA SIKSHA ABHIYAN, ADULT EDUCATION, PUBLIC LIBRARIES AND S.I.E.T. (SRI HANUMANTHA RAO MURUGUDU)

a) Yes Sir. The Government of India has sanctioned an amount of Rs. 118.38 Crores to the State for establishment of KGBVs.

b) Out of 395 KGBVS, 329 have been operationalised so far. The remaining 66 KGBVs will be operationalised by the end of March 2009.

MR.CHAIRMAN: All the papers are deemed to have been laid on the Table of the House.

## సభా సమక్షంలో ఉంచిన పత్రములు

A copy of the Audit Report on the Accounts of Andhra Pradesh State Financial Corporation, for the year 2007-08, as required under Section 619(2) of the Companies Act, 1956.

## **2008 - 2009** సంవత్సరానికి వ్యయపు అనుబంధ అంచనాల సమర్పణ

SRI K. ROASIAH : Sir, I beg to move :

Sir, on the recomendation of the Governor I beg to move ;

"That a sum not exceeding 6463,04,52,000 rupees be granted for further expenditure in the year 2008-09 as per the Heads of Demands shown in the Annexure".

ANNEXURE

| Demand Number | Service and Purpose | Sum not exceeding Rs. |
|---|---|---|
| I. | State Legislature | 4,33,24,000 |
| II. | Governor and Council of Ministers | 25,53,000 |
| III. | Administration of Justice | 7,13,13, 000 |
| IV. | General Administrtion and Elections | 68,95,64,000 |
| V. | Revenue, Registration and Relief | 72,99,57,000 |
| VI. | Excise Administration | 5,00,50,000 |
| IX. | Fiscal Administration, Planning, Surveys and Statistics | 416,99,44,000 |

| | |
|---|---|
| X. Home Administration | 67,26,93,000 |
| XI. Roads, Buildings and Ports | 226,54,06,000 |
| XII. School Education | 52,09,66,000 |
| XIII. Higher Education | 1,61,03,000 |
| XIV. Technical Education | 28,80,00,000 |
| XV. Sports and Youth Services | 50,00,000 |
| XVI. Medical and Health | 68,05,26,000 |
| XVII. Municipal Administration and Urban Development | 163,70,01,000 |
| XVIII. Housing | 9,34,000 |
| XIX. Information and Public Relations | 182,00,00,000 |
| XX. Labour and Employment | 125,34,00,000 |
| XXI. Social Welfare | 30,24,47,000 |
| XXII. Tribal Welfare | 23,20,89,000 |
| XXIII. Backward Classes Welfare | 477,59,53,000 |
| XXIV. Minority Welfare | 5,52,55,000 |
| XXV. Women, Child and Disabled Welfare | 37,40,00,000 |
| XXVII. Agriculture | 1899,40,00,000 |
| XXVIII. Animal Husbandry and Fisheries | 64,65,000 |
| XXIX. Forests, Science, Technology and Environment | 1,11,94,000 |
| XXX. Cooperation | 1,36,00,000 |
| XXXI. Panchayat Raj | 76,64,91,000 |
| XXXII. Rural Development | 230,00,00,000 |
| XXXV. Energy | 1244,52,10,000 |
| XXXVI. Industries and Commerce | 75,44,61,000 |
| XXXVIII. Civil Supplies Administration | 857,31,53,000 |
| XXXIX. Information Technology and Communications | 10,94,00,000 |
| TOTAL | 6463,04,52,000 |

---

MR.CHAIRMAN: Motion moved:

MR.CHAIRMAN: Item No.3 Presentation of Supplementary Estimates of Expenditure for 2008-09. After tea break we will go for discussion on Governor's Address. There are two Special Mentions to be presented to the House and two petitions.

MR.CHAIRMAN: The House is adjourned for tea break for Fifteen minutes.

(The House then adjourned at 11.24 A.M. for Fifteen minutes for Tea-Break).

ఉ. 11.40

(టీ విరామానంతరం తిరిగి ఉదయం 11.47 నిమిషాలకు సభ సమావేశమైయ్యింది)
(మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

అర్జీల సమర్పణ

MR.DEPUTY CHAIRMAN: Petitions please.

శ్రీ పి. సుధాకర్ రెడ్డి (మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాదు): అధ్యక్షా...

శ్రీ బి.మోహన్ రెడ్డి : అధ్యక్షా, మొన్న హామీ ఇచ్చారు. ఆ డైరెక్టర్ గారు ప్రభుత్వానికి, ఉపాధ్యాయులకు వ్యతిరేకంగా పనిచేస్తున్నారు. మీరు తెలుసుకొని చెబుతామన్నా ఓ.కె. ఆయనను తీసేస్తామని హామీ ఇచ్చినా పర్వాలేదు. దానిగురించి ఎట్లా అనేది చెప్పాలి, అది ఒకటి సార్. రెండవది, ఎయిడెడ్ టీచర్ల రిక్రూట్‌మెంట్ లేదు ప్రమోషన్స్ లేవు. దాని మీద కూడా మేము నోటీసు ఇచ్చాము.

(మిస్టర్ ఛైర్మన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

మిస్టర్ ఛైర్మన్: మీరు ఆరోజు మినిస్టర్ గారి డిస్కషన్‌కి వెళ్లారు కాదా!

శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డి: అధ్యక్షా, వెళ్లాము కాని, చర్చలు జరగలేదు.

MR.CHAIRMAN: It is coming under 311. Kindly resume your seat. Now, Mr. Sudhakar Reddy.

పి. సుధాకర్ రెడ్డి: అధ్యక్షా, రాష్ట్రంలో ఏ.పి. సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూళ్లల్లో, 42 మంది adhoc Teachers ఉన్నారు. వాళ్లు గత 20 సంవత్సరాల నుండి రెగ్యులర్ పోస్టులో పనిచేస్తున్నారు. స్కేల్ అఫ్ పే కూడా వర్తింపజేసారు. ఇంక్రిమెంట్లు మంజూరు చేస్తున్నారు. కాని ఇంతవరకూ వాళ్లను రెగ్యులరైజ్ చేయకపోవడం వలన, వాళ్లు ఆందోళన చెందుతున్నారు. వారి పిటీషన్ స్వీకరించవలసినదిగా కోరుతున్నాను.

రెండవది, హైదరాబాద్ జిల్లాలో స్కూల్ అసిస్టెంట్ల ప్రమోషన్లలో ఎస్టీలకు అన్యాయం జరుగుతున్నట్లుగా వారు ఆరోపిస్తున్నారు. వాళ్ల పిటిషన్‌ను కూడా తమరికి సమర్పిస్తున్నాను. ఈ రెండు పిటీషన్లపై చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుతున్నాను.

(సభ్యులు శ్రీ పి. సుధాకర్ రెడ్డి గారు సదరు పిటీషన్లను గౌరవ ఛైర్మన్‌గారికి పంపించారు.)

ఉ. 11.50

శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డి:- అధ్యక్షా, 3-11-2008న ముఖ్యమంత్రి గారు అస్యూరెన్సు ఇచ్చి అగ్రిమెంటు ఇచ్చినటువంటి దాని మీద ఇప్పుడే మా మోహన్‌రెడ్డిగారు చెప్పారు డైరెక్టరు కాని, సెక్రటరీ కాని ఎలాంటి ఉత్తర్వులు విడుదల చేయకుండా ఎయిడెడ్ ఉపాధ్యాయులకు సంబంధించి మెడికల్ రీయింబర్స్‌మెంటు, కారుణ్య నియామకాలు వంటి వాటికి సంబంధించి ముఖ్యమంత్రి హామీ ఇచ్చినా, విద్యాశాఖ మంత్రి హామీ ఇచ్చినా ఇంతవరకు ఉత్తర్వులు వెలువడకపోవడం మీద ఆ ఉపాధ్యాయులు ఆవేదన చెందుతూ ఇచ్చినటువంటి పిటిషన్‌ను తమరి ద్వారా స్వీకరించాలని కోరుతున్నాను.

శ్రీ బి. రాధాకృష్ణయ్య:- అధ్యక్షా, APSRTCలో సివిల్ ఇంజనీరింగ్ డిపార్టుమెంటులో 165 కాంట్రాక్టు లేబర్‌ను దాదాపు ఇరవై సంవత్సరాలుగా అట్లాగే కంటిన్యూ చేస్తున్నారు. వాళ్లనుండి వెనుకకు వచ్చిన అనేక వేల మందిని అనేక దఫాలుగా రెగ్యులర్ చేయడం జరిగింది. దయచేసి వాళ్ల మీద ఆ రకమైన పార్శాలిటీని అవాయిడ్ చేసి న్యాయం చేయవలసిందిగా కోరుతున్నాను.

MR.CHAIRMAN:- Next Special Mention by Cherupalli Seetharamulu garu.

<u>ప్రత్యేక ప్రస్తావనలు</u>

శ్రీ చేరుపల్లి సీతారాములు:- అధ్యక్షా, నిన్న ఇబ్రహీంపట్టణంలో ఒక కురుమ పి.హెచ్.డి విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నాడు. అతను ఆత్మహత్య చేసుకునే ముందు తెలియజేసిన అంశాలు ఏమిటంటే సెయింట్ యూనివర్సిటీలో అనేక సందర్భాలలో కుల వివక్షత అతని మీద ప్రయోగించారని, 'నీకేంటిరా కురుమ వాడివి నీకు పి.హెచ్.డి కావాల్నా' అని అప్పుడప్పుడు ఇట్లాంటి సూటిపోటి మాటలు మాట్లాడి అవమానపరచినటువంటి సంఘటనలు ఉన్నాయని పత్రికలలో కథనాలు వచ్చాయి. మా శాసనసభా పక్ష నాయకుడు శ్రీ నోముల నర్సింహయ్యగారు కూడా నిన్న స్వయంగా వెళ్లి అక్కడ పరామర్శించి రావడం జరిగింది. అంటే సెయింట్ యూనివర్సిటీ స్థాయిలో పి.హెచ్.డి విద్యార్థులుగా ఉన్నటువంటి స్థాయిలోనే కుల వివక్షత ఇంత తీవ్రంగా ఉంటే మిగతా దళితుల విషయంలో, ఇతర బలహీన వర్గాల విషయంలో రాష్ట్రంలో ఎట్లా వుందో దీన్ని బట్టి అర్థమవుతుంది. అందువల్ల ఈ ఆత్మహత్యకు సంబంధించినటువంటి అన్ని విషయాల మీద ప్రభుత్వం కూలంకషమైనటువంటి చర్చ జరపాల్సినటువంటి అవసరం ఉంది. అదే విధంగా అధ్యయనం చేసి తగిన విధమైన చర్యలు తీసుకోవాలి. ఆ కుటుంబానికి చాలా అన్యాయం జరిగింది. ఒక పి.హెచ్.డి చేస్తున్నటువంటి విద్యార్థి ఆత్మహత్య చేసుకోవడం వల్ల రాష్ట్రంలో చాలా మంది మేధావులు, విద్యార్థినీ, విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. ఇది ఒక్క విద్యార్థికి సంబంధించినటువంటి అంశం కాదు అధ్యక్షా. కుల వివక్షతకు సంబంధించినటువంటి అంశం. దీనికి సంబంధించి ప్రభుత్వం తగినటువంటి చర్యలు తీసుకోవాలని, ఆ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలని, భవిష్యత్తులో ఇట్లాంటి సంఘటనలు జరగకుండా ప్రభుత్వం బాధ్యత తీసుకోవాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ పోచిరెడ్డి సుబ్బారెడ్డిః- అధ్యక్షా, రాష్ట్రంలో విద్యాశాఖ 6,500 సక్సెస్ పాఠశాలలను గత సంవత్సరమే ప్రారంభించింది. ఆ పాఠశాలలో ఉన్నటువంటి యస్.జి.టి పోస్టులన్నింటిని కూడా స్కూల్ అసిస్టెంట్లుగా అప్‌గ్రేడ్ చేయడం జరిగింది. ఈరోజు దాదాపు ముప్పై అయిదు వేల స్కూల్ అసిస్టెంటు పోస్టులు వచ్చాయి. కాని భాషా పండితులకు సంబంధించి, పి.ఇ.టి లకు సంబంధించి అప్‌గ్రేడ్ చేయకపోవడం మీద రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు ముప్పై అయిదు వేల మంది ఉపాధ్యాయులు, భాషా పండితులు, పి.ఇ.టిలు తీవ్రమైన ఆందోళనకు గురి అవుతున్నారు. మరి విద్యాశాఖ మంత్రిగారు భాషా పండితులు మరియు పి.ఇ.టిల పోస్టులను కూడా అప్‌గ్రేడ్ చేస్తామని ఈ హౌజ్‌లోనే ప్రకటించిన నేపథ్యంలో ప్రత్యేకమైన అంశంగా తీసుకుని వీటి మీద ఉత్తర్వులు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని మీ ద్వారా కోరుతున్నాను.

MR. CHAIRMAN: Now, discussion on Governor's address.

<u>గవర్నరు ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే ప్రతిపాదనపై చర్చ (కొనసాగింపు)</u>

శ్రీ దాడి వీరభద్రరావుః- అధ్యక్షా, గవర్నర్ గౌరవనీయులు ఎన్.డి. తివారీగారు ప్రజా సేవలో కొన్ని దశాబ్దాలపాటు పనిచేసినటువంటి వ్యక్తులు. దేశ రాజకీయాలలో ప్రాముఖ్యత గడించినటువంటి రాజకీయ జ్ఞాని. వారి ఆగమనం పట్ల ఉభయ చట్ట సభలను ఉద్దేశించి చేసినటువంటి ప్రసంగం పట్ల ధన్యవాదాలు తెలియజేయడానికి మాకు మనసు ఒప్పడం లేదు కాని వారి రాక పట్ల మాత్రం మా ధన్యవాదాలు తెలియపరుస్తున్నాం. ఎందుచేతనంటే గతంలో కూడా ఈ రాష్ట్రంలో రైతులకు ఎరువులు దొరకనటువంటి పరిస్థితి ఉంటే నేను మిత్ర పక్షాలతో కలిసి వారిని కలవడం జరిగింది. రైతులు ఆందోళన చెందుతున్నారు, వారిపై లాఠీ చార్జీలు చేస్తున్నారు, వాళ్లు ఎరువులు లేక బాధ పడుతున్నారని చెప్పడంతో వెంటనే వారు స్పందించి కేంద్ర మంత్రి పాశ్వాన్ గారిని లైన్‌లోకి తీసుకుని మాట్లాడటానికి ప్రయత్నం చేశారు. పాశ్వాన్ గారు దొరక్కపోవడంతో నేను మాట్లాడి చర్యలు తీసుకుంటానని చెప్పడం జరిగింది. ఒక గంటలోనే నేను రూంకు రాగానే స్వయంగా గవర్నర్ గారే నాకు ఫోన్ చేసి పాశ్వాన్‌గారితో నేను మాట్లాడాను, వెంటనే నాలుగు ర్యాక్స్‌ను పంపించమని చెప్పడం జరిగింది, వారు పంపిస్తున్నారని చెప్పడం జరిగింది.

మిస్టర్ ఛైర్మన్ః- మొన్న హౌజ్‌లో కూడా గవర్నర్ గారు మీ దగ్గరకు వచ్చి పలకరించారు.

శ్రీ దాడి వీరభద్రరావుః- జాయింట్ హౌజ్‌లో చంద్రబాబునాయుడు గారు నేను కూర్చున్నటువంటి సీటు దగ్గరకు వచ్చి వారు పరామర్శ చేయడం జరిగింది. వారు మంచి సంస్కారం ఉన్నటువంటి గొప్ప వ్యక్తి, రాజనీతిజ్ఞులు. ప్రజా సమస్యలు తెలిసినటువంటి వ్యక్తి. అయితే గవర్నర్ గారికి సర్వ స్వతంత్ర్యంగా ఈ గవర్నర్ ప్రసంగం చేసేటటువంటి హక్కు గాని ఉండి ఉంటే వారి ప్రసంగం చాలా డిఫరెంటుగా ఉండి ఉండేదని ఆశిస్తున్నాను.

శ్రీ రెడ్డివారి వెంకట్‌రామారెడ్డి (నిజామాబాద్)ః- అధ్యక్షా, స్టేట్ గవర్నమెంటు అంటే గవర్నర్ + గవర్నమెంటు. కాని ఆయన గవర్నర్‌ను, గవర్నమెంటును విడదీసి మాట్లాడుతున్నారు, ఇది అభ్యంతరకరమైనటువంటి విషయం.

శ్రీ దాడి వీరభద్రరావు:- యాక్చువల్‌గా వారి అభ్యంతరాలను మీరు తెలియపరచారు. డా. రాజేంద్ర ప్రసాద్‌గారు మొదటి రాష్ట్రపతిగా ప్రమాణ స్వీకారం చేసినప్పుడు క్యాబినెట్ వ్రాసినటువంటి స్పీచ్ నాకు బైండింగ్ కాదు అని వారు తమ సొంత స్పీచ్‌ను తయారు చేసి మాట్లాడటం కూడా జరిగింది. అలాగే డా.సర్వేపల్లి రాధాకృష్ణన్‌గారు కూడా కొన్ని సందర్భాలలో వారు తమ సొంత విషయాలను, భావాలను కూడా క్యాబినెట్ ప్రసంగాన్ని జోడించి చెప్పడం అనేటటువంటిది జరిగింది. నీలం సంజీవరెడ్డి గారు కూడా అదే విధంగా జనతా ప్రభుత్వం హయాంలో తన సొంత భావాలను చెప్పడం జరిగింది. రాజ్యాంగంలో ఏమని ఉందంటే క్యాబినెట్‌వారు తయారు చేసినటువంటి స్పిచ్‌నే గవర్నర్ చదవాలనే నిబంధనలు మన రాజ్యాంగంలో లేవు. అది ఒక సంప్రదాయంగా మారుతుందే తప్ప రాజ్యాంగ బద్దంగా కాదు. అది నేను చదివి వినిపిస్తాను. Sir, as per the Article 176 (1) " at the commencement of the 1st session, after each general election to the Legislative Assembly, and at the commencement of the 1st session of each year, the Governor shall address the Legislative Assembly or in the case of a State having the Legislative Council, both houses assembled together, and inform the Legislature of the causes of its summons." తను సమావేశపరచినటువంటి విషయానికి, దానికి కారణాలు ఏమిటో గవర్నర్ గారు చెబుతారు అన్నది మాత్రమే రాజ్యాంగంలో ఉంది. మరి ఇవ్వాళ మా భావం ఏమిటంటే తప్పనిసరిగా it is my government అంటారు. ఏ జి.ఓ ఇష్యూ చేసినా In the name of the Governor of Andhra Pradesh అని ఇష్యూ చేస్తాం. కాబట్టి ఇది నా ప్రభుత్వం అని చెబుతారు. కాని నా ప్రభుత్వంలో ఉన్నటువంటి లోపాలు ఏమిటో చెప్పేటటువంటి పరిస్థితులు ఈనాడు రావడం లేదు.

మ.12.00

మేము ఏమి మాట్లాడినా, వారు మీ ప్రభుత్వం, మా ప్రభుత్వం అనే దోరణిలో మాట్లాడుతున్నారు. రేపు మా ప్రభుత్వం అధికారంలోకి వస్తే, అప్పుడు మీరు పాయింట్ అవుట్ చేయండి. మాకేమి అభ్యంతరం లేదు.

శ్రీ బూదాటి రాధాకృష్ణయ్య: కేబినెట్ ద్వారా చెప్పినవే నేను చదువుతున్నానని గవర్నర్‌గారేమైనా చెప్పారా? గవర్నర్ గారు వారి ప్రసంగంలో అభివృద్ధిని గురించి ప్రస్తావించారు. కేబినెట్‌లో చెప్పినవే నేను చదువుతున్నానని వారు ఎక్కడ చెప్పలేదే. అంతేగాని వాస్తవాలను చెప్పడానికి ప్రయత్నించండి.

శ్రీ షేక్ హుస్సేన్ (నామినేటెడ్): అధ్యక్షా, గవర్నర్ గారి ప్రసంగాన్ని మేము తయారు చేసినట్టుగా వారు చెబుతున్నారు. గవర్నర్ గారి ప్రసంగాన్ని కాంగ్రేస్ పార్టీ తయారు చేసినట్టుగా వారు చెప్పడం ఏమి బాగోలేదు.

శ్రీ దాడి వీరభద్రరావు: ఏదైతే, గవర్నర్ ప్రసంగాన్ని కేబినెట్ రూపొందించలేదని మంత్రి గారు గానీ లేదా ముఖ్యమంత్రి గారు గానీ, వారి సమాధానంలో, నేను గానీ, నా కేబినెట్‌గానీ గవర్నరు గారి ప్రసంగాన్ని రూపొందించలేదని వారినే సమాధానం చెప్పమనండి. మాకేమి అభ్యంతరం లేదు. మీకు తెలుస్తుంది. మాది సరైనదో, మీ సభ్యులు చెప్పింది సరైందో గౌరవ ముఖ్యమంత్రి గారే చెబుతారు. ఓ.కె. సార్, రైట్, ఇట్స్ అకాడమిక్ ఇంట్రెస్ట్.

SRI T.SRINIVASULU (Karnool): Sir, My submission is that after the 42nd Amendment to the Constitution of India, I don’t think that either the President there or the Governor here, can go against the Government.

శ్రీ దాడి వీరభద్రరావు: సార్, మేము గట్టిగా విమర్శిస్తేనేమో, మమ్మల్ని విమర్శించారని అంటారు. రాజ్యాంగం గురించి మేము మాట్లాడితే, రాజ్యాంగం ఎందుకు అని అంటారు. గవర్నర్ గురించి మాట్లాడితే గవర్నర్ ఎందుకు అని అంటారు. మరి అలాంటప్పుడు దేని గురించి మాట్లాడాలో మాకేమి అర్థం కావడం లేదు.

(సభలో చప్పట్లు, నవ్వులు)

MR.CHAIRMAN: Discussion on the address of the Governor. Even Article 74 of the Constitution of India says that the Prime Minister shall act on the advice of the Union Cabinet. So, the same thing here. The Governor will act on the advice of the Council of Ministers i.e, State Cabinet.

శ్రీ దాడి వీరభద్రరావు: సార్, గవర్నర్ గారి అడ్రస్ తాలూకు sanctity గురించి నేను మాట్లాడుతున్నాను. మీరు చెప్పినది అర్థం అయ్యింది. మేము దాన్ని అంగీకరిస్తున్నాం. అదే విధంగా మరి సభ్యులు గవర్నర్ గారి గురించి ఇంత ఆందోళన పడుతున్నారు. వారేదో గవర్నర్ గారి భక్తులలాగ మాట్లాడుతున్నారు. నేను అడుగుతున్నాను.

శ్రీమతి పుల్లా పద్మావతి (అసెంబ్లీ): మీకు లేదా గవర్నరంటే గౌరవం?

శ్రీ దాడి వీరభద్రరావు: తప్పకుండా. వారంటే మాకు చాలా గౌరవం.

మిస్టర్ ఛైర్మన్: ఇక్కడ వున్నప్పుడు అదే చెబుతున్నారు, అక్కడ వున్నప్పుడు అదే మాట్లాడుతున్నారు. Constitution is the same.

శ్రీ దాడి వీరభద్రరావు: అవును సార్. ఇప్పుడు వారిని ఒక్క మాట అడుగుతున్నాను. ఏమిటంటే మొన్న జనవరి 26 వ తేది నాటి రిపబ్లిక్ డే నాడు పెరెడ్ గ్రౌండ్‌లో గవర్నర్ గారిని గౌరవించేటటువంటి సెలెబ్రేషన్స్ జరిగాయి. అటువంటి సెలెబ్రేషన్స్‌లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన శకటాల్లో ఒకటైన, పావలా వడ్డీకే ఋణాలు అనేటటువంటి ఒక శకటాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసి, ఆ శకటాన్ని గవర్నర్ గారి ముందు ఊరేగింపులో పెట్టిన సందర్భంలో, దాంట్లో ఫ్యుయల్ (డీజెల్) లేక ఆగిపోతే, దాన్ని ప్రభుత్వాధికారులే త్రోసేటటువంటి పరిస్థితి వస్తే, అది చూసి గవర్నర్ గారే నవ్వుకునేటటువంటి పరిస్థితి ఎందుకు వచ్చింది. ఇది పద్ధతా.

(అంతరాయం)

అక్కడ గవర్నర్ గారిని గౌరవించే విషయం. ఆ విషయం చాలా చిన్నది. కానీ, ఈ ప్రభుత్వానికి రిపబ్లిక్ డే సెలెబ్రేషన్స్ నాడు గవర్నర్ గారిని గౌరవించే విషయంలో యంత్రాంగం ఎంత నిర్లక్ష్యంగా వ్యవహారించిందనడానికే నేను చెబుతున్నాను. అధికారుల్లో ఎంతటి నిర్లక్ష్య వైఖరి వుందో తెలుస్తుంది. ఒకవేళ, కాంగ్రేస్ నాయకులు గానీ, శాసన మండలి సభ్యులేగానీ ఆ శకటాన్ని ఏర్పాటు చేసి వుంటే, నా మాటాలు వారిని బాధపెట్టేవిగా వుంటే, అందుకు నన్ను క్షమించండి. నేను మిమ్ములను ఏమి అన ను. ఇది అధికారుల

తప్పిదమని నేను అనుకుంటున్నాను. అందుకే వారిని విమర్శిస్తున్నాను. ఆ శకటాన్ని అధికారులు తయారు చేయలేదు, వారిని కూడా విమర్శించనక్కరలేదు, ఆ శకటాన్ని మేమే తయారుచేశామని మీరంటే, I offer you my apologies.

సార్, రాజ్యాంగం వున్నది. రాజ్యాంగాన్ని గౌరవించడానికే మనమందరం కూడా వున్నాం. ఇందులో లెజిస్లేచర్, ఎగ్జిక్యూటివ్, జుడిషియరి. వీటన్నింటితో కలిపి సక్రమంగా పరిపాలనను సాగించాలి. ఇప్పుడు మన బండి అంతా దీనితోటే నడుస్తుంది. అటువంటి పరిస్థితుల్లో 11th Five Years Plan లో ప్లానింగ్ కమీషన్ ఏమి చెబుతుందంటే, "accountability and transparency are critical elements for good governance" అన్నారు. ఏదైనా బాధ్యత అనేటటువంటిది ఈ ప్రభుత్వానికి వుండాలి. దేనికైనా ముఖ్యంగా రెండు విభాగాలకు. లెజిస్లేచర్ మరియు ఎగ్జిక్యూటివ్‌లకు. ఈ రెండు విభాగాలతో పాటుగా ప్రభుత్వానికి కూడా బాధ్యత అనేది వుండాలి. అటువంటి బాధ్యత ఎంతవరకు అమలు జరుగుతున్నదనేదే నా ప్రశ్న. ఇక్కడ చూసినట్లైతే రాజ్యాంగ బద్ధంగా ఎన్నుకోబడినటువంటి శాసన సభ్యులు వున్నారు. అలాగే శాసన మండలి సభ్యులు వున్నారు. ఇక్కడ అందరికి ఒకే విధమైనటువంటి గౌరవం దక్కుతుందా. ఏవిధమైనటువంటి గౌరవం దక్కుతుంది. ఇవాళ, అధికార పార్టీకి చెందినటువంటి శాసన సభ్యులకే విలువ వుంది తప్ప. ప్రతిపక్షపార్టీలకు చెందినటువంటి శాసన సభ్యులకు విలువ వుందా?

(అంతరాయం)

శ్రీ పోగాకు యాదగిరి (అసెంబ్లీ): వాస్తవాలే మాట్లాడుతున్నారు. వారు మాట్లాడుతున్నప్పుడు అడ్డు చెప్పకండి. మీకు మాట్లాడడానికి అవకాశం వచ్చినప్పుడు మాట్లాడండి. అంతే తప్ప, ఇప్పుడు అడ్డు మాట్లాడకండి.

శ్రీ దాడి వీరభద్రరావు: అధికార పార్టీకి చెందినటువంటి వారిని, ప్రతిపక్ష పార్టీలకు చెందినటువంటి వారిని, శాసన సభ్యులను అందరిని ఒకే విధంగా గౌరవించడమనేటటువంటిది వుండాలి. ఇవాళ, ప్రతిపక్ష పార్టీకి చెందినటువంటి శాసన సభ్యులు ఏ ప్రభుత్వాధికారి దగ్గరకు వెళ్లినా, "బాబో మీకు దండం పెడతాం. మమ్మల్ని ఏమి అడకండి. వాళ్లకు తెలిస్తే మమ్మలను చంపేస్తారు" అనేటటువంటి పద్ధతిలోనే వుంది తప్ప, భయభ్రాంతుల్ని చేసేటటువంటి పరిస్థితిలో వుందే తప్ప, అందరు శాసన సభ్యులకు కూడా సమానమైనటువంటి ప్రాతిపధికన విలువనిచ్చే రోజు ఈ కాంగ్రేస్ గవర్నమెంట్‌లో పోయింది. అదే విధంగా ఇక్కడ చూస్తే శాసన మండలిని ప్రవేశపెట్టారు.

శ్రీ షేక్ హుస్సేన్: సార్, అబ్‌జెక్షన్ చెబుతున్నాను.

శ్రీ దాడి వీరభద్రరావు: సార్, మీకు సమయం వచ్చినప్పుడు మాట్లాడుదురు కానీ, నన్ను మాట్లాడనీయండి. శాసన మండలిని ప్రవేశపెట్టిన తరువాత, అదే విధంగా,

శ్రీ షేక్ హుస్సేన్: సార్, కాంగ్రేస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత, కాంగ్రేస్ పార్టీకి చెందినటువంటి శాసన సభ్యులకు ఒక న్యాయం, తెలుగు దేశం పార్టీకి చెందిన శాసన సభ్యులకు ఒక న్యాయం అనేది లేదు. ప్రభుత్వం చేపట్టిన పథకాలన్ని ప్రజల్లోకి వెళుతున్నాయి. ఫలాలు వారికి అందుతున్నాయి.

మిస్టర్ ఛైర్మన్: ఆయన చెప్పిందే కరెక్టు, మీరు చెప్పింది కరెక్టు కాదు. అందరూ అదే చెబుతున్నారు. ఆయన్ని చెప్పనీయండి. దాడి వీరభద్రరావు గారిని మాట్లాడనీయండి.

శ్రీ దాడి వీరభద్రరావు: సార్, శాసన మండలిని తీసుకురావడంలో డా. ఎ.చక్రపాణి గారు ఆనాడు తగినంత శ్రద్ధ తీసుకోవడం జరిగింది. అలాగే గౌరవ ముఖ్యమంత్రి గారు శ్రద్ధ తీసుకున్నారు. శ్రద్ధ తీసుకుని ఈ శాసన మండలిని తిరిగి తీసుకురావడానికి కృషి చేయడమనేటటువంటిది జరిగింది. దానికి మీకు మా అభినందనలు. దానికి అభ్యంతరం చెప్పరే ఎవరూ !

(సభలో చప్పట్లు, నవ్వులు)

అంటే అలవాటైపోయింది కదా, అభ్యంతరం చెప్పడమనేది.

(సభలో చప్పట్లు, నవ్వులు)

శ్రీ షేక్ హుస్సేన్: మీరు రాకుండా వుండేందుకు ప్రయత్నం చేశారు కదా?.

శ్రీ దాడి వీరభద్రరావు: మేమేమి రాకుండా వుండేటటువంటి ప్రయత్నం చేయలేదు. మేము మరల అధికారంలోకి వస్తే శాసన మండలిని కొనసాగించడం జరుగుతుందని కూడా తెలియజేస్తున్నాను.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క (ఖమ్మం): సార్, మీరు చెప్పినదానికి మేము కృతజ్ఞతలు తెలియజేసినా గానీ, మా మాటలు మీకు అభ్యంతరం లాగా వినపడితే దానికి మేమేమి చేయలేం.

శ్రీ దాడి వీరభద్రరావు: అలా కాదు. సాధారణంగా మేము ఏమి చెప్పిననూ కూడా అభ్యంతరం చెబుతుంటారు కదా అని అంటున్నాను. ఓ.కె. తరువాత సభలో పెడుతున్నటువంటి బిల్లుల విషయం గురించి ప్రస్తావించదలచాను. సాధారణంగా ఇది పెద్దల సభ. శాసన సభల్లో ఊరికే బుల్డోజింగ్ విధానం వుంది, అక్కడ సమయం లేని కారణాన అలా జరుగుతోంది, అక్కడ సమయమంతా ప్రజా సమస్యలను చర్చించడానికే సరిపోతోంది. ఇక్కడ శాసన మండలిలో బిల్లులను సుధీర్ఘంగా చర్చించి, దీన్ని వేల పర్యాయాలు ఆలోచించి, కావల్సినటువంటి సలహాలు ఇచ్చేటటువంటి మేధావులు ఈ సభలో వున్నారు. అన్ని పార్టీలకు చెందినటువంటి వారు కూడ. కానీ, తగినటువంటి సమయంలో బిల్లులు ఇక్కడ కూడ చర్చకు రావడం లేదు. ఆదరా బాదరాగా, బిల్లులను తీసుకువచ్చి శాసన సభలో ఏవిధంగానైతే ప్రవేశపెడుతున్నారో, శాసన మండలిలో కూడా ప్రవేశ పెడుతూ, బిల్లులు ఈ సాయంత్రానికి పాస్ కావాలనో, లేకపోతే రేపు ఉదయానికే అయిపోవాలని చెప్పడమో, ఇటువంటిది జరుగుతూంది. తమరి ద్వారా గతంలో ప్రభుత్వం దృష్టికి తేవడం జరిగింది. వీలైనంత వరకు కూడా, కాస్తంత ముందుగా, కనీసం మూడు రోజుల ముందైనా చెప్పినట్లైతే, అందుకు ప్రిపేర్ అయి, దానికి కంట్రిబ్యూట్ చేయడం జరుగుతుంది. ఊరికే చేతులెత్తేయడం కాదు ఇక్కడ మనం శాసన మండలి సభ్యులుగా వుండేది. దానికి మనం కంట్రిబ్యూషన్ చేయాలి. అధికార పార్టీకి చెందినటువంటి శాసన మండలి సభ్యులు కూడా ప్రభుత్వానికి సలహాలు ఇవ్వవచ్చు. బెటర్ బిల్లును తయారు చేయడానికి బ్రైన్‌ను ఉపయోగించవచ్చు. అది గవర్నమెంటుకు ఉపయోగపడుతుంది. కానీ, అటువంటి అవకాశాలు ఇక్కడ రావడం

లేదు. దాన్ని రెక్టిఫై చేయాల్సినటువంటి బాధ్యత ప్రభుత్వం పైన వుందనే విషయాన్ని తమరి ద్వారా నేను తెలియపరుస్తున్నాను. ఇకనుంచైనా సరే, సరైనటువంటి సమయం బిల్లులపై చర్చకు ఇచ్చే లాగ, బిల్లులపై చర్చ జరగడానికి ఎక్కువగా అవకాశాలుండే లాగ, బిల్లులను ప్రవేశపెట్టే విషయంలో కూడా తగినటువంటి ప్రాధాన్యతను కల్పించవలసిందిగా నేను తమరి ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

మ. 12.10

అలాగే మంత్రుల తాలూకు ఆన్సర్స్. అయితే ఇన్ని జరిగినాయి కానీ, చాలా చోట్ల మేము హౌస్ కమిటీ వేయమని అడిగాము. ఎందుచేతనంటే కొన్ని కొన్ని విషయాలలో విచారణ జరపాలి. హౌస్ కమిటీ వేస్తే మెజారిటీ సభ్యులు కాంగ్రెస్ వాళ్ళే. అధికార పార్టీ సభ్యులే ఉంటారు. కానీ తమరి ఆధీనంలో ఉన్నటువంటి హౌస్ కమిటీ అది ఇతర రాష్ట్రాలలో ఉన్న తెలుగువారి గురించి పరిశీలన చేసే ఉభయ సభల కమిటీ తప్ప శాసన మడలికంటూ ఒక్క హౌస్ కమిటీని కూడా ఈ శాసన మండలిలో రెండేళ్ళ కాలంలోనూ కాన్స్టిట్యూట్ చేయడానికి ప్రభుత్వం ముందుకు రాకపోవడం చాలా విచారకరమైనటువంటి విషయం. హౌస్ కమిటీకి ఎందుకు భయపడుతున్నారు? ముఖ్యమంత్రిగారు అంటారు మీకు ఏ కమిటీ కావాలో చెప్పండి, జ్యుడీషియలా, మేజిస్ట్రేటా, ఏది కావాలో అడిగితే వేస్తామంటున్నారు. కానీ ఇక్కడవకు వస్తేనేమో ఒక్క మంత్రికి స్వాతంత్ర్యం లేదు. ఏ మంత్రీ కూడా నేను హౌస్ కమిటీకి సిద్ధంగా ఉన్నానని చెప్పేటటువంటి ఇండిపెండెంటు వ్యవహారం ఎక్కడా కనపడడం లేదు. ఒక్క సారి మీ మంత్రిగారు సారీ మన మంత్రి గారు జే.సి. దివాకర్ రెడ్డి గారు ఒక విషయం చర్చకు వచ్చినప్పుడు నేను సిద్ధంగా ఉన్నాను, హౌస్ కమిటీ వేయడానికి రెడీ అన్నారు. కానీ అప్పుడు కూడా ప్రభుత్వం ముందుకు రాలేదు. అందుచేత ఇది సవరించుకోవాలి. ఎంతసేపూ కూడా ప్రతిపక్షం వారు హౌస్ కమిటీ అడుగుతున్నారు కాబట్టి మేం కాదనాలి అని కాదు. మీరు హౌస్ కమిటీ వేసినంత మాత్రాన ఆయన బెదిరిపోరు. ఇలాంటి హౌస్ కమిటీలు సవాలక్ష చూశారు, చూస్తారు కూడా. ముందు మీరే బెదిరిపోతున్నారు. బెదిరిపోయి హౌస్ కమిటీ వేయడం మానేశారు. శాసన మండలి సభ్యులమాదిరి మనకు కొన్ని హక్కులు ప్రివిలేజెస్ ఉన్నాయి. ఈ హక్కులు ఉంటే ఫీల్డ్‌లోకి వెళ్ళి అక్కడ పని ఎలా జరుగుతోంది, నిజా నిజాలు ఏమిటి, అని చూడాలి. మీకు ఫర్‌గా రావచ్చు, మాకు ఫర్‌గా రావచ్చు. ఎలా ఉంటుందన్నది కాదు. హౌస్ కమిటీలు వేసి సభ్యులకు చూపిస్తే మరి ఈ ఫీల్డ్ వర్క్ విషయం కూడా తెలిసి ఉండేది. అది ఇక్కడ జరగడం లేదు. ఇకపోతే ఈ సభ అటు – ఇటు కాని సభ లాగా తయారయింది. ఇది ప్రచారం లేనటువంటి సభ. ఎంత ఆశయంతో ఈ సభను పునరుద్ధరించారో ఆ ఆశయం ఎంతవరకు నెరవేరుతోంది? ఇక్కడ వరకు మనం శాటిస్‌ఫై అయ్యాం. బాగానే చర్చలు జరుగుతున్నాయని ముఖ్యమంత్రిగారు, ఛైర్మన్‌గారు, మంత్రులు హ్యాపీగా అందరూ ఉన్నారు. అయితే ఏం లాభముండి? మనం ఏదైతే మాట్లాడుకుంటామో అది అంతా రహస్యమే. పేపర్ల వారు వ్రాయరు. వ్రాసినా వారు వేయరు. గొడవ జరిగితే, లేదా గట్టిగా బూతులు తిట్టుకుంటే ఇంత పెద్దది వేస్తారు తప్ప ఎకడమిక్‌గా మాట్లాడినటువంటివి ఎక్కడారావు. ప్రాధాన్యత ఉండదు.

ఇక రెండవది. దీనికి పబ్లిసిటీ లేదు, లైవ్ కావాలని అడిగాం. శాసన సభకు లైవ్ ఉంది. శాసనమండలికి కావాలని అన్ని వర్గాల సభ్యులు ముందు నుంచీ అడుగుతూనే ఉన్నాం. లైవ్ పెట్టండి. ప్రజలకు అన్ని విషయాలు తెలియాలి. మనం ఏం మాట్లాడుతున్నాం. ప్రజల గురించి చర్చిస్తున్నామా లేదా, మాట్లాడుతున్నామా, లేదా ప్రజలకు తెలియాలి కదా! ఎం.ఎల్.సి.అంటే ఎవరని ప్రజలు అడుగుతున్నారు. కొన్ని చోట్ల ఎం.ఎల్.సి. అంటే ఏమిటి? ఎం.ఎల్.ఎ. అని చెప్పాల్సిన పరిస్థితి ఏర్పడింది. కొన్ని చోట్ల వెడితే ఎం.ఎల్.సి అంటే వాళ్ళకి అర్థం అవదు. ఇంకా కొన్ని ఇటువంటి పరిస్థితులు కూడా కొంతమందికి ఉన్నాయి. కాబట్టి

ఇక్కడ కూడా పబ్లిసిటీ చాలా ముఖ్యం. ఏది ఏమైనా లైవ్ అనేది ఉంటే మనం మంచి మాట్లాడుతున్నామా, చెడు మాట్లాడుతున్నామా అనేది తెలుస్తుంది. చాలా వాల్యుబుల్ సజెషన్స్ ఇస్తున్నారు సభ్యులు. వాటి గురించి ప్రజలకు తెలుసుకునే హక్కు ఉంది. ఇక్కడ ఏం జరుగుతుందో తెలుసుకునేటటువంటి ప్రాథమిక హక్కు ప్రజలకు ఉంది. ఆ హక్కుని మనం భంగపరుస్తున్నాం. ముఖ్యమంత్రిగారిని అలా ఈ విషయమై గతంలో కోరడం జరిగింది. కోరినప్పుడు వారు స్పందించారు కానీ ఫలితం లేకుండా పోయింది. అదే విధంగా చాలా మంది మంత్రులు బాగానే సమాధానాలు ఇస్తున్నారు. కానీ కొంతమంది మంత్రులు ఇప్పటివరకు సమాధానాలు కౌన్సిల్ వరకే చెపుతున్నారు. ఇక్కడ వరకు చూస్తే కొన్ని సమాధానాలు సత్య దూరంగా వస్తున్నాయి. నిజాలు రావడం లేదు. అది మాకు కొంచెం బాధగా ఉంది. ఉదాహరణకు మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ మినిస్టర్‌గారిని హుడా వైస్ ఛైర్మెన్‌పై ప్రభుత్వం విచారణ జరుపుతున్నటువంటి విషయం వాస్తవమేనా అని అడుగుతుంటే అసలు అటువంటి విచారణలేవీ జరగలేదని, ఆర్డర్లు లేవని సమాధానం చెప్పడం జరిగింది. కానీ విచారణ జరుగుతోంది. ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అంటే ఇది సభా హక్కుల ఉల్లంఘన క్రిందకు రాదా ? అంటే సభా హక్కుల ఉల్లంఘన క్రిందకు వస్తే దానిని సంతకం పెట్టే పరిస్థితిలోనే కొందరు మంత్రులున్నారు తప్ప ఆ వ్రాసినటువంటిది తప్పో, ఒప్పో అని ఎగ్జామిన్ చేసే ఓపిక మంత్రులలో ఉండడం లేదు. దానిని మార్చుకోవాలి. అదే సమాధానం అని మాకు తెలియపర్చడం అనేటటువంటిది విచారకరం. దానిని మార్చుకోవాలి. ట్రాన్స్‌పోర్ట్ మినిస్టర్ గారు చూస్తే ఆర్.టి.సి. బస్సులో టోల్ గేట్ రుసుం వసూలు చేస్తున్నారా అంటే అసలు ఆ ప్రసక్తే లేదన్నారు. కానీ రెండు రూపాయల చొప్పున టోల్‌గేట్ రుసుం వసూలు చేస్తున్నారు. టోల్‌గేట్ రుసుం అసలు వసూలు చేయడం లేదని సభలో అన్నారు. అది సభా హక్కుల ఉల్లంఘన క్రిందకి రాదా! ఎందుకంత సత్యదూరమైన మాటలు చెపుతున్నారో అర్థం కావడం లేదు. అలానే మరి గంగవరం పోర్టుకు రాయితీలు ఇస్తున్నారా? అంటే అనేక రాయితీలు ఇచ్చారు. రాయితీలు లేనే లేవు అని పోర్ట్ మినిస్టర్ గారు చెప్పడం జరిగింది. ఇది సభా హక్కుల ఉల్లంఘన క్రిందకి రాదా! ఇక ముఖ్యమంత్రిగారిని అడిగితే ఆయన పెద్ద విషయమే చెప్పేశారు. ఈ రాష్ట్రంలో బెల్ట్ షాపులు ఎన్ని ఉన్నాయని మేం ప్రశ్నిస్తే రాష్ట్రంలో అసలు బెల్ట్ షాపులు లేనే లేవు అన్నారు.

శ్రీ బి. రాధా కృష్ణయ్య :- గవర్నర్ ప్రసంగంలో మెటీరియల్స్ చూడండి.

(అంతరాయం)

శ్రీ దాడి వీరభద్రరావు :- ఎస్సూరెన్స్ ఏవైతే ఉన్నాయో ఛైర్మన్‌గారు చూస్తున్నారు. కొన్ని ఎస్సూరెన్స్‌లు వస్తున్నాయి. ఆ ఎస్సురెన్స్‌లు అమలు జరిగే విధానంలో కూడా మనకో కమిటీ ఉందండి. అది మనకేమైతే ఎస్సూరెన్స్‌లున్నాయో ఎగ్జామిన్ చేసి వాటిని అమలుపరచే విధానానికి శ్రీకారం చుట్టవలసిందిగా కమిటీకి ఆదేశాలు జారీ చేయవలసిందిగా మీ ద్వారా కోరుతున్నాను. అదే విధంగా ఇన్‌సఫిషియెంట్ ఇన్ఫర్మేషన్ ఇస్తునవ్నరు. పూర్తి ఇన్ఫర్మేషన్ ఇవ్వడం లేదు. అలా కాకుండా మేం అడిగిన ప్రశ్నకు సమాచారం పూర్తిగా సేకరించడం కోసం వేస్తాం. కానీ దానిలో తక్కువ తక్కువ ఇన్ఫర్మేషన్ ఇచ్చి మమ్మల్ని సంతృప్తి పరచడం లేదు. అందుకని భూముల అమ్మకాలమీద చర్చలు జరిగాయి. డీటైల్డ్‌గా ఎక్కడెక్కడ ఏమేమి అమ్మకాలు అలాట్‌మెంట్ జరిగాయి అన్న నోటు రావాలి. ఆ నోటు రావడం లేదు. అటువంటి ఇన్ఫర్మేషన్ అనేటటువంటిది చాలా ముఖ్యమని తెలియపరుస్తున్నాను. కార్పొరేషన్ పరిధిలో రోడ్లను వెడల్పు చేస్తున్నరా? ఏమేమి రోడ్లను వెడల్పు చేస్తున్నారంటే... మీకు కావాలంటే ఇంటికి లిస్ట్ పంపిస్తామంటున్నారు. ఒక కాగితం అందరికీ పెడితే

వచ్చే నష్టం ఏమి ఉండదు అదేమీ చేయడం లేదు. చివరగా మున్సిపల్ మినిస్టరుగారు హైకోర్టు ఉత్తర్వుల ప్రకారంగా మున్సిపాలిటీ భూములు ఆక్రమణలో ఏవైతే ఉన్నాయో వాటి ఆక్రమణలు తొలగించి, ఫెన్సింగ్ వేస్తామని చెప్పి హైకోర్టు ఉత్తర్వుల ప్రకారంగా అమలు చేస్తామని చెప్పారు. ఆ హామీ ఏమైంది ? ఒక సంవత్సరం గడచిపోయింది. ఆ హామీలు అమలు జరిపే నాథుడే లేడు. అంటే ఇక్కడ ఇచ్చినటువంటి హామీలు గాలికి వెళ్ళిపోతే దీని తాలూకు శాన్‌క్టిటీ ఏమిటని నేను ప్రశ్నిస్తున్నాను. సింహాచలం భూములను రిగ్యులరైజేషన్ చెయ్యాలి. త్వరలోనే చేస్తామని ఇక్కడ ఎండోమెంట్స్ మంత్రిగారు హామీ ఇచ్చారు. గాజువాక భూములు రెగ్యులరైజేషన్ కావాలి. టీవీలో క్రైం స్టోరీసు గురించి మేం మాట్లాడుతున్నప్పుడు దీని గురించి చర్చలు జరిపి సమావేశాలు ఏర్పాటు చేయమని, వీటిని అరికట్టమంటే హోం మినిస్టర్ గారు అలాగే చేస్తామన్నారు. దాని మీద ఇంతవరకు ఏ చర్చ జరగ లేదు. ప్రజలు మమ్ములను అడుగుతున్నారు. బాగానే రైజ్ చేశారు. దాని ఫాలో అప్ యాక్షన్ లేదన్నారు. దానికి మేమేం చేస్తాం ? It is up to the Government. మంత్రులను, ప్రభుత్వాన్ని తమరి ద్వారా కోరేదేమంటే ఇక్కడ ఇచ్చినటువంటి హామీలు ఏవైతే ఉన్నాయో వాటికి సంబంధించి కృషి చేయాలని కోరుకుంటున్నాను. ఇకపోతే అధికారుల విదేశీ టూర్లకి సంబంధించి ఐఏఎస్, ఐపిఎస్ ఆఫీసర్లు ముఖ్యంగా ఐఏఎస్ ఆఫీసర్లు చాలా మంది విదేశాలకు వెళుతున్నారు. దానిమీద మేం ప్రశ్నించాం. సమాధానం వచ్చింది. ఎవరి డబ్బుతో వెడుతున్నారని అడిగారు. ప్రభుత్వ డబ్బుతో అయితే దానికి కారణాలు చెప్పాలి. లెక్కలు చెప్పాలి. ఉపయోగకరంగా ఉండాలి. అలా కాకుండా ప్రైవేటు కాంట్రాక్టర్లు డబ్బు పెట్టుబడి పెట్టి పంపిస్తున్నారు. దానికి ప్రభుత్వం కూడా అంగీకరించింది. జలయజ్ఞంలో కానీ మిగతా ఎక్కడెక్కడైతే కాంట్రాక్టర్లున్నారో... అలాంటి వాళ్ళందరూ సంబంధిత ఐఏఎస్ ఆఫీసర్లు అందరికీ పెట్టుబడి పెట్టి వారిని విదేశాలకు పంపిస్తే, కాంట్రాక్ట్స్‌లో క్వాలిటీ వర్క్స్ మనం ఏ విధంగా ఎక్స్‌పెక్ట్ చేస్తాం? ఉన్నతాధికారులే వాళ్ళు ఇచ్చేటటువంటి డబ్బుని, వారి హాస్పిటాలిటీని, టికెట్లని ఆశించి విదేశీ పర్యటనలు చేస్తూ ఉంటే ఈ ప్రభుత్వంలో వారు ఏమి న్యాయం చేయగలరని ప్రశ్నిస్తున్నాను. దీనిని అరికట్టే ప్రయత్నాలు ప్రభుత్వం చేయదా అని అడుగుతున్నాను.

మ. 12.20

సమాధానం చెప్పారు, అనేక మంది కాంట్రాక్టర్ల ద్వారా వెడుతున్నామని చెప్పారు. ఈ విధానం మానుకోవాలి. ఐఎఎస్ అధికారులు కూడా మార్చుకోవలసిన అవసరం ఉంది.

అదే విధంగా ఏసిబి రెయిడ్సు జరిగాయి. చిన్న, చితక వాళ్ల మీద రెయిడ్సు చేస్తున్నారు. ఈవేళ ఎలుగుబంట్లు, పులులు, సింహాలతో భయంకరమైన అడవిగా మారిపోయింది ప్రభుత్వం. జనారణ్యంగా మారి పోయింది. ఇటువంటి జంతువులను హంట్ చేసే పనికి ఈ ప్రభుత్వం ఎప్పుడు శ్రీకారం చుడుతుందని నేను ప్రశ్నిస్తున్నాను. ఎసిబి రెయిడ్సు చిన్న చిన్న వాళ్ల మీద చేస్తున్నారు, మా మీదేనా, పెద్ద వాళ్లయిన ఐఎఎస్, ఐపిఎ స్,ఐఎఫ్ఎస్‌ల మీద వేయలేదేమని చిన్న చిన్న ఉద్యోగులు అడిగే పరిస్థితి వస్తోంది. వారిని అడిగితే మా వద్ద రిపోర్ట్సు ఉన్నాయి, ఐఎఎస్, ఐఎఫ్ఎస్, ఐపిఎస్ అధికారుల మీద కూడా అవినీతి ఆరోపణలు ఉన్నాయి, రెయిడ్సు చేస్తామని డైరెక్టరు గారు ప్రకటన చేశారు. అయితే ఐఎఎస్ వారు మా మీదే కాదు, మా చీఫ్ సెక్రటరీ గారి మీదనే ఆరోపణలు వచ్చాయంటున్నారు. వాళ్లేమంటున్నారంటే మా మీదనేనా ఎమ్మెల్యేలు లేరా, మంత్రులు లేరా, ముఖ్యమంత్రి లేరా వారి సంగతేమిటి, వారి మీద రెయిడ్సు ఉండవా అని అడిగే పరిస్థితి వచ్చింది.

సార్, మీరు సీనియర్ లీడర్. 50 ఏళ్ల క్రితం రాజకీయాలు ఏ విధంగా వున్నాయి? మేము వచ్చి 25 సంవత్సరాలు అవుతోంది. మేము ఎంటర్ అయినాక రాజకీయ పరిస్థితి ఎలావుంది? ఈవేళ రాజకీయ పరిస్థితి ఏ విధంగా వుంది? ఒకప్పుడు రాజకీయాల్లోకి ప్రజాసేవ కోసం వచ్చేవారు. కాని ఈవేళ రాజకీయాలంటే పెద్ద బిజినెస్‌గా మారింది. అది ఈ రోజు మంచి వ్యాపారం. ఒక ఎమ్మెల్యే అయితే, ఒక మినిస్టరు అయితే ఒక పది రూపాయిలు సంపాదించుకోగలం అనే కల్చర్‌ని తీసుకొచ్చింది ఎవరూ అంటే అది వైఎస్ ప్రభుత్వమే నని స్పష్టంగా చెబుతున్నాను. ఇందులో ఏ మాత్రం సందేహం లేదని చెబుతున్నాను. ఈ రోజు ఎలుగుబంటి కేసులో 5-6 మంది మంత్రుల మీద ఆరోపణలు రావడం జరిగింది. సుమారు రూ.200 కోట్లు డిపార్టుమెంటులో లేని ఒక వ్యక్తి అంత మంది మంత్రుల్ని కన్విన్సు చేసి ఏ రకంగా ఆర్డరు తీసుకున్నాడని ప్రశ్నిస్తున్నాను. దీనిలో క్వాలిటీ ఏముంది? రూల్సు, నింబంధనలు లేవా? చట్టాలు లేవా? అన్నిటికీ అతీతంగా ఒక ఇంజనీర్ ప్రభుత్వాన్ని కొనేసే స్థాయిలో వున్నాడంటే ప్రభుత్వం ఎక్కడికి పోతోంది?

సార్. కొంతమంది ఎన్నారైలు బయట నుంచి వస్తున్నారు. ఏం చేస్తారంటే ఎమ్మెల్యేగా గాని, ఎంపీగా గాని కంటెస్ట్ చేద్దామనుకుంటున్నామంటున్నారు. ఏ పార్టీ అంటే కాంగ్రెసు పార్టీ అయితే బాగుంటుందని అంటున్నారు. ఎందుకంటే, మాకు కాంగ్రెసు పార్టీ అంటే నమ్మకం ఉంది. వేరే పార్టీ అయితే కాదు. కాంగ్రెసు పార్టీలో ఎమ్మెల్యేగా వుంటే వంద కోట్లు, మినిస్టరుగా అయితే వెయ్యి కోట్లు సంపాదించుకోవచ్చునని అంటున్నారు. అయితే చాలా మంది నిజాయితీ వున్న వారు లేకపోలేదు. ఉన్నారు. కాని నిజాయితీ లేని వారి గురించి మాట్లాడుతున్నాను. ఇందులో పడి ఈ రోజు నిజాయితీ గల నాయకులు కూడా తల వంచుకునే పరిస్థితి వచ్చింది.

శ్రీమతి గల్లా అరుణ కుమారి (వైద్య విద్యా శాఖా మంత్రి): ఒక్క నిముషమండీ. సభ్యులు చెప్పింది విన్నాము. ఎన్నారైలు వచ్చి కాంగ్రెసు టికెట్ కావాలంటున్నారన్నారు. ఆ సంస్కృతి తెచ్చింది కాంగ్రెసు కాదండీ. నేను స్టేట్సులో తానా సభలకి వెళ్లాను. అక్కడ నాయకులందరూ తెలుగుదేశం కాంగ్రెసు అని పెట్టి, అందరినీ పిలిచి, మీకు టికెట్సు ఇస్తామని మీటింగ్సు పెట్టి, ప్లేట్ డిన్నర్సు పెట్టి, డొనేషన్సు కలెక్టు చేసింది వాళ్లు. కాంగ్రెసు వారు అన్నది మాత్రం శుద్ధ అబద్ధం.

శ్రీ దాడి వీరభద్ర రావు : మంత్రి గారు చెప్పింది కరక్టే. అయితే అది పాత వార్త. మేము ఆఫర్ చేస్తే మా సీట్సు వద్దంటున్నారు. కాంగ్రెసు సీట్సే కావాలంటున్నారు. ఈవేళ మా సీట్సు ఎవరూ అడగటం లేదు.

సార్. ఈవేళ రాజకీయాలు వ్యాపారం అయిపోయాయి. సిన్సియారిటీ, నిజాయితీ లేని పరిస్థితి ఏర్పడింది. మీది నుంచి కింద వరకూ వ్యాపారం అయిపోయి ఈవేళ పది రూపాయలు సంపాదించుకోవచ్చు నని రాజకీయాలలోకి కొత్త తరం కూడా ప్రవేశించే దురదృష్ట కర పరిస్థితులు దాపురించాయి అంటే మీరు గుండెల మీద చెయ్యి వేసుకుని చెప్పండి, దీనికి కారణం కాంగ్రెసు ప్రభుత్వం కాదా అని అడుగుతున్నాను.

అధ్యక్షా, ప్రభుత్వంలో ఏదైనా అన్యాయం జరిగితే సామాన్యులు కోర్టుకు పోతారు. కోర్టుకు పోతే హైకోర్టు ఉత్తర్వులిస్తున్నారు. ఆ ఉత్తర్వులను ఎన్ని అమలు చేస్తోంది ప్రభుత్వం? ఎన్నిటికి న్యాయం చేస్తున్నారు? కలెక్టర్లు అమలు చేయరు. సెక్రటరీస్ అమలు చేయరు. కంటెమ్ట్ అవుతుందంటే, ఆ ఆర్డర్సు తీసుకుంటారు తప్ప ఆ పార్టుకు డబ్బులున్నా కంటెస్టు చేయకుండా చతికిలబడి కూర్చునే పరిస్థితి కనిపిస్తోంది.

ఇందిరమ్మ కమిటీల మీద హైకోర్టు వారు స్టే ఆర్డర్సు ఇచ్చారు. సర్పంచుల సస్పెన్షన్ విషయంలో స్టే ఆర్డరు ఇచ్చారు. ల్యాండ్ ఎక్విజిషనుకి కాంపెన్సేషన్ ఇవ్వండి, డిడి పబ్లికేషన్ చేయండి అని హైకోర్టు ఉత్తర్వులు జారీ చేస్తే దానిని లక్ష్య పెట్టిన పాపాన పోలేదు. ఆర్ఆర్ ప్యాకేజీని అమలు చేయడానికి ఉత్తర్వులు ఇస్తే దానిని అమలు చేసే నాధుడు లేడు. డబ్బు చెల్లించకుండా, కాంపెన్సేషన్ ఇవ్వకుండా స్థలాలను ఆక్రమించుకునే పరిస్థితికి రావడం జరిగింది. ప్రజల ఆస్తికి రక్షణ లేని పరిస్థితి ఏర్పడింది. అందువల్ల నేను డిమాండు చేస్తున్నాను. హైకోర్టు వారిచ్చిన ఉత్తర్వులను అమలు చేయడానికి ఒక సెల్‌ను సెక్రటేరియట్‌లో పెడతారా? ఒక సెల్‌ను ఏర్పాటు చేస్తే ఏఏ ఉత్తర్వులు హైకోర్టు గాని, ఇతర కోర్టులు గాని ఇచ్చాయో వాటిని అమలు చేయడానికి మానిటరింగ్ చేయాల్సిన అవకాశం ఉంటుంది. హైకోర్టు వారు కూడా ఒక మానిటరింగ్ సెల్‌ను అక్కడ పెట్టి వారిచ్చినటువంటి ఉత్తర్వులు అమలు జరుగుతున్నాయా లేదాచూడాలి. రిపోర్టు కాంప్రెహెన్సివ్‌గా వుంటే తప్ప, ఈ కోర్టు ఉత్తర్వులకి శాంక్టిటీ లేని పరిస్థితి ఈ కాంగ్రెసు ప్రభుత్వం తీసుకురావడం జరిగింది. అక్కడ , ఇక్కడా కూడా ఒక సెల్‌ను ఏర్పాటు చేయాలి.

అలాగే, సుప్రీం కోర్టు బెంచి హైదరాబాదులో పెట్టాలని సోదరులు కమలాకర్ గారు తెచ్చిన తీర్మానాన్ని మనం ఎడాప్టు చేయడం జరిగింది. డెప్యూటీ ఛైర్మన్ గారు, ఛైర్మన్ గారూ కూడా దానిని ఆమోదించారు. హైకోర్టు బెంచీలను విశాఖపట్నంలోను, రాయలసీమలోను, గుంటూరు లోను పెట్టాలని డిమాండు ఉంది. ఏది ఏమయినప్పటికీ ఆంధ్ర ప్రాంతంలో ఒకటి, రాయల సీమ ప్రాంతంలో ఒకటి రెండు బెంచీలను ఏర్పాటు చేయడానికి కృషి చేయాలని ప్రభుత్వానికి నేను తమ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

ఇకపోతే పంచాయతీరాజ్ వ్యవస్థ. దీనిలో జడ్‌పిటిసిలున్నారు, ఎంపిటిసిలున్నారు. ఈ వ్యవస్థ 6వ వేలు లాగా అయిపోయింది. వారికి పరిపాలనలో జోక్యం లేని వ్యవస్థ అయిపోయింది. కారణాలేమయినప్పటికీ కూడా ఈ రోజు సర్పంచులు లేని మండలాలు ఏర్పాటయ్యాయి. మండల ప్రెసిడెంటు లేని జడ్‌పిలు ఏర్పాటయ్యాయి. జడ్‌పిటిసిలకు, ఎంపిటిసిలకు అధికారాలు లేని పరిస్థితి వుంది. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన చట్టంలో ఈ లోపాలున్నాయి. గతంలో తెలుగుదేశం ప్రభుత్వ హయాములో నేను శాసన సభ్యుడిగా వున్న రోజుల్లో ఒక తీర్మానం కూడా చేయడం జరిగింది. కేంద్ర ప్రభుత్వ చట్టంలో మార్పులు తేవాలి, జిల్లా పరిషత్తుల్లో మండల ప్రెసిడెంట్సు మెంబర్సుగా వుండాలి. అదే విధంగా మండలాల్లో సర్పంచులు మెంబర్లుగా వుండాలి, అని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ మేము తీర్మానం చేయడం జరిగింది.

మ. 12.30

They are Special Invitees, they should be Members. సభ్యులు కావాలని డిమాండ్. ఆ డిమాండ్‌ని నెరవేర్చడానికి మీరు కేంద్రంలో పావులు కదపాలి. ఈ చట్టానికి అమెండ్‌మెంట్ తీసుకురావాల్సి ఉంది. ఆ అమెండ్‌మెంట్‌ని తీసుకువస్తేనే తప్ప స్థానిక సంస్థలకు న్యాయం జరిగే పరిస్థితి ఉండదు. దానిపై తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. అవిశ్వాసతీర్మానం ఉంది. రెండు సంవత్సరాలకు మునిసిపాలిటీల్లో అవిశ్వాసతీర్మానం పెట్టడం జరిగింది. దానిని ప్రభుత్వం నాలుగు సంవత్సరాలకు అని మార్చింది. ఒక సంవత్సరం వదిలేశారు. అంటే ఆ లాస్ట్ సంవత్సరంలో చేసుకోవచ్చన్న ఉద్దేశ్యంతో.

(అంతరాయం)

(మిష్టర్ డెప్యూటీ ఛైర్మెన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

మిష్టర్ డెప్యూటీ ఛైర్మన్ : మీ డిమాండ్ చెప్పండి.

శ్రీ దాడి వీరభద్రరావు : లైవ్‌లీగా ఉండేందుకు చెపుతున్నాను. నేను సీరియస్‌గా ఉండి, చెపితే వీరంతా నాపై దాడి చేస్తారు. ఆ రోజు ఎన్.టి. రామారావు గారు మునిసిపాలిటీల్లో డైరెక్ట్ ఎలక్షన్స్‌ని ప్రవేశ పెట్టారు. ఛైర్మన్‌ని డైరెక్టుగా ఎన్నుకోవచ్చు. ఈ విధానం రాష్ట్ర ప్రభుత్వం చేతుల్లో ఉంది. ఆ విధానాన్ని దయచేసి అమలు పరచండి. ప్రజలు కోరుకొనే వారు మునిసిపల్ ఛైర్మన్ అవుతారు. వారు టెన్షన్ లేకుండా ఉంటారు. డెయిలీ మునిసిపల్ కౌన్సిల్ మెయింటెన్ చేసే పరిస్థితి పోతుంది. ఈ అవిశ్వాసతీర్మానం ఇవన్నీ పోవాలంటే, ఆ చట్ట సవరణ చేయాలని కోరుతున్నాను. పంచాయితీరాజ్ చట్టంలో కూడా అవిశ్వాసతీర్మానం, నాలుగు సంవత్సరాల తరువాతే పెట్టాలని మీరు నిర్ణయించి పెట్టడం జరిగింది. సర్పంచులను ఎన్నిక చేసి, రాష్ట్రాలకు అధికారం ఇచ్చారు. డెరెక్ట్ ఎలక్షనా, ఇన్‌డైరెక్ట్ ఎలక్షనా అన్నది కేంద్ర చట్టంలో అధికారం ఇవ్వడం జరిగింది. రాజ్యాంగంలో కూడా అధికారం ఇవ్వడం జరిగింది. రాజ్యాంగంలో అది ఎందుకు ఏర్పాటైందో తెలియదు. ఈ రాజ్యాంగంలో 243C Clause 5c ప్రకారంగా మండల స్థాయి, లేదా, కమిటీ స్థాయి, లేదా జిల్లా స్థాయి ఛైర్మన్ ఎన్నిక ఇన్‌డైరెక్ట్ ఎలక్షన్‌లో జరగాలని రాజ్యాంగంలో పొందుపరచబడి ఉంది. ఆ రాజ్యాంగ సవరణ చేస్తే తప్ప, డైరెక్ట్ ఎలక్షన్ చేసుకొనే పరిస్థితి లేదు. కాబట్టి, కేంద్రంలో రాజ్యాంగ సవరణ చేయడానికి తగు చర్యలు గైకొని, పంచాయితీరాజ్ వ్యవస్థలో డైరెక్ట్ ఎలక్షన్ సిస్టమ్‌ని, జిల్లా పరిషత్ ఛైర్మన్, మండల ప్రెసిడెంట్‌ని కూడా నేరుగా ఎన్నుకొనే సిస్టమ్‌ని ప్రవేశపెట్టడానికి, అమెండ్‌మెంట్ తీసుకురావడానికి ప్రభుత్వం, కేంద్రం కృషి చేయాలి. మీకు కేంద్రంలో పరపతి ఉంది. మీరు కేంద్రాన్ని బాగా మెయింటేన్ చేస్తున్నారు. కాబట్టి దీన్ని సాధించాలని కోరుతున్నాను. పంచాయితీల విషయానికి వస్తే, Article 243 (A) ప్రకారంగా, గ్రామ సభకు చాలా అధికారాలు ఉన్నాయి. ఈ గ్రామ సభ 'may exercise powers and perform such functions at the Village level as the Legislature of a State may, by Law, provide". శాసనసభకి ఎంత అధికారం ఉందో, అంతటి అధికారాలు గ్రామ సభకి ఉన్నాయని రాజ్యాంగం చెపుతోంది. కానీ నేడు ఈ ప్రభుత్వం ఏమి చేసింది? గ్రామ సభకు ఏమైనా విలువ ఇస్తున్నారా? గౌరవ సభ్యులకు ప్యారలల్‌గా ఇందిరమ్మ కమిటీలు పెడుతున్నారు. సబ్ కమిటీలు పెడుతున్నారు. నామినేషన్ అంటున్నారు. కాంగ్రేస్ కార్యకర్తలతో నింపి, గ్రామ సభల్ని, పంచాయితీలను నిర్వీర్యం చేస్తున్నారు. ఇది అవమానం కాదా. రాజ్యాంగం నిర్దేశించినటువంటి ఆజ్ఞక్టుని తుంగలో తొక్కుతున్నారు. ఇది రాజ్యాంగ ధిక్కారం కాదా, రాజ్యాంగంపై కాంగ్రేస్ ప్రభుత్వానికి ఏమైనా గౌరవం ఉందా అని అడుగుతున్నాను. కేవలం రెండు, మూడు నెలలు మాత్రమే మీరు అధికారంలో ఉంటారు. మీరు చేసింది ఏమీ లేదు. సర్పంచులకు ఇచ్చే గౌరవాన్ని ఇవ్వడమైనా నేర్చుకోవాలని కోరుతున్నాను. కాంగ్రేస్ పార్టీకి చెందిన వారు ఉంటే, వారికే గౌరవం తప్ప సర్పంచ్‌లకు, మండల ప్రెసిడెంట్స్‌కి, జిల్లా పరిషత్ ప్రెసిడెంట్స్‌కి, ఇతర ప్రతిపక్షాలకు చెందిన ప్రజా ప్రతినిదులకు విలువలేని పరిస్థితిని ఈ కాంగ్రేస్ ప్రభుత్వం తీసుకురావడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నిస్తున్నాను. ఈ రోజు సాధారణ పంచాయతీలకు ఎమ్.పి.పి.లకు, జడ్‌పిటిసిలకు నిధులు లేవు, విధానాలు లేవు. రాజ్యాంగపరంగా ఉండే అధికారాలు నేడు ఎవరికి లేవని తెలియజేస్తున్నాను. ఇసుక వేలం వేసే హక్కు గతంలో ఆ ప్రాంతపు సర్పంచ్‌కి ఉండేది. నేడు అతని నుండి తీసివేసి మైనింగ్ శాఖకు ఇవ్వడం జరిగింది. మండలానికి 90 లక్షల రూపాయల గ్రాంట్ ఇచ్చి, ఆ మండలానికి సంబంధించిన బోర్డుకి, ఎమ్.పి.టి.సి.లకు తెలియని పరిస్థితుల్లో వాటిని మంజూరు చేసే పరిస్థితి వచ్చింది. జి.ఓ. ఒక దాన్ని జారీచేసి, ఐదు లక్షల రూపాయల నుండి పది లక్షల రూపాయల వరకు కాంగ్రేస్ కార్యకర్తలకు నామినేషన్‌పై కట్టబెట్టి

స్థానిక సంస్థల ప్రతినిధులను నిర్వీర్యం చేస్తున్న పరిస్థితికి తీసుకువచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వం కాదా అని అడుగుతున్నాను.

(బెల్...)

దయచేసి నాకు మరింత సమయం ఇవ్వాలని కోరుతున్నాను. ఈ రోజు ఎమ్.పి.పి. చెప్పినట్లు ఎమ్.డి.ఓ.. వినడు. సర్పంచ్ చెప్పినట్లు సెక్రెటరి వినడు. అందరూ కాంగ్రెస్ కార్యకర్తలు చెప్పినట్లే వినాలి. ఈ విధానం ఎంతవరకు సబబు అని అడుగుతున్నాను. అధికారులు సబార్డినేట్స్ అని ఉంది. కానీ కాంగ్రేస్ పార్టీకి సబార్డినేట్స్‌గా వారిని మార్చేశారే తప్ప, ప్రజా ప్రతినిధులకు సబార్డినేట్స్‌గా మార్చే పరిస్థితి లేదు.

పోలీసు వ్యవస్థను కూడా నిర్వీర్యం చేసిన ఘనత ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కింది. ఎవ రైనా కంప్లైంట్స్ ఇస్తే, ఎఫ్.ఐ.ఆర్. లను కూడా బుక్ చేయడానికి ఎస్.ఐ.లు భయపడే పరిస్థితి ఉంది. ఎమ్.ఎల్.ఏ.లతో చెప్పించండి, కాంగ్రేస్ కార్యకర్తలతో చెప్పించండి, కాంగ్రెస్ ప్రెసిడెంట్‌తో చెప్పించండి అనే మాట, పరిస్థితి వస్తే ఎట్లా?

(షేమ్....షేమ్ అంటూ తెలుగుదేశం సభ్యులు అన్నారు.)

ఈ రాష్ట్రంలో ఉన్న ప్రజలంతా తెలుగుదేశం వారే అయితే, మేమే గెలిచేవారం కదా. మళ్లీ మేము అక్కడికి వస్తాము. మీరు ఇక్కడకు వస్తారు. ఈ రోజు రాష్ట్రంలో పోలీసు యంత్రాంగాన్ని నిర్వీర్యం చేయడం జరిగింది. ఖాకీ డ్రెస్‌కి విలువ లేని పరిస్థితిని తెచ్చారు. మూడు సింహాల బొమ్మకి విలువ లేని పరిస్థితి వచ్చింది. ఇటువంటి పరిస్థితుల్లో పోలీసు యంత్రాంగం తయారైంది. రాష్ట్రంలో పోలీసు కాల్పులు ఎక్కువగా జరుగుతున్నాయి. 21 మంది చనిపోయారు. పోలీసు కాల్పుల్లో భారత దేశంలో ఆంధ్రప్రదేశ్ నాల్గవ స్థానంలో ఉంది. గంగవరంలో మత్స్యకారుడు పోలీసు కాల్పుల్లో చనిపోయాడు. మక్కా మజీద్‌లో జరిగిన బాంబుపేలుళ్ల అనంతరం జరిగిన పోలీసు కాల్పుల్లో ఐదుగురు చనిపోయారు. పెనుగొండలో, సునీత గారు నామినేషన్ వేసే సందర్భంలో జరిగిన కాల్పుల్లో ఆరుగురు చనిపోయారు. వరంగల్ జిల్లాలో ఒక వాద్యకారుణ్ణి నక్సలైట్ అనుకొని అతనిపై ఫైర్ చేయడం జరిగింది. మెదక్‌లో పొలానికి నీరు పెడుతున్న రైతుని నక్సలైట్ అనుకొని అతనిపై ఫైర్ చేయడం జరిగింది. ఖమ్మం జిల్లా ముదిగొండలో పోలీసు కాల్పులకు ఏడుగురు చనిపోవడం జరిగింది. 150 మంది తెలుగుదేశం కార్యకర్తలను పొట్టన పెట్టుకొన్నారు. రాజకీయ హత్యలు జరపడం జరిగింది. ముఖ్యమంత్రిగారు తనది దేవుని పాలన అని దేవుడే పరిపాలిస్తున్నాడని అంటున్నారు. ఈ దేవుని పరిపాలనలో మక్కా మసీదులో 16 మంది ఉగ్రవాదుల బాంబుదాడులకు మరణించారు. గోకుల్‌ఛాట్, లుంబినీ పార్కుల్లో 44 మంది ఉగ్రవాదులు బాంబుదాడుల్లో మరణించారు. ఉగ్రవాదుల దాడుల్లో మొత్తం 60 మంది చనిపోవడం జరిగింది. ఎన్‌కౌంటర్‌లో 8 మంది మరణించడం పోలీసు శాఖకు అవమానకరమైన విషయం కాదా అని అడుగుతున్నాను. ఎన్‌కౌంటర్ చేసిన పోలీసు అధికారులపై చర్యలు చేపట్టాలని, విచారించాలని, వారిని దోషుల క్రింద డిక్లేర్ చేయాలని సుప్రీం కోర్టు కూడా ఆదేశించింది. ఈ రోజు జాతీయ నేరాల నమోదు చూస్తే, మహిళలపై వేదింపులు అగ్రస్థానంలో ఉన్నాయి. 13% ఈ రోజు మహిళలపై వేదింపులు జరుగుతున్నాయి. లైంగిక వేదింపుల విషయంలో, అసభ్యప్రవర్తనలో రాష్ట్రం రెండవ స్థానంలో ఉంది. కిడ్నాప్‌లు, అపహరణల

విషయంలో ఆరవ స్థానంలో ఉన్నాం. వరకట్న మరణాల్లో నాల్గవ స్థానంలో ఉన్నాం. రాష్ట్రం ఈ స్థానాల్లోకి రావడం జరిగిందని తెలియజేస్తున్నాను.

మ. 12.40

ఆడపిల్లలు కాలేజీలకు వెళ్లడానికి భయపడే పరిస్థితులు ఏర్పడ్డాయి. అటువంటి పరిస్థితి ఎందుకొచ్చింది? ఈ క్రైమ్స్ ఎందుకు జరిగాయి? పోలీసుల నిస్సహాయత వల్ల. పోలీసు స్టేషన్‌కు వెళ్లి – ఫలానా అబ్బాయి నన్ను వేధిస్తున్నాడు, నన్ను ఇబ్బంది పెడుతున్నాడు, తనను లవ్ చేయమంటున్నాడు, పెళ్లి చేసుకోమంటున్నాడు, నాకు రక్షణ కావాలని ఎవరైనా అమ్మాయి అడిగితే – వెళ్లు, వెళ్లమ్మా, తర్వాత చూద్దాం అంటూ 15, 20 సార్లు తిప్పుకుంటూ చివరికి ఆత్మహత్యలు చేసుకునే స్థాయికి పరిస్థితిని తీసుకొస్తున్నారు. దీనికి పోలీసులు బాధ్యులు కాదా? అని ప్రశ్నిస్తున్నాను. ఇటువంటి వాటికి కారకులైన పోలీసుల మీద చర్యలు తీసుకోమని నేను రెండు, మూడు పర్యాయాలు ఇక్కడే హోంమంత్రిగారికి చెప్పడం జరిగింది. ఇంతవరకు ఎంతమంది మీద చర్యలు తీసుకున్నారో చెప్పాలని కోరుతున్నాను. Inaction of the police department....సకాలంలో వాళ్లు స్పందించకపోవడం వల్లే, మహిళలు చేసే ఫిర్యాదుల మీద చర్యలు తీసుకోకపోవడం వల్లే ఈవిధంగా ఆత్మహత్యలు జరుగుతున్నాయి. ఆత్మహత్యలే కాదు, హత్యలు కూడా జరుగుతున్నాయి. వరంగల్‌లో ఇద్దరు ఇంజినీరింగ్ విద్యార్థినుల మీద యాసిడ్ దాడి జరగడం మనందరికీ అవమానకరం కాదా అని ప్రశ్నిస్తున్నాను. విజయవాడలో ఆయేషా, విజయవాడలో శ్రీలక్ష్మి, కరీంనగర్‌లో మమత, అంజలి, కార్వాన్‌లో రాణి, విజయవాడలో లక్ష్మీ సబిత, నల్గొండలో పార్వతమ్మ, చిత్తూరులో రజిత, విజయవాడలో కె. మణికుమారి, ఖమ్మంలో సయ్యద్ సుకురా – వీరందరూ ఏమైపోయారు? వీళ్లందరూ కూడా బలైపోయారు అధ్యక్షా! వీళ్లలో ఎక్కువ మంది విద్యార్థినులే. మన ఆడపిల్లలు కాలేజీకి వెళితే ఏమవుతుందో, క్షేమంగా తిరిగి వస్తారో రారో అనే భయాందోళనలు ఈరోజు తల్లిదండ్రులలో కలిగాయంటే ఈ పోలీసుల తాలూకు inaction వల్ల కాదా? దాని మీద ఈ ప్రభుత్వం ఏమి చేస్తోంది, ఏవిధంగా చర్యలు తీసుకుంటుందని ప్రశ్నిస్తున్నాను. మీరెంతో ఆనందపడిపోతున్నారు మేము చెప్పింది వింటున్నారని. మేము చెబితేనే ఎఫ్ఐఆర్ బుక్ చేస్తున్నారని, ఎవ్వరు చెప్పినా వినడం లేదని మీరంతా సంతృప్తి పడుతున్నారు. వాళ్లు లెజిటిమేట్‌గా చేయవలసిన డ్యూటీ చేయడం లేదు. మీరెందుకు చేయలేకపోతున్నారని వాళ్లను మీరు ఏనాడైనా ప్రశ్నించిన పాపాన పోలేదంటే అది చాలా బాధాకరమైన విషయం.

ఈరోజు క్రైమ్ ఏ రకమైన స్థాయిలో వుందంటే – గతంలో ఖైదీలకు జైళ్లలో రక్షణ వుండేది, కానీ ఈరోజు జైళ్లలో కూడా ఖైదీలకు రక్షణ లేనటువంటి పరిస్థితి ఏర్పడింది. మొద్దు శీను బలైపోయాడు, అజీజ్ రెడ్డి బలైపోయాడు, సాంబశివుడు బలైపోయాడు. జైళ్లలో ఖూనీలు జరిగే పరిస్థితి ఈరోజు వచ్చిందంటే ఇక ప్రభుత్వం ఎక్కడ వుంది, పోలీసు వ్యవస్థ, జైళ్ల వ్యవస్థ ఎక్కడ వుందని ప్రశ్నిస్తున్నాను. అదేవిధంగా మత ఘర్షణలు ....

శ్రీ షేక్ హుస్సేన్ : సార్, పాయింట్ ఆఫ్ ఆర్డర్ . వాళ్ల ప్రభుత్వంలో పోలీసులు కేసులు నమోదు చేయలేదు.

మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్ : మీరు ఏ రూల్ క్రింద పాయింట్ ఆఫ్ ఆర్డర్ లేవనెత్తుతున్నారు? రూల్–170 లేక 180 లేక 334 ?

శ్రీ దాడి వీరభద్రరావు : ఈరోజు రాష్ట్రంలో మత ఘర్షణలు తీవ్రంగా ఏర్పడ్డాయి. సజీవ దహనాలు జరిగాయి. భైంసా లో జరిగిన మత ఘర్షణలలో ముగ్గురు మరణించారు, 25 మంది గాయాల పాలయ్యారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో అసలు మత ఘర్షణలంటూ లేకుండా పోయాయి. మళ్లీ ఈరోజు ప్రారంభ మయ్యాయి. ఇంటికి నిప్పంటించి ఆరుగురు కుటుంబ సభ్యులను సజీవ దహనం చేసిన పరిస్థితి ఈనాడు రాష్ట్రంలో ఏర్పడింది. మైనారిటీ యువకులను ఇంటరాగేషన్ పేరుతో పోలీసులు వేధింపులకు గురిచేస్తున్నారు. క్రైస్తవులపై దాడులు జరుగుతున్నాయి. ఎరువులు కావాలని అడిగిన రైతుల మీద లాఠీ ఛార్జీ చేశారు. గుండె ఆగి ఇద్దరు మరణించడం జరిగింది. అంగన్‌వాడీ వర్కర్స్ మీద లాఠీ ఛార్జీ చేస్తున్నారు. ఖమ్మం జిల్లాలో రైతులను 25 రోజుల పాటు జైలులో పెట్టిన ఖ్యాతి కాంగ్రెస్ పార్టీకే దక్కింది. నిజామాబాదు జిల్లా, ఆర్మూరులో రైతుల మీద కాల్పులు జరిపారు. హక్కుల కోసం పోరాటం చేస్తున్న ఉపాధ్యాయుల మీద లాఠీఛార్జీ చేశారు. డాక్టర్ల మీద కూడా లాఠీ ఛార్జ్ చేశారు. అధికారులపై ఒక మంత్రిగారి తమ్ముడు దౌర్జన్యం చేసిన పరిస్థితులున్నాయి. కులం పేరుతో దూషించడం జరిగింది. గ్రామసేవకులు ఆందోళన చేస్తుంటే టెంట్ పీకేసిన ఘనత ఈ ప్రభుత్వానికే దక్కింది. తోటపల్లి రిజర్వాయర్, పోలవరం ప్రాజెక్టు, కాకినాడ సెజ్ ల మూలంగా నిర్వాసితులైన వారికి కాంపెన్జేషన్ ఇవ్వమని పోరాటం చేస్తుంటే వారి మీద లాఠీఛార్జీ చేయడం జరిగింది. పోలీసు వ్యవస్థను పూర్తిగా మీ జేబు సంస్థగా మార్చుకోవడం జరిగింది. పోలీసు రీఫార్మ్స్ అమలు చేయమని సుప్రీంకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. ఆ ఉత్తర్వులు ఏమయ్యాయి? ఎక్కడైనా అమలు చేశారా మీరు? ఏమాత్రం అమలు చేయలేదు, ప్రక్కన పెట్టేశారు. ఇతర రాష్ట్రాలలో సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు పోలీసు రీఫార్మ్స్ అమలు చేసినా మీరెందుకు మన రాష్ట్రంలో అమలు చేయలేదని ప్రశ్నిస్తున్నాను.

అలాగే వైద్య రంగం చాలా నిర్లక్ష్యం చేయబడింది. ప్రభుత్వం వైద్య రంగాన్ని పట్టించుకున్న దాఖలాలు ఎక్కడా కనబడడం లేదు. కేంద్ర ప్రభుత్వ నార్మ్స్ ప్రకారం 30 వేల మందికి ఒక పిహెచ్‌సి, 5వేల మందికి ఒక సబ్‌సెంటర్, 1.20 లక్షల మందికి ఒక కమ్యూనిటీ హెల్త్ సెంటర్ వుండాలి. ఇప్పటి వరకు 1525 పిహెచ్‌సిలున్నాయి, ఇంకా 430 పిహెచ్‌సిల అవసరం వుంది. సబ్‌సెంటర్స్ 12522 వున్నాయి,500 ఎక్కువగా వున్నాయి. కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్ 164 వున్నాయి, ఇవి ఇంకా 366 కావాలి. ఐదు సంవత్సరాల కాలంలో ఈ ప్రభుత్వం ఏమి చేసింది? ఒక్క కొత్త పిహెచ్‌సి నైనా ఎందుకు నెలకొల్పలేదని ప్రశ్నిస్తున్నాను. కేవలం ప్రైవేటు ఆసుపత్రులను ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతోటే ప్రభుత్వ ఆసుపత్రులను నిర్వీర్యం చేశారు, ఎందుకు ఆవిధంగా చేశారని ప్రశ్నిస్తున్నాను. ప్రభుత్వ ఆసుపత్రులన్నింటినీ తిరిగి పటిష్టపరిచే చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా కోరుతున్నాను. ఈరోజు రూ. 500 కోట్లు మందులకు కావలసి వుంటే, కేవలం రూ. 161 కోట్లు మాత్రమే విడుదల చేయడం జరిగింది. మందులకు కూడా నిధులు ఇవ్వలేని పరిస్థితులు ఏర్పడ్డాయి. నిర్వహణ లేదు, డాక్టర్లు లేరు, మందులు లేవు. ఆఖరికి ఈ ప్రభుత్వాసుపత్రులు ఎలా తయారయ్యాయంటే పోస్ట్ మార్టం సర్టిఫికేట్లు ఇవ్వడానికి మాత్రమే ఉపయోగపడుతున్నాయి. మెడికల్ సర్టిఫికేట్స్, క్రైమ్ సర్టిఫికేట్స్, పోలీసు సర్టిఫికేట్స్, డాక్టర్ సర్టిఫికేట్స్ ఇవ్వడానికి తప్ప ప్రభుత్వాసుపత్రులు మరెందుకు ఉపయోగపడని పరిస్థితులు వున్నాయి. ఆఖరికి గవర్నమెంటు హాస్పిటల్స్ ఎలా ఉపయోగపడుతున్నాయంటే – ఎవరైనా కాంగ్రెస్ పార్టీకి చెందిన వారు దోషులుగా రిమాండ్ క్రింద వుండి అక్కడ అడ్మిట్ అయితే, అటువంటి వారికి మందు, మాకు సరఫరా చేసే నిలయాలుగా మారిపోయాయి. మొన్న అనకాపల్లి ఆసుపత్రిలో ఆవిధంగా జరిగితే , తర్వాత పోలీసులు చర్యలు తీసుకోవడం జరిగింది. పెద్దపెద్ద నేరాలు చేసిన వాళ్లు ఈరోజు హైదరాబాదులోని నిమ్స్‌లో రాజభోగాలు అనుభవిస్తున్న పరిస్థితులున్నాయి. 15 రోజుల నుంచి నిమ్స్ స్టాఫ్ అంతా కూడా ఆందో

ళన చేస్తుంటే, వారి గురించి పట్టించుకునే నాథుడే లేడు. ప్రతిరోజు ఐదు వేల మంది పేషంట్స్‌కు ట్రీట్‌మెంట్ అందని పరిస్థితులు అక్కడ ఏర్పడ్డాయి. దాని మీద ఏమి చర్యలు తీసుకున్నారు? ప్రభుత్వ ఆసుపత్రులను నిర్వీర్యం చేయకుండా వాటన్నింటినీ బలోపేతం చేయవలసిన అవసరం వుందని మీద్వారా ప్రభుత్వానికి తెలియ జేస్తున్నాను.

విద్యారంగంలో చూస్తే–రాజ్యాంగం ప్రకారం ప్రైమరీ ఎడ్యుకేషన్‌ను ప్రోత్సహించవలసిన బాధ్యత ప్రభు త్వానికి వుంది. కానీ ఏమి జరిగింది? ఈరోజు దాన్ని కూడా పట్టించుకోనటువంటి పరిస్థితి వుంది. ప్రైమరీ స్కూల్స్‌ను మూసేసే స్థాయికి ప్రభుత్వం వచ్చింది. ఉన్నటువంటి స్కూల్స్‌ను డెవలప్ చేయాలి, ఎక్కువ స్కూల్స్‌ను ఎస్టాబ్లిష్ చేయాలి. గ్రామ గ్రామానికి స్కూల్స్‌ను ఇంట్రొడ్యూస్ చేసే విధానానికి స్వస్తి చెప్పి ఉన్న వాటిని కూడా ఏదో ఒక నెపంతో, స్ట్రెంగ్త్ లేదనో, అప్పర్ ప్రైమరీ స్కూల్‌కు దగ్గరగా వుండకూడదనో, ఈ విధంగా ఏదో ఒక మిషతో స్కూల్స్‌ను ఎత్తేస్తున్న పరిస్థితి ఏర్పడింది. ఈరోజు విద్యార్థులందరికీ అపకారం జరుగుతోంది. గ్రామాలలో ఉన్నటువంటి వీళ్లందరూ కూడా ఒక గ్రామం నుంచి మరొక గ్రామానికి వెళ్లి చదుకునేటటువంటి పరిస్థితి వస్తే డ్రాపవుట్స్ ఎక్కువవుతాయి. కావున డ్రాపవుట్స్ లేకుండా తగు చర్యలు తీసుకోవలసిందిగా ప్రభు త్వాన్ని కోరుతున్నాను.

యస్సీ, యస్టీల తాలూకు బడ్జెటు ఏదైతే వుందో, దాన్ని ఎంతవరకు ఖర్చు పెట్టారని ప్రశ్నిస్తున్నాను. బడ్జెటు కేటాయిస్తున్నపుడు కనీసం నాలుగైదు శాతం కూడా హెచ్చుగా కేటాయించడం జరగడం లేదు. కేటా యించిన నిధులను కూడా ఖర్చు పెట్టిన పరిస్థితి ఎక్కడా కనబడడం లేదు. సబ్‌ప్లాన్ క్రింద వచ్చిన ఎమౌం ట్స్‌ను కూడా ఖర్చు పెట్టలేని పరిస్థితులు ఏర్పడ్డాయి. వీటన్నింటినీ కూడా డైవర్ట్ చేసిన పరిస్థితులున్నాయి. ఏవైతే యస్సీ, యస్టీ గ్రాంట్స్ వున్నాయో వాటిని వారికోసమే ఖర్చు చేయాలి, గిరిజనుల హక్కులను, యస్సీ, బిసి ల హక్కులను కాపాడవలసిన బాధ్యత ఈనాడు ప్రభుత్వం మీద వుంది. వారికి వచ్చిన గ్రాంట్సును పూర్తి స్థాయిలో వారికోసం ఖర్చు పెట్టలేని పరిస్థితిలో నేడు ప్రభుత్వం ఉందంటే, ఈ ప్రభుత్వానికి ఓట్లు దండుకోవ డమే తప్ప వారికి చిత్తశుద్ధితో సేవ చేసే పరిస్థితి కనబడడం లేదు. అణగారిన వర్గాలను ఇంకా అణగారిపో యేలా చేస్తున్నారే తప్ప వారికి తగినటువంటి న్యాయం చేయడం జరగడం లేదు. వారికి తగినటువంటి న్యాయం జరిగే పరిస్థితి ఈ రాష్ట్రంలో కనబడడం లేదు.

మ. 12.50

అదే విధంగా నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలను అరికట్టలేని పరిస్థితి ఇప్పుడు ఈ ప్రభుత్వంలో వుంది. ఈ రోజు ఎక్కడ చూసినా మేము రూ. 200 పెన్షన్ యిస్తున్నాం, దానితో మీరు బ్రతకండి అన్నట్లుగా ఈ ప్రభుత్వం వుంది. కాని నిత్యావసర వస్తువుల ధరలను ఎందుకు అరికట్టలేక పోతున్నారు? మార్కెటింగ్ వ్యవస్థను మీ చేతుల్లోకి ఎందుకు తీసుకోలేకపోతున్నారు? కేంద్ర ప్రభుత్వం కూడా ఈ రోజు బియ్యాన్ని ఇతర ప్రాంతాలకు ఎగుమతి చేసేందుకు వీలు లేదని ఆదేశాలు చేసినప్పటికీ కూడా, ఈ కేంద్ర ప్రభుత్వంలోనే ఈ ఎక్స్‌పోర్ట్ చేయడం అన్న పరిస్థితులు నెలకొని వున్నాయి. సుమారుగా రూ. 200 కోట్ల విలువ గల నాన్ బాసుమతి బియ్యాన్ని ఈ రోజు బయటకు ఎగుమతి చేస్తున్న పరిస్థితులు కేంద్రంలో వున్నాయి. కాబట్టి, ఈ పరిస్థితుల మూలంగా బియ్యం కిలో ధర రూ. 30 కి అమ్మే పరిస్థితులు మనకు వచ్చాయి. ఇదే పరిస్థితి కొనసాగితే మహిళలందరూ కూడా అన్ని రకాలుగా ఇబ్బందులు పడవలసి వస్తుంది.

దీనికి ఒక చిన్న సంఘటనను తమకు ఉదాహరణగా నేను చెబుతాను. 'డోన్ పట్టణంలోఒక కాపురంలో ధరల చిచ్చు. 'నిజంగానే భార్యా భర్తల మధ్య దీని మూలంగా చిచ్చు వచ్చింది. అది ఏ విధంగా అంటే, 'ఆవిడ అందట, నీవు యిస్తున్న డబ్బు మూలంగా నేను కూరలు, పప్పు, ఉప్పు, బియ్యం కొనడానికి సరిపోవడం లేదు, నీతో నేను కాపురం చేయలేను, నీకు ఇక వంట ఎలా చేసి పెట్టగలను. నీకు వండలేను, భోజనం పెట్టలేను అందట. "కాబట్టి, నీవు నాకు ఇంకా ఎక్కువ మొత్తంలో డబ్బిచ్చినట్లైతేనే వంట చేస్తాను లేకపోతే లేదు" అని ఆ భార్య భర్తతో అందట. అప్పుడు ఆ భర్త 'నేను కూడా నీకు హెచ్చు డబ్బు యివ్వలేను. నాకు జీతాలు పెరగలేదు ' అన్నాడట . ఈ విధంగా ఈ ఇద్దరూ అనుకుంటూ ఒక అప్పిలేట్ అథారటీ వద్దకు పోతే అక్కడ వారు ఫ్యామిలీ కౌన్సిలింగ్‌ను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఏర్పడింది. అక్కడ ఫ్యామిలీ కౌన్సిలింగ్ లో జడ్జి ఇద్దరినీ కూర్చోబెట్టి కౌన్సిలింగ్ చేస్తే, వారు విన్నారు. ఆ భార్యాభర్తలు ఇద్దరు చెప్పే దానిలోనూ న్యాయం వుంది. అక్కడ భర్తకు ఆదాయం పెరగలేదు. భార్యకు ఖర్చులను భరించే స్థితి లేదు. ఆ విధంగా ఇద్దరి పక్కా న్యాయం వుంది. భార్య నేను ఖర్చును భరించలేను, నేను నిత్యావసర వస్తువులను ఏమి కొనగలను అని ప్రశ్నించే పరిస్థితి వచ్చింది. అందుకే ఆమె ఇంటి ఖర్చులకుగాను మామూలుగా తన భర్త యిచ్చేడబ్బును పెంచాలని కోరిందట. వీటన్నింటినీ చూసిన ఆ అప్పిలేట్ అథారటీ వారు ఫ్యామిలీ కౌన్సిలింగ్‌లో భర్తకు ఇంటి ఖర్చుల నిమిత్తం రూ.200 పెంచాల్సిందిగా చెప్పారట.

ఈ విధంగా అనుకోని విధంగా మధ్యతరగతి ప్రజలపై నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదల ఇన్‌డైరెక్టుగా బాగా ప్రభావం పడిందని మనకు తెలుస్తోంది. ఈ నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలే ఈ కాంగ్రెసు పార్టీ ప్రభుత్వాన్ని కూల్చివేస్తుదనడంలో ఏ మాత్రం సందేహం లేదని నేను మీ అందరికీ చాలా స్పష్టంగా తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, ఇక బి.సి. లకు సంబంధించిన విషయం సార్. ఇందాకే నేను ఈ విషయం గురించి చెప్పడం జరిగింది. రాజ్యాంగ పరంగా ఈ రిజర్వేషన్స్ ను 33 ఒకటీ బై మూడు శాతాన్ని బి.సి. లకు పెట్టవలసిందిగా మేం కోరడం జరిగింది. అయితే దానిని మీరు పెట్టిన దాఖలాలు ఎక్కడా లేవు. దానిని పెట్టవలసిన అవసరం ఎంతైనా వుంది. దానిని పెట్ట వలసిందిగా మరోసారి తమకు తెలియజేస్తున్నాను.

అలాగే ఈ రిజర్వేషన్సు విషయంలో ఈ మధ్యనే ఒక నోటిఫికేషన్ వచ్చిందండీ. బిసి ల వర్గీకరణలో రిజర్వేషన్స్ శాతాన్ని పెంచడమే కాకుండా, 'డి' కి చెంది వారిని 'ఎ' గా మార్చేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఇవన్నీ ఎన్నికల ముందు ఎందుకు చేస్తున్నారు? అంటే మీరు ఈ విధంగా నోటిఫికేషన్సు యివ్వడం ద్వారా కొన్ని కులాలను మీకు కావలసిన విధంగా వర్గీకరిస్తా రు. మీరు డి నుంచి ఎ కు మార్చుకున్నా, లేక సి నుంచి ఇంకో వర్గానికి మార్చుకోవాలన్నా మార్చుకోవచ్చు. మేం అందుకు అంగీకరిస్తున్నామని చెబుతూ ఎన్నికల ముందు నోటిఫికేషన్సు యిచ్చి, వారి ఓట్లను పొందాలనుకుంటున్నారా? వారిని మీ వెనుకకు తిప్పుకోవాలని, మీ వెనుక నిలబడమని చెబుతున్నారా? అందుకే ఎన్నికల ముందు ఈ నోటిఫికేషన్సు ఎందుకు యిస్తున్నారని అడుగుతున్నాను. ఆ విధంగా చేసి కొన్ని కులాలను మీ వశం చేసుకోవాలని చేస్తున్నారు తప్ప మరోటి కాదు. ఈ విధంగా ఎన్నికల ముందు కుల చిచ్చులను పెట్టే పరిస్థితి ఎందుకు వచ్చిందని ఈ ప్రభుత్వాన్ని నేను ప్రశ్నిస్తున్నాను.

ఈ నోటిఫికేషన్ యివ్వడం అన్నది కేవలం కాంగ్రెసు పార్టీ తమ రాజకీయ ప్రయోజనాల కోసమే చేస్తున్న ప్రయత్నమని నేను భావిస్తున్నాను. అంతే తప్ప, కులాల ప్రయోజనాల కోసం యిచ్చిన నోటిఫికేషన్ కాదని నేను తెలియజేస్తున్నాను. మీరు యిచ్చిన ఈ నోటిఫికేషన్ మూలంగా కొత్తగా వచ్చిన వారు ప్రయోజనం పొందుతారు తప్ప, అంతకు ముందున్న వారు నష్టపోతున్నారని తెలియజేస్తున్నాను. ముందునుంచీ వున్న వారు తమ ఆపర్చ్యూనిటీస్‌ని కోల్పోతున్నారని కూడా మనవి చేస్తున్నాను.

కాబట్టి నేను డిమాండు చేసేది తమిళనాడు గవర్నమెంట్ 60 శాతం రిజర్వేషన్సును బిసిలకు ప్రొవైడ్ చేస్తున్నది. వారు దానిని ఏ విధంగా చేస్తున్నారంటే, రాజ్యాంగంలోని 9 వ షెడ్యూల్ లో దానిని చేర్చడం జరిగింది. అందుమూలంగా అక్కడ తమిళనాడులో బిసిలకు 60 శాతం రిజర్వేషన్సు యివ్వగలుగుతున్నారు. కాబట్టి మనం కూడా దానిని ఆసరాగా తీసుకుని బిసి లకు 60 శాతం రిజర్వేషన్సు మన రాష్ట్రంలో కూడా కల్పిస్తే బాగుంటుందని సూచిస్తున్నాను. కొత్త కులాలను బిసి లలో చేరిస్తే బాగుంటుందని కూడా తెలియజేస్తున్నాను. ఆ విధంగా చేసి అదనంగా వేరే కులాలను బిసి లలో చేర్చి వారికి రిజర్వేషన్ సౌకర్యాలు కల్పిస్తే బాగుంటుందని, వేరే కేటగిరీలుగా చేసి, మరో 10 శాతం రిజర్వేషన్ సౌకర్యాలను చేయవలసిందిగా కోరుతున్నాను. ఆ విధంగా కొత్త వారికి కొత్త రిజర్వేషన్ శాతం కల్పించాలి తప్ప, వున్న వారిలో మార్పులు చేయడం మంచిది కాదని, దాని ద్వారా వున్న వారు అవకాశాలను కోల్పోతారని కూడా నేను మనవి చేస్తున్నాను. సూచిస్తున్నాను. ఆ విధంగా ప్రభుత్వం చేయాలని కోరుతున్నాను.

అధ్యక్షా, సత్యం కంప్యూటర్సుకు సంబంధించి మనం చూసినట్లైతే, ముందు ఎలుగబంటు ప్రహసనం వచ్చింది, ఆ ఎలుగుబంటును గురించి మాట్లాడుతూ వుంటే, అదైపోయిన తర్వాత సత్యం వచ్చింది. మనం సత్యం గురించి మాట్లాడుతూ వుంటే ఈ వేళ సాక్షి వచ్చింది. ఒకదాని మీద ఒకటి వేటాడుతూ వస్తున్నాయి. మీరు చేసే పాపాలన్నీ కూడా ఒక్కొక్కటే బయటపడే పరిస్థితి ఈ రోజు వచ్చింది.

అధ్యక్షా, ఈ రోజు ప్రపంచ చరిత్రలో సత్యం కంప్యూటర్స్ అన్నది చాలా ప్రెస్టేజియస్ ఇన్‌స్టిట్యూషన్. మా తెలుగు దేశం పార్టీ ప్రభుత్వం అధికారంలో వున్నప్పుడు, మేం ఆ కంప్యూటర్ రంగంలో రామలింగ రాజు గారు 65 దేశాలలో కంప్యూటర్ సర్వీస్ చేస్తారన్న ఉద్దేశ్యంతో వున్నాం కాబట్టే, వారిని అమెరికా ప్రెసిడెంట్ ప్రక్కన కూర్చోబెట్టడం జరిగింది.

ఈ రోజు ఆయనను కాంట్రాక్టరు కిందకు మార్చేసింది కాంగ్రెసు ప్రభుత్వం. మీ ముఖ్యమంత్రి గారు ఆయనను 'నీవు కంప్యూటర్ వ్యాపారం చేయొద్దయ్యా, రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసుకో, నీకు ఎంత కావాలంటే అంత, అన్ని భూములూ నేనిస్తాను, మేటాస్ సంస్థ పెట్టుకో, ఆ సంస్థకు నేను కాంట్రాక్టు యిస్తాను, వేల కోట్ల రూపాయల కాంట్రాక్టు యిస్తాను, నాకు కమీషన్ యిచ్చేయి' అని అన్నారు. దానితో ఈయన ఎరక్కపోయి, సత్యం సంస్థ తాలూకు డబ్బంతా కూడా తీసుకుపోయి దానిలోకి తరలించదలచాడు. మరేం ఫర్వాలేదని చెప్పి సత్యం సంస్థ వారిని ప్రోత్సహించి కాంట్రాక్టర్సుగా తయారు చేసిన ఘనత, రియల్ ఎస్టేట్ వ్యాపారులుగా తయారు చేసిన ఖ్యాతి ముఖ్యమంత్రిగారికి దక్కిందని మరో సారి తెలియజేస్తున్నాను.

(ట్రెజరీ బెంచ్ నుంచి అంతరాయం)

అధ్యక్షా, ఈ రోజు లక్షలాది మంది ఈ కంప్యూటర్ రంగం మీద ఆధారపడి వున్నారు. ఉద్యోగాలు వస్తాయన్న ఆశతో వారంతా వున్నారు. విదేశాలలో కూడా మన భారత దేశ ప్రజల క్రెడిబిలిటీ పోవడం జరిగింది. భారతదేశం యొక్క క్రెడిబిలిటీని పోగొట్టిన ఘనత రాజశేఖర్ రెడ్డి గారికే చెందిందని మరొకసారి తెలియ జేస్తున్నాను. ఈ రోజు సాఫ్ట్ వేర్ రంగంలో వున్న వారిని, ఆ రంగంలో వుండనీయకుండా మీరు ఎవరు దొరుకుతారా అని, మీ దగ్గరకు ఎవరు వస్తారా అని చూస్తున్నారు. ఎవరి దగ్గర క్యాష్ వుంటే వారి వ్యాపారం అంతా కూడా కాంట్రాక్టులు యిచ్చి, వారిని దోచుకుని తింటూ, కమీషన్స్ కోసం సాఫ్ట్ వేర్ రంగాన్ని ధ్వంసం చేసిన పరిస్థితి ఈ రోజు కాంగ్రెసు పార్టీదని తెలియజేస్తున్నాను.

ఈ విధంగా ఈ రోజు లక్షలాది మంది యువత తాలూకు జీవితాలతో మీరు చెలగాటాం ఆడుతున్నారని మరొకసారి తెలియ పరుస్తున్నాను. అన్ని రకాలుగా ఈ రోజు ప్రపంచ చరిత్రలో ఆంధ్ర ప్రదేశ్కు చెందిన యువత ఖ్యాతి గడిస్తున్న ఈ రోజులలో ఇంత నిర్వీర్యం అయిపోయింది. ఆంధ్ర ప్రదేశ్ వారికి ఉద్యోగ భద్రత లేదు, ఆంధ్ర ప్రదేశ్ వారి అర్హత పోయింది, వారికి గౌరవం పోయింది. ఆంధ్రప్రదేశ్ పరువు ప్రతిష్ఠలు కోల్పోయింది. ఆ యువతను నాశనం చేయడానికి ఈ కాంగ్రెసు ప్రభుత్వం పూనుకుందని చాలా స్పష్టంగా వుంది. ఇటువంటి పరిస్థితులలో, ఈ కళంకం ఈ ప్రభుత్వం తేవడం జరిగింది. దీనితో ఈ రాష్ట్రంలో వున్న వారందరినీ కాంట్రాక్టర్సుగా తయారు చేసి, కమీషన్ వ్యాపారులుగా మారిపోయిన, ఈ కాంగ్రెసు ప్రభుత్వం కుప్ప కూలిపోక తప్పదు, మీరు డిపాజిట్స్ కోల్పోక తప్పదు. మీ గాంధేయ భావనకు టు లెట్ బోర్డు పెట్టుకునే రోజు వస్తుందని నేను తెలియపరుస్తున్నాను.

శ్రీ గొల్లపల్లి సూర్యా రావు (చిన్నతరహా పరిశ్రమల శాఖ మంత్రి) : అధ్యక్షా, మీ ద్వారా మనవి చేస్తాను. దాడి వీరభద్ర రావు గారు ఒక భయంకరమైన అంశాన్ని నిజమని నిరూపించేందుకు ప్రయత్నం చేస్తున్నారు.

(అంతరాయం)

మ. 1.00

SRI PUVVADA NAGESWARA RAO: Let the House be in order Sir.

శ్రీ గొల్లపల్లి సూర్యారావు: అధ్యక్షా, చిన్న క్లారిఫికేషన్ ఇస్తాను. మైటాస్ అనే వ్యవస్థ...

మిష్టర్ డెప్యూటి ఛైర్మన్: పువ్వాడ నాగేశ్వరరావుగారు మిమ్మల్ని మాట్లాడమని చెప్పాను, మాట్లాడండి.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు : వారిని (గౌరవ మంత్రివర్యులు శ్రీ గొల్లపల్లి సుర్యారావు గారిని ఉద్దేశించి) కూర్చోమనండి సార్.

మిష్టర్ డెప్యూటి ఛైర్మన్: మిమ్మల్ని (శ్రీ పువ్వాడ నాగేశ్వరరావుగారిని ఉద్దేశించి) మాట్లాడమన్నానంటే, ఇతరుల్ని వద్దని అర్థం.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు: అధ్యక్షా, తమరి ఆర్డర్ ను గౌరవించి వారు కూర్చోవాలి. The House must be within the limits.

మిష్టర్ డెప్యూటి ఛైర్మన్: హౌస్ మర్యాద ఏదో, ఆ మర్యాదను మంత్రిగారికి వదిలిపెడుతున్నాను. మీరు మాట్లాడండి.

(మంత్రివర్యులు శ్రీ గొల్లపల్లి సూర్యారావుగారు కూర్చున్నారు)

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు: అధ్యక్షా, గవర్నర్‌గారి ప్రసంగం మీద ధన్యవాదాలు తెలిపే తీర్మానాన్ని మిత్రులు శ్రీ షేక్ హుస్సేన్ గారు, శ్రీ కందుల లక్ష్మీ దుర్గేష్ ప్రసాద్ గారు ప్రతిపాదన సెకెండ్ చేసి, మనకు చర్చకిచ్చారు. ఆనవాయితీ ప్రకారంగా ఈ సంవత్సరం ప్రారంభంలో ఉభయసభలను ఉద్దేశించి, చట్టానికి లోబడి, ఆ ప్రసంగం చేసారు. దానికి అభినందనలు చెప్పమని ఈ సభద్వారా కోరడం జరుగుతుంది. ఆ సందర్భంలో అనేకమైన అంశాలు ఈ సభలో ప్రస్తావించబడినవి. ''ఆనాడు 2004 ఎన్నికల సందర్భంగా, మీరు కాంగ్రెస్‌తోనే జట్టుకట్టారు, అప్పుడు కాంగ్రెస్‌తో ఎందుకు ఉన్నారు, అప్పుడు ఎవరినైతే 2004 ఎన్నికల్లో ఓడించమని మీరు చెప్పారో, వారితోనే ఇప్పుడు ఎందుకు జట్టుకడుతున్నారు, మీరు ప్రజలకి చెప్పాలి, హౌస్‌లో చెప్పాలని వారు మమ్మల్ని అడిగారు. తప్పకుండా సమాధానం చెప్పాల్సిన బాధ్యత నామీద ఉంది. దానిని దృ ష్టిలో పెట్టుకొని, సమయాన్ని దృష్టిలో పెట్టుకొని, చివరిదాక 45 నిమిషాలు అడిగాను. ఇప్పుడు అరగంటే మిగిలింది. కాబట్టి, వీలైనంత వరకూ పూర్తిచేయడానికి ప్రయత్నం చేస్తాను. లేకపోతే, రేపు ఏమైనా అయిదుపది నిమిషాలుంటే....

మిష్టర్ డెప్యూటీ ఛైర్మన్: పూర్తిచేయండి.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు: నేను మీ ఆదేశాలను పాటించి, పూర్తిచేయడానికే ప్రయత్నం చేస్తాను. ఒకవేళ ఎక్కడైనా మధ్యలో ఆగిపోతే, తమరే సహాయం చేయాలి. 2004 ఎన్నికల సందర్భంగా, లెఫ్ట్ పార్టీలు ముఖ్యంగా మాకు సంబంధించినంతవరకూ సి.పి.ఐ, సి.పి.ఎం, ఇప్పుడు ఎట్లైనా మహా కూటమి ఏర్పడింది కాబట్టి, అది కూడా ఇక్కడ చర్చకు వచ్చింది.

"ఈ 5 ఏళ్లు సుభిక్షంగా పరిపాలించాం. రాష్ట్రం యొక్క స్థూల ఉత్పత్తిని పెంచాం. ప్రజలకు మరిన్ని సౌకర్యాలను ఏర్పాటుచేసాం. మమ్మల్ని అందరూ వేనోళ్లా పొగుడుతున్నారు. రాబోయే ఎన్నికలు 70 నుండి 75 రోజుల్లో, ప్రజలు తీర్పునివ్వబోతున్నారు. ఆ తీర్పులో మాకే మళ్లీ అధికారం వస్తుందని'', ఈ సభలో వారు ప్రసంగించారు. తప్పులేదు సార్, ఎవరి నమ్మకాలు వాళ్లకు ఉండవచ్చు. వాళ్లకు అటువంటి నమ్మకం ఉంది. మాకు వేరే నమ్మకం ఉంది, వదిలేయండి. ప్రజలు తీర్పునివ్వడానికి సిద్ధంగా ఉన్నారు. కాని, దీనికి బేసిస్ ఎమిటి? దానికి బేసిస్ ఏమిటి ? కొద్దిగా ఆలోచించండి. తమరి ద్వారా ఈ సభ దృష్టికి కొన్ని విషయాలు తీసుకువస్తాను.

''ప్రజలు అడిగినా అడక్కపోయినా, అడిగినవి చేసాం, చెప్పినవి చేసాం. ప్రజలు అడక్కపోయినా, చెప్పకపోయినా కూడా చాలా మేళ్లు చేసాం'' అంటారు. ఏదో, కేజీ రూ.2 బియ్యం లాంటిది. నిజంగానే, ఆనాడు ఎన్నికల సమయంలో చెప్పింది కాదు. - అది అమలు జరిపారు. ఎన్నికలలోపు చేసిన ప్రతిపాదన ప్రకారంగా, కరెంట్ బకాయిలను రద్దు చేసారు. ఉచిత విద్యుత్ రైతులకిస్తున్నారు. "అనేక అంశాలలో మేము పాస్ అయిపోయాం. ఇతర వాటిలో కూడా బాగా పాస్ అయిపోయాం. మూడు పువ్వులు ఆరు కాయలుగా

రాష్ట్రం ఉంది. ప్రజలు చాలా సుభిక్షంగా ఉన్నారు. చాలా అనుకూలమైన పరిస్థితి ఉంది'' అంటున్నారు. రోజురోజుకీ వారి యొక్క విశ్వాసం పెరుగుతూ వుంది. ఛీఫ్ మినిష్టర్ గారు రాష్ట్రంలో అనేక సందర్భాలలో మాట్లాడుతూ, మాకు 230 స్థానాలకంటే ఎక్కువ వస్తాయి, కనీసం 230 వస్తాయి, 36 లోక్ సభా స్థానాలు వస్తాయి అన్నారు. నిన్నామొన్నట్లో సార్, బహుశా నమ్మకం కుదిరి ఉంటుంది, 245 వరకూ వస్తాయి, 39 వరకూ లోక్‌సభ స్థానాలు వస్తాయన్నారు. ఆ పోయే మూడు స్థానాలేవో వారే చెప్పాలి.

అంటే చాలా విశ్వాసంతోటి ముఖ్యమంత్రిగారు ఉన్నటువంటి విషయం, రాష్ట్ర ప్రజలకీ, తద్వారా కాంగ్రెస్‌లో ఉన్నటువంటి వర్కర్లకు enthusiasm ఇవ్వడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఎన్నికల సందర్భంగా ఓడిపోయే ఫలితం ఒకవేళ వచ్చినా, తరువాత ఒప్పుకోవాలి గాని, అప్పటివరకూ పోటీ చేసే ప్రతివాళ్లు కూడా మేమే గెలుస్తామనే అభిప్రాయంతోనే బరిలోకి దిగుతారు, ఛాలెంజ్‌గా తీసుకుంటారు. Political Situation అయనకు అనుకూలంగా ఉన్నట్లుగానే అనిపిస్తుంది. కాని, నాకు తెలిసినంతవరకూ, ఈ నాలుగు సంవత్సరాల 9 నెలల పరిపాలన అయిన తరువాత, ఇంకో మూడు నెలలు అంటే మే- 14 తేదీ వరకూ అఫీషియల్‌గా మళ్లీ క్రొత్త ప్రభుత్వం ఏర్పడి, వారు బాధ్యతలు తీసుకునే రోజు వరకూ, వీరు అధికారంలో ఉంటారు. ఈ లోపుగానే ఎన్నికలు జరిగితే ఒక పది రోజులు ముందు ఏర్పడటానికి కూడా అవకాశం ఉంది.

గౌరవ సభ్యులు శ్రీ దుర్గేష్ ప్రసాద్ గారు, అట్లాగే మిత్రులు శ్రీ షేక్ హుస్సేన్‌గారు వివరణ ఇచ్చేటప్పుడు నన్ను ప్రశ్న అడిగారు, మీరు ఆనాడు ఎందుకు కలిసారు అని. అంటే కలవడం తప్పనికాదు. మళ్లీ కలవమని వారి కోర్కె అయివుండవచ్చు. ఆనాడు ఒక చారిత్రక పరిస్థితులలో మీతో కలిసాం. ఆంధ్రదేశంలో, భారతదేశంలో బహుశా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కావాలని బలపరచిన ఘటన ఇదొక్కటే. ఎమర్జెన్సీని బలపరచి మేము తప్పుచేసామనుకుంటా, లేకపోతే ఇతర సందర్భాలలో పొరపాట్లు జరిగితే పొరపాట్లు పొరపాటుగా, లేక మంచి జరిగితే మంచిగా చెప్పాము. కాని వారి అభిప్రాయం ప్రకారంగా, ఆనాడు మేము కలిసుండటానికి opportunity అని కాదు. ఈ దేశంలో మతోన్మాదాన్ని ఓడించడానికి, ఆంధ్రదేశంలో కొద్దిపాటి సర్దుబాట్లు ఉన్నాయి. రాష్ట్రమంతా పెద్ద బ్రంహ్మాండమైన సర్దుబాట్లు వచ్చినాయని మేము భ్రమించడం లేదు. కుదరనిచోట పోటీకూడా చేసాం. కొన్నిచోట్ల friendly contest లు కూడా జరిగాయి, వదిలేయండి. కాని ఆనాడు, మతోన్మాధశక్తులు భారతదేశంలో అధికారంలోకి రావడానికి వీల్లేదని, లెఫ్ట్ పార్టీలు బలంగా ఉన్నచోట మేము, బలంలేని చోట ఇతర ప్రజాస్వామ్య శక్తుల్ని బలపరచాలని, తద్వారా బిజేపీ యొక్క అధికారాన్ని నివారించవచ్చని, మేము భావించి, ఎన్నికల్లో ఒక సర్దుబాటు వైఖరిని అవలంభించాం.

మ. 1.10

అంతకు ముందు జరిగినటువంటి ఘటన ఏమిటి? ఎందుకంటే ఏ చంద్రబాబునాయుడుగారినైతే, టి.డి.పినైతే మేం 2004 ఎన్నికలలో ఓడించామని చెప్పామో ఆ చంద్రబాబునాయుడుగారు లేక టి.డి.పి, సి.పి.ఐ, సి.పి.యం, టి.ఆర్.యస్ పోయిన సారి మీ వైపు ఉన్న ఆ మూడు పక్షాలు ఈసారి మీవైపు లేవు, ఉండకూడదు అనుకున్నాం, దీనికి కూడా కారణాలు ఉన్నాయి. వారు గత ఎన్నికల నాటికి మతోన్మాద శక్తులకు తోడ్పాటు ఇచ్చారు. 1998 పార్లమెంటు ఎన్నికలు అయిన తర్వాత మాతో మాట వరుసకైనా చెప్పకుండా ఈ దేశంలో ఏ మతోన్మాద శక్తులనైతే ఓడిస్తూ వచ్చామో, వ్యతిరేకంగా కలిసున్నామో, ఆ ఎన్నికలు అయిన తర్వాత మార్చి నెలలో వాజ్‌పేయి గారి ప్రభుత్వం ఏర్పడటానికి తోడ్పాటు ఇచ్చారు. తర్వాత మా మధ్య వైరుధ్యాలు పెరిగాయి, ఎవరి దారి వాళ్లది అనుకున్నాం. 2004 సంవత్సరమే కాదు 1999 సంవత్సరంలో కూడా మా

చాతనైన మార్గంలో ఫైట్ చేశాం. అప్పుడు కూడా ఈ కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందనుకున్నారు కాని కారణాలు ఏమైనా వారు అధికారంలోకి రాలేదు. 26 నుంచి 91కి పెరిగిన మాట వాస్తవమే కాని అంతకంటే పెరగటానికి అవకాశం దొరకలేదు. మధ్యలో టి.డి.పినే మళ్లీ గెలిచింది. ఇవన్నీ నేను కావాలనే గుర్తు చేస్తున్నాను. 2004 ఎన్నికలలో మతోన్మాద శక్తులతో రాజీ పడటమే కాకుండా ప్రపంచ బ్యాంకు రాజకీయాలు స్లోగా మరింత ప్రస్ఫుటంగా కనిపించి వారికి దాసోహం అని వారికి అనుకూలమైన పరిస్థితులు భారతదేశంలో కల్పించడానికి, ఆ శక్తులకు మరింత అవకాశాలు కల్పించడానికి తద్వారా మన స్వతంత్ర్య విదేశాంగ విధానాన్ని లేకపోతే ప్రపంచ బ్యాంకుకు వ్యతిరేకంగా, ప్రైవేటైజేషన్‌కు వ్యతిరేకంగా మనం అనుసరిస్తున్న అనేక విధానాలు దూరమవుతూ వచ్చినటువంటి బ్యాక్‌గ్రౌండ్‌లో ఇది ఇక్కడతోనే లేదు, ఏ బిల్‌క్లింటన్‌గారి గురించి చెప్పుకుంటున్నామో లేకపోతే ఏ రామలింగరాజు గారి సరసన కూర్చుని మాట్లాడుకున్నారు అని చెబితే మనకు ఆనాడు బ్రహ్మాండంగా అనిపించవచ్చు, ఇప్పుడు కూడా బాగా బ్రహ్మాండంగా అనిపించవచ్చు, పరిస్థితులు అవి. అందుకని భారతదేశంలో మతోన్మాదులకు బయట సామ్రాజ్య వాదానికి అంటే అమెరికన్ సామ్రాజ్య వాదానికి లొంగిపోయిన పరిస్థితి చూసిన తర్వాతనే మేము కాంగ్రెస్‌కు తోడ్పాటు ఇచ్చి లేకపోతే మీతో పొత్తు కుదరకపోతే డి.యం.కెతో పొత్తు కలిసి మేము రెండు మూడు సీట్లే సంపాదించాం.

భారతదేశంలో లోక్‌సభలో వామపక్షాల వాళ్లం సి.పి.ఐ, సి.పి.యం, ఫారెస్పీ, ఫార్వర్డ్ బ్లాక్ కలిసినా 61 మంది పార్లమెంటు సభ్యులు మాత్రమే ఉన్నారు. మీ తోడ్పాటుతో గెలిచేవి కావు. కేరళలో, బెంగాల్‌లో చాలా విస్తృతమైన పునాదులే ఉన్నాయి. గత ఎన్నికలలో కేరళలో మీకు ఒకటే వచ్చింది. మాకేమో ఇరవైకి పందొమ్మిది వచ్చాయి. అట్లాగే బెంగాల్‌లో కూడా మీ పరిస్థితి ఏమిటో మాకు తెలుసు మీకు ఆరు సీట్లు మాత్రమే వచ్చాయి. మమతా బెనర్జీగారు కూడా ఒక సీటు గెలిచారు. ఇవాళ పార్లమెంటులో ఉన్నటువంటి బలాన్ని మీకు అరమరికలు లేకుండా తోడ్పాటు ఇచ్చాం. సోనియా గాంధీ గారి మీద కూడా చర్చ జరిగింది, ఆమె విదేశీయురాలు, అసలు పవర్స్ ఎలా ఇచ్చారు అని చర్చ జరిగింది. ఆమె ప్రైమ్ మినిస్టర్ అయినా మాకు అభ్యంతరం లేదు అని చెప్పాం, ఇదంతా హిస్టరీ, we have gone on record. కారణాలు ఏమైనా వారు మరొకరికి బాధ్యతలు అప్పజెప్పి ప్రభుత్వాలు ఏర్పాటు చేశారు. కామన్ మినిమం ప్రోగ్రాం వచ్చింది, కనీస ఉమ్మడి కార్యక్రమాన్ని పెట్టారు, మాకు కూడా చూపెట్టారు, ఏమైనా మెరుగులు దిద్దడానికి ప్రయత్నం చేశాం, ఏం చెప్పాం, మీరు గత ఎన్నికలలో TRSను కలుపుకోవడానికి కాంగ్రెస్ మూడు కండువాలు వేసుకుని తెలంగాణా ప్రాంతంలో, సోనియా గాంధీ గారు వచ్చి "మీ మనసులు నాకు తెలుసు, తెలంగాణా ప్రజల యొక్క మనోభావాలు నాకు తెలుసు, వీటికి అనుగుణమైనటువంటి నిర్ణయాలన్నీ మేం తీసుకుంటాం, అనతి కాలంలో ఈ సమస్యకు పరిష్కార మార్గం చూపెడతాం" అన్నారు. ఇక్కడ కాకుండా కామన్ మినిమం ప్రోగ్రాంలో పెట్టారు.

రాష్ట్రపతి ప్రసంగంలో - ఇప్పటి రాష్ట్రపతిగారు కాదు గతంలో రాష్ట్రపతి అబ్దుల్ కలాం గారు ఉన్నారు - వారి ప్రసంగం ద్వారా ఈ తెలంగాణ సమస్యకు మేం పరిష్కార మార్గం చూపెడతాం, ఇది ప్రభుత్వ కర్తవ్యంగా భావిస్తాం అన్నారు. ఈ సమస్య ఇప్పటి వరకు పరిష్కారం కాలేదు. ఇవ్వాళ వారెట్లైతే మాకు ఇచ్చిన మాటకు భిన్నంగా 2004లో దూరంగా పోవడం వల్ల టి.డి.పి ప్రపంచ బ్యాంకుకు లేకపోతే సామ్రాజ్య వాదానికి లొంగిపోయింది, ఇక్కడ మతోన్మాదంతో లొంగిపోయిందనే అభిప్రాయంతో వారిని ఓడించడానికి మీతో కలిసి మాకున్న బలాన్ని మీకు తోడ్పాటు ఇచ్చి మా సర్వ శక్తులు ఒడ్డి - మధ్యలో అనేక ఇబ్బందులు వచ్చాయి, నేను ఇవన్నీ గుర్తుకే చెబుతున్నాను ఎందుకంటే చాలా పెద్ద ప్రశ్నలు వేశారు. మీ బాధ్యత కనుక అనుకోని ప్రశ్నలు

వేశారు. నేనేమీ మిమ్మల్ని కించపర్చడానికి అనడం లేదు. మరి ఆనాడు ఎందుకు బలపర్చారు, ఇప్పుడే ఎందుకు బలపరుస్తున్నారు? అదే కారణాలు మేము బలపర్చడానికి మీకు తోడ్పాటు ఇచ్చాం, అరమరికలు లేకుండా అయిదు సంవత్సరాలు కొనసాగాలనే, అస్థిరత్వం క్రియేట్ చేయకూడదనే మా చాతనైనన్ని మార్గాల ద్వారా మధ్యలో మీకు మాకు పొసక్క పోయినా, ఇబ్బందులు వచ్చినా, కొన్ని సందర్భాలలో సమన్వయ కమిటీ సమావేశాలకు పోకుండా కూడా దీని మీద ఒత్తిడి తీసుకురావడానికి ప్రయత్నం చేశారు. దురదృష్టవశాత్తూ మీకు అర్థం కాలేదు. అక్కడ, ఇక్కడ ఎవరినైతే మేం బాగా నమ్మి ఈ ప్రభుత్వాలను బలపర్చామో, అవి వస్తే మంచిదే అనుకున్నాం, వారి హయాంలో జరిగినటువంటి ఎన్నికలలో స్లోగా ఏ ఎన్నికలలో గాని మొన్న ఒక్క రాజస్థాన్‌లో తప్ప - అనేక రాష్ట్రాలలో ఈ నాలుగున్నర సంవత్సరాలలో ఎన్నికలు జరిగాయి - మీరు ఏ రాష్ట్రంలో గెలిచారండి? చివరికి కర్నాటక రాష్ట్రం కూడా ఓడిపోయారు. అంటే మీ చర్యల ద్వారా ప్రజల యొక్క మనసులను మరింత దగ్గరకు లాక్కొని మతోన్మాదులను ఓడించడంలో మీరు విఫలం అవుతున్నారు. ఈ విషయం మీ నాయకత్వానికి కూడా చెప్పాం, మీరు ఆ మాట మీద నిలబడి లేరు. పైగా వారు వాషింగ్టన్ వెళ్లి ఏదో మాట్లాడి వచ్చారు. ఇక్కడికి వచ్చిన తర్వాత మళ్లీ ఏదో ఇంకా ఎక్కువగా మాట్లాడారు. ప్రధాన మంత్రి గారి ఆరోగ్యం కుదుటపడాలని మేం కూడా కోరుకుంటున్నాం.

బుష్‌గారు ఢిల్లీ వస్తే వారితో సంప్రదింపులు చేసి ఏ విదేశాంగ విధానం అయితే నెహ్రూగారు, శ్రీమతి ఇందిరా గాంధీ గారి కాలం నుంచి అలీన విదేశీ విధానం అని మీకు మేము తోడ్పాటు ఇచ్చామో ప్రపంచమంతా కూడా హర్షించిందో, ఆ విదేశాంగ విధానానికి తూట్లు పొడిచారు. మిమ్మల్నేం మేం వాటాలు అడుగలేదు, మిమ్మల్ని లైసెన్సులు అడుగలేదు, మాకు కూడా పవర్‌లో షేర్ కావాలని మిమ్మల్ని అడుగలేదు, అరమరికలు లేకుండా బలపరిస్తే మమ్మల్ని నమ్మకుండా మీకు రహస్యమే ఇది చెప్పం మేము అమెరికా అణు వ్యూహ ఒప్పందంలో ఉన్నటువంటి క్లాజెస్ ఇవి అని, ఇవి చెబితే భారతదేశం యొక్క రహస్యాలు చెప్పినట్లే అని అన్నారు. అల్టిమేట్‌గా అది ఏమైంది? మీరు విమానంలో ఉన్నారు అవి వెబ్‌సైట్‌లోకి వచ్చేశాయి. అంటే మిమ్మల్ని బలపర్చేటటువంటి బలమైనటువంటి లెఫ్ట్ పార్టీలను మోసం చేసి, దగా చేసి, అమెరికన్ సామ్రాజ్య వాదులతో లాలూచీ పడి ఈ ఒప్పందం చేసుకున్నారు. ఏం ఉందో, ఏం లేదో దాని యొక్క పర్యవసానాలు ఏమిటో కొన్ని అనుభవిస్తున్నారు, కొన్ని అనుభవించడం లేదు. అదృష్టవశాత్తూ ఆనాడు బలంగా ఉండి దెబ్బలాడటం మూలంగానే ఇవ్వాళ అమెరికాలో జరుగుతున్న సంక్షోభం ఇప్పుడు పూర్తిగా మన మీద కూడా పడకుండా ఉండటానికి ఎంతో కొంత మా చేతనైనటువంటి పరిస్థితులలో అడ్డు పడ్డాం. లేకపోతే మీరు ఎక్కడికి పోవాలనుకున్నారు, LIC నిధులను ఏం చేయాలనుకున్నారు, జాతీయం చేసినటువంటి బ్యాంకు నిధులను ఏం చేద్దామనుకున్నారు, EPF (Employees Provident Fund) ను ఏం చేద్దామనుకున్నారు? అనేక మంది పెట్టుబడిదారీ వర్గాలకు వాటిలో మరిన్ని వాటాలు ఇవ్వడానికి కావలసిన ఆలోచనలన్నీ చేశారు. మీకు జూలై 23, 25 తారీఖుల్లో జరిగేటటువంటి పార్లమెంటు ఓటింగు సందర్భంగా బలపరిచినటువంటి వాళ్లకు ఇందులో ఉన్నటువంటి వాటాలు ప్రైవేటైజ్ చేయడానికి చివర్లో మిమ్మల్ని యస్.పి బలపర్చింది కాబట్టి అవకాశాలు కల్పించలేదా అని మేం అడుగుతున్నాం.

మ. 1.20

అంటే మీరు గత కాలపు సేతుబంధాన్ని వదలి పెట్టారు, విదేశాంగ విధానాలకు తూట్లు పొడిచినా పర్వాలేదు. అమెరికాకు దగ్గరవుతే చాలని ప్రభుత్వం భావించింది. ఎలాగు దగ్గరైంది. అదే ప్రభుత్వ అభిప్రాయం. మీరు బి.జె.పి.తో నికార్సుగా పోట్లాడేవారు, వరుసగా విఫలం చెందుతూ వున్నారు. మా కొర్కె

నెరవేరదనే, మేమేదైతే ప్రజల కోసం అనేక ఆశలు పడి, ప్రయత్నం చేశామో, మేము దాని కోసమే ఆనాడు కట్టుబడి వున్నాం, అలాగే ఈనాడు కూడా దానికి మేము కట్టుబడే వున్నాం.

శ్రీ షేక్ హుస్సేన్: మేము ఈ రోజుకు కూడా బి.జె.పి.కి వ్యతిరేకమే.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు: సరే, మంచిదే షేక్ హుస్సేన్ గారు. మీ ఆచరణ ఏమిటంటే, మమ్మల్ని దగా చేయడమేగాకుండా, సంపన్న వర్గాలకు మరింత ఊడిగం చేయడానికి, మరింత ప్రైవేటైజేషన్ వైపు ఈ భారత ఆర్థిక వ్యవస్థను తీసుకువెళ్లడానికి, మీరు చేయని ప్రయత్నమంటూ లేదు. ఆనాడు భారత దేశ ఆర్థిక శాఖ మంత్రిగా, ప్రస్తుతం హోం శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టినటువంటి చిదంబరం గారు కానివ్వండి, ఎవరైనా కానివ్వండి, మంత్రి వర్గం మొత్తం, అప్పుడప్పుడు మాటలు చెప్పడం వరకు మాత్రమే కానీ, ఆచరణలో సంపన్న వర్గాల వారికి ఊడిగం చేయడానికి మాత్రమే ప్రయత్నం చేస్తున్నారు. ఈ పరిస్థితుల్లో రోల్స్ మారినాయి. కారణాలేమైనా, చంద్రబాబు నాయుడు గారు, వారికి కూడా కొన్ని అనుభవాలు వచ్చినాయి. "ఆ బి.జె.పి. వద్దకు మేము పోము. పోమంటే పోమని'' వాగ్దానం ఆంధ్రప్రదేశ్ ప్రజలకు చేస్తున్నారు. అదే విధంగా మాకు కూడా వారు చెప్పడం జరిగింది. ప్రెస్ సందర్భంగా వారు మాట్లాడుతూ, మేం చేసింది పొరపాటే, గతంలో బి.జె.పి. వైపుకు పోవడం, ఆ పొరపాటు నుంచి గుణపాఠం నేర్చుకుంటున్నామని, అట్లాగే మానవీయత లేనటువంటి సంస్కరణల వైపు మేము ప్రయాణం చేశాం, రాబోయే రోజులను దృష్టిలో పెట్టుకోకుండా మేము ప్రయాణం చేశాం. తద్వారా మావల్ల కొన్ని అపశృతులు దొర్లాయి. ఏదో చేయడానికి కాదు, మరొక మార్గం ద్వారా " ఏ యిజం'' లేదని ఆయన అన్నారు. చాలా సాహసం చేసి మా అందరి దగ్గర వారు ఏ యిజం లేదని, అన్నారు. ఇప్పుడు అన్ని యిజాలు వచ్చినాయి. ప్రపంచమంతా ఏమి చూస్తున్నారంటే, మళ్లీ అందరూ మార్క్సిస్ట్ బుక్స్, ఫిలాసఫిని స్టడీ చేస్తున్నారు. జర్మనీలో, జపాన్‌లో, అమెరికాలో కూడా. ఏమిటి సమస్యలకు, ఈ క్రైసిస్‌కు పరిష్కార మార్గాలు దొరకడం లేదని. రెండున్నరేళ్లలో మొదటి సారిగా ఇటువంటి క్రైసిస్ వచ్చింది. రోజుకు పది వేల ఉద్యోగాలు పోతున్నాయి. ఎక్కడకో పోతున్నాయి. ప్రాథమిక దశలో వున్నామని చెబుతున్నారు. అక్కడ అమెరికా దేశంలో కూడా బరాక్ ఓబామా గారు గెలిచారు. వారు కూడా ప్రాథమిక దశలోనే వున్నారు. మంచిదే. చాలా మంచి మార్పే. దీన్ని అందరూ సమర్థిస్తున్నారు. రోథర్ కింగ్‌ను చంపిన దేశంలో, ఫలానా వాడు ప్రెసిడెంట్ అయినందుకు, I am also happy, ఫెడరల్ క్యాస్ట్రో కూడా చాలా సంతోషంగా వున్నాడు. ఆ విషయాన్ని వదిలేయండి. కానీ, అక్కడ అదొక్కటే పరిష్కారం కాదు. అక్కడ పలు సమస్యలు పరిష్కారం అవ్వాల్సి వుంది. అయిన ఇక్కడ మనం అంతర్జాతీయ వ్యవహారాలను, పెద్ద వ్యవహారాలను చర్చించుకోవాల్సిన అవసరం లేదు. కానీ రోల్స్ మారడానికి కారణాలేమిటి. మీరు చాలా దూరం ప్రయాణం చేశారు. మమ్మల్ని కాదని చాలా దూరం మీరు ప్రయాణం చేశారు. అవసరం వచ్చినప్పుడు వాటిని మనం ప్రస్తావించుకుందాం. ఆనాడు మేము ఓడించినటువంటి ఒకప్పటి తెలుగు దేశం పార్టీ, ఇవాళ మరొక మార్గం ద్వారా మాకు దగ్గర కావడం, మేము గతంలో ఏమైనా పొరపాటు చేసి వుంటే దాన్ని సరిచేసుకుంటామని, పేద వాళ్లే మా దేవుళ్లని, మీరు అప్పుడు ఏ మాట అన్నారో, ఇప్పుడు వారు అదే మాటను అంటున్నారు. మేము కూడా రైతులను, వ్యవసాయాన్ని దగ్గరకు తీసుకుంటాం, పరిగణనలోనికి తీసుకుంటామని, మతోన్మాదం దగ్గరకు పోమని చెప్పడం జరిగింది. అలా చెప్పిన తరువాత ఎవరైనా చెప్పే మాటలకు విలువ ఇవ్వాలి కనుక, రాజకీయాల్లో చాలా మార్పులు సంభవిస్తూ వుంటాయి. మేము నేర్చుకున్నాం, వాళ్లు నేర్చుకుంటారు, మీరు కూడా నేర్చుకోవాలి. అర్థం కావడానికి మళ్లీ నేర్చుకోవాలి. మేము చెప్పిందే కరెక్టు అనేటటువంటి అభిప్రాయానికి మీరు రాకూడదు. అందుకని, చాలా రాజకీయ అంశాలు ఇందులో ఇమిడి వుండడం వల్ల, చాలా లోతైనటువంటి అంశం,

అభిప్రాయం ఇది. గత ఎనిమిది, తొమ్మిది సంవత్సరాల నుంచి జరిగిన దానికి చాలా మదన పడ్డాం. అందుకనే, అల్టిమేట్‌గా ఒక అవగాహనకు వచ్చారు. అందుకని మీరేమ్మంటున్నారంటే ఖచ్చితంగా మళ్లీ మేమే గెలుస్తామని, గెలవండి, ఎవరికి అభ్యంతరం లేదు. ఎవరొద్దన్నారు? మీ పార్టీకి వచ్చిన ఓట్లల్లో తెలంగాణా ప్రాంతంలో టి.ఆర్.యస్. పార్టీ ఓట్లు వున్నాయి, సి.పి.ఐ., సి.పి.ఐ. యం. పార్టీ ఓట్లు వున్నాయి. ఇంకా ఇతర రకాల ప్రజలు వారి పరిపాలనకు వ్యతిరేకంగా ఓట్లు పడి, పెద్ద యెత్తున మీకు సహకారం జరిగిందని అంటున్నారు. పోనీ, వాటిని వదిలేద్దాం. ప్రస్తుతం అందరం అటువంటి ప్రయత్నాలే చేస్తున్నాం. వాటిని వదలి వేయండి. ఇవన్నీ కలిపి మీ పార్టీకి ప్రజలు మంచి మెజారిటీని ఇచ్చి వాస్తవంగా అధికారాన్ని కట్టబెట్టారు.

అధ్యక్షా, మిత్రులు, కొణతాల రామకృష్ణ గారు, మంత్రి వర్గ సభ్యులు సభలో వున్నారు. అక్కడ కూడా సభలో వున్నారు. ఎవరు ఇప్పుడు ఎక్కడ వున్నా, ఆనాడు మీరు ఏమి చెప్పారంటే, ఆనాడు అధికారంలోకి రాగానే, నక్సలైట్లను కూడా చర్చలకు పిలిచారు. రామకృష్ణ గారిని, మావోయిస్టు నేతలను చర్చలకు ఆహ్వానించారు. అలాగే సి.పి.ఐ., సి.పి.ఐ. యం., మరియు ఇతర ప్రజా సంఘ నేతల్ని, జన చైతన్య సంఘాలను చర్చలకు ప్రభుత్వం పిలిచిన సందర్భంలో చాలా విషయాలను మేము చర్చించడం జరిగింది. ప్రస్తుతం చెప్పేదేమిటంటే, ఉదాహరణకు మీరు వేసినటువంటి కోనేరు రంగారావు గారి కమిటి సిఫారసుల ప్రకారంగా సుమారు 56 లక్షల ఎకరాలను పేద ప్రజలకు పంచడానికి అసైన్డ్ భూములు అందుబాటులో వున్నాయని, అవకాశం వుందని చెప్పి బహుశ రెండు, మూడు సంవత్సరాల కాలం గడచి పోయింది. ఆ విషయంలో మావోయిస్టులను కూడా నమ్మించారు. వారు కూడా అడవులను వదలి, ఆయుధాలను ప్రక్కన బెట్టి బయటి ప్రపంచానికి జీవించడానికి వచ్చారు. ఇవాళ ఆ విషయంలో ఒక ఎకరమైనా వారికి పంచారా, ఆ భూముల్ని ఎక్కడైనా పంచారా, పట్టా ఎక్కడైనా ఇచ్చారా? మీరు పట్టా ప్రతి యేట లక్ష ఎకరాలని ఇచ్చారు. ఇవాళ్టి పరిస్థితి ఏమిటి? పేద ప్రజలకు, మనల్ని నమ్మి ఓట్లు వేసి, మనం నమ్మినటువంటి ప్రజలకు అధికారం అప్పగించిన ప్రజలకు పట్టా మాత్రం ఎక్కడ ఇచ్చినటువంటి దాఖలాలు కనిపించడం లేదు. ముప్పై, నలభై యేళ్లు, యాభై యేళ్లుగా భూమి సాగు చేస్తున్నటువంటి ప్రజలకు పట్టాలు మాత్రం ఇచ్చారు. అది మంచిదే. మీరు చేసిన పని మంచిదే. ఆ చర్య తప్పని ఎవరూ అనడం లేదు. దాన్ని అందరూ హర్షించారు. కానీ అసలు భూములు పంపకం జరగకపోవడంలోని మీ వైఖరి ఏమిటి? ఎందుకు ఆ విషయంలో మీరు వెనక్కు తగ్గారు? మేము ఆ విషయంలో మాట్లాడుతూ వుంటే, భూపోరాటాలు చేస్తుంటే, కమీషన్ వేయమని చెబుతుంటే, దాన్ని పెడచెవిన పెట్టడం జరిగింది. ఏవేవో వ్యంగాస్త్రాలు వేయడం జరిగింది. ప్రభుత్వం కేసులు పెడుతుందని బెదిరించడం జరిగింది. అర్హులైన వారికి భూములు పంచే విషయంలో ఎవరైనా అడ్డు చెప్పారా, తెలియజేయండి. మేము అడిగినా, అడగకపోయినా చేసామని అంటున్నారు. అడగకపోయినా మీరు ప్రజలకు రెండు రూపాయలకే కిలో బియ్యాన్ని ఇచ్చారే. అడిగిన మీదట, భూముల్ని పంచుతామని ప్రభుత్వం చెప్పి, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రజల ముందు వాగ్దానం చేసి, మీరు కమ్యూనిస్ట్ పార్టీ నేతలకు చెప్పి, ప్రజలకు చెప్పి, అలాగే అడవుల్లో వుండే మావోయిస్టులకు చెప్పి, ఇంతవరకు కూడా ఎక్కడ ఒక ఎకరం భూమిని కూడా పంచినటువంటి దాఖలాలు లేవు, ఆ మిగులు భూమిని ముట్టుకోవడానికి కూడా ప్రభుత్వం ఇష్టపడలేదు. పైపెచ్చు ఆ విషయాన్ని మరచి, ఇవాళ రామలింగరాజు గురించి ప్రభుత్వం చర్చిస్తుంది. సత్యం, మేటాస్ కంపెనీల వ్యవహారాలను గురించి ప్రస్తావిస్తున్నారు.

అధ్యక్షా, మీకు కావల్సి వస్తే, నా వద్ద వున్నటువంటి రికార్డును పంపిస్తాను. ఒక సారి చూడండి. 2006వ సంవత్సరం ఈ ప్రభుత్వంకు, Human Rights Commissionకు, అట్లాగే ప్రభుత్వానికి, ప్రభుత్వ

కార్యదర్శి గారికి ఒక రెప్రజెంటేషన్ ఇచ్చారు. 8.12.2006 వ తేదిన మా పార్టీ కార్యదర్శి గారైన నారాయణ గారు నల్లగొండ జిల్లా కలెక్టరు గారికి లేఖ వ్రాసారు. అలాగే రంగారెడ్డి జిల్లా కలెక్టరు గారికి కూడా లేఖ వ్రాసారు. ప్రభుత్వం ఆకుల రాజయ్యకు సంబంధించిన భూములను గురించి, రాచకొండ గుట్టల్లో భూములను గురించి మాట్లాడుతోంది. మాట్లాడడానికి వారికి ఏమి అధికారం వుందో మాకు తెలియడం లేదు. జనరల్ పవర్ ఆఫ్ అటర్నీ తీసుకుని మూడు వేల ఎకరాలను ఇదే సత్యం, మేటాస్ కంపెనీల పేర్లతో ఆనాడు, వాటి విలువ లక్షలో వుంటే, వాటిని వెయ్యి, రెండు వేలు, పది వేలు, ఇరవై వేల రూపాయలకు, నామమాత్రంగా రిజిస్ట్రేషన్ చేయించారు. పవర్ ఆఫ్ అటర్నీ ద్వారా, హైదరాబాద్ చుట్టుప్రక్కలా వున్న భూముల్ని కాజేస్తుంటే, దుర్వినియోగం జరుగుతుంటే, ఫలాన సర్వే నెంబర్‌లో ఈ విధంగా జరుగుతుందని చూపిస్తుంటే, ఫలాన జిల్లాలో, ఫలాన మండలంలో ఫలాన నెంబరు గల సర్వే నెంబర్‌లో ఇన్ని ఎకరాల భూమి వుందని మేము వివరాలతో ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తుంటే, ప్రభుత్వం నుండి ఎటువంటి స్పందన లేదు. వాటి వివరాలతో ప్రభుత్వానికి లేఖలు వ్రాస్తే స్పందన లేదు. వాటి అక్నాలెడ్జ్‌మెంట్ కూడా నా వద్ద లభ్యంగా వుందని నేను తెలియజేస్తున్నాను. ఫైలు విలువైంది కాబట్టి, జిరాక్స్ కాపీలను తమరికి అందజేస్తున్నాను.

మ. 1.30

అంటే మీరు మాట ఇచ్చి తప్పారు. మాటమీద నిలబడలేరు. పేదవాడికి భూమి దక్కడం మీకు ఇష్టం లేదు. ఒక్క అడుగు కూడా ముందుకు వేయడానికి ప్రయత్నించలేదు. అందుకని మేం వ్యతిరేకిస్తున్నాం. మా ప్రజలకు భూములను పంపకం చేయడంలో మీరు విఫలమయ్యారు. సంక్షేమ పథకాలకి డబ్బు వస్తూ ఉంటే బాగా వ్యతిరేకించి మీరే త్రాగించి పంపించారు. ఏం మాట్లాడుతున్నారు మీరు? ఎన్ని వేల వేల బెల్టు షాపులున్నాయి? ఎందుకు అలా తాగుతున్నారు? ఎవరు ప్రోత్సహిస్తున్నారు? ఎంత మనీ అటూ-ఇటూ పోతోంది? ఎంత ఆరోగ్యం చెడిపోతోంది? సిద్ధాంతం చెప్పారు కాబట్టి అవకాశం అరుదుగా దొరుకుతుంది. మీలాంటివారు అధ్యక్ష స్థానంలో కూర్చున్నారు. I know your feelings Sir. మిమ్మల్ని చూస్తే మరింత ఎక్కువ డిటైల్స్ చెప్పాలనిపించింది. వారికి తెలియనివి ఏమీ కాదు. కానీ గుర్తు చేయాలి. మీరు ప్రజలకు ఏం చెప్పి దూరమయ్యారు? మీరనుకుంటున్నారు మొత్తం ఏదో గొప్పగా అంగన్‌వాడీలకు ఏదో చేశామని అనుకుంటున్నారు? రేపు 60 ఏళ్ళకు పెన్షన్ ఇచ్చేస్తాము, ఇతర మౌలిక సమస్యలన్నీ పరిష్కారం చేస్తాము. ఇలా ఈ సమస్యలు ఎన్నేళ్లు పడాలి? 60 ఏళ్ళ గణతంత్ర దినోత్సవం చేసుకున్న తరువాత ఆకలి, దారిద్ర్యం, పేదరికం, పరిష్కార మార్గాలు అయిపోయినాయండీ? ఆరోగ్యశ్రీ పెట్టారు. కార్పోరేట్ ఆసుపత్రి వైద్యం అన్నారు. కానీ అందరూ పోవడానికి అవకాశం ఉందా? అన్ని జబ్బులకు క్యూర్ చేసే అవకాశం ఉందాండి? ఇలాంటి స్కీం వస్తే మంచిదే. సంతోషిద్దాం. It will solve the problem. దళితులకు వెళ్ళాలి కదా! అందుకని కారణాలేమిటో తెలియకుండా వాళ్ళ కాళ్ళమీద వాళ్లు నిలబడేలాగా వారికి అవకాశాలు కల్పించకుండా ఏదో చాలా చెపుతున్నారు? జలయజ్ఞమా – రైట్ సర్. మేమైతే వ్యతిరేకించలేదు. సభలో మీ ద్వారా కూడా చెపుతున్నాం. ఈ సభలో పోలవరంలో మునిగిపోయినటువంటి నిర్వాసితుల గురించి గంట, గంటన్నరసేపు అడిగాము. అందులో ముఖ్యమంత్రిగారు కూడా ఉన్నారు. ఈ మాటకు కట్టుబడి ఉన్నారా అన్నారు. గిరిజన, గిరిజనేతర ఎవరైతే పేద ప్రజలున్నారో ఖమ్మం జిల్లాలో ఒక్క ఎకరం కూడా సేద్యం కాకుండా 2 లక్షల మంది మునిగిపోతున్నారో, పొట్టబట్టుకుని బయటకు వెళ్ళిపోవాలి కదా, అక్కడ ఇళ్లు మునిగిపోతాయి, సరైనటువంటి పరిష్కార మార్గాలు చూపించాలి కదా, నిర్వాసితులకు కావలసిన సదుపాయాలు ఏర్పాటు చేశారా? ఇదే విధంగా పోలవరం తాలూకాలో, మండలాలలో మునిగిపోయేటటువంటి పరిస్థితి ఉందని అంటున్నాను. మిడ్ మానేరు గురించి చర్చించాము. అక్కడ ఇచ్చినటువంటి కాంపన్సేషన్ ఇక్కడ

ఇస్తామన్నారు. దాని గురించి ఎవరూ చెప్పడం లేదు. మేం అన్న మాటలు ఎవరూ చెప్పడం లేదు. నిండు సభలో చెప్పినటువంటి మాటలు అమలు చేయక వైఫల్యం చెందారు. ఈ అన్ని పరిణామాలు ప్రజలు చూడరా! జలయజ్ఞం ద్వారా లక్ష కోట్లు, కోటి ఎకరాలు, హైదరాబాద్‌లో కూడా అయిపోతోంది కదా 12 లక్షల ఎకరాల చిల్లరకొచ్చింది. ఇంకొక 7,8 లక్షలు వస్తుందని చెపుతున్నారు. ఇదేనా మనం కోరుకున్నది? ఏ తెలంగాణా ప్రాంతంలో అయితే గోదావరి, కృష్ణ, ప్రధానంగా ప్రవహిస్తున్నాయో ఆ సమస్యలు పరిష్కారం అయినాయా వదిలేయండి, నీటికి కరెంటు ఎప్పుడు వస్తుందో, వదిలేయండి నేను భయపడడానికి చెప్పడం లేదు. వాస్తవం ఏమిటంటే ఒక్క ఎకరానికి కూడా నీరు రాలేదు. అక్కడ కూడా చర్చ వచ్చినప్పుడు చెప్పాను. ఇదే పోలవరం క్రింద అటు పుష్కరం, ఇటు తాటిపూడి వేస్ట్ అయిపోతుంది. ఆ స్కీం ఉంటే ఇది అనవసరం. ప్రక్క ప్రక్కన సమాంతర కాలువలు పారుతున్నాయి. తలకాయ ఉన్న ఇంజనీర్ ఎవరైనా ఉంటే చెప్పి ఉండవలసింది, ఎందుకు చెప్పలేదని అడిగాను. సమాధానం లేదు. కాలం ఏమైనా కాంట్రాక్టర్లకు డబ్బులు పోతున్నాయి. కాలువలు ముందు త్రవ్వుతున్నారు. పోలవరంలో కూడా పన్లు జరిగింది అంతా కాలువల పనే. ఇప్పుడేవన్నా తీసుకోవాలంటే స్పిల్‌వేర్ డామ్. నాకు తెలిసినంతవరకు విస్తారమైన ప్రాంతాలలో అసలు ఏమీ జరగలేదు అని అనడం లేదు. ప్రతి ప్రభుత్వం గత కాలంలో పెద్ద పెద్ద ప్రాజెక్టులు రీ–స్టార్ట్ అవ్వాలనే ఈ నాడు కిలో రెండు రూపాయల బియ్యం పథకం ఇవ్వడానికి అవకాశం కలిగింది. ఆ నాడు నాగార్జునసాగర్ లేకపోతే నంది కొండ ప్రాజెక్ట్ గురించి ఆందోళన చేశాం. శ్రీశైలం, సిద్ధేశ్వరం గురించి రాయలసీమవాళ్లు జైళ్ళకు వెళ్ళారు. శ్రీ శైలం ప్రాజెక్ట్, శ్రీరాం సాగర్, పోచం పాడు ప్రాజెక్ట్ ఇంకా ఎందుకు కట్టలేదని అంటున్నారు. లేకపోతే వీటిని వదిలిపెట్టేశారా, అన్ని ప్రాంతాలకు నీళ్ళు ఇవ్వాలి, నికరమైన జలాలు ఇవ్వాలి. లేకపోతే అపార్ధం కలిగించేటట్టు తొందరగా తీసుకువెడదామని, పథకం ఏర్పాటు చేసుకుని వెడితే, సమస్యలు పరిష్కారం కావు. ఈ రాష్ట్రం ఇంకా ఇంకా బాధలలోకి పోతుంది. రాష్ట్రం ఒక్కటిగా ఉన్నా, వేరు రాష్ట్రం ఏర్పడాలన్న పరిస్థితి ఉన్నా, ఎన్నికల తీర్పు ఏమి వస్తున్నదో చూద్దాం. ఏది ఏమైనా సముద్రంలో కలిసిపోకుండా త్రాగడానికి నీళ్లు కావాలి. దానికి మీరు ఏ మంచి ప్రయత్నం చేస్తున్నా హర్షించాల్సిందే. అదేవిధంగా కాంట్రాక్టర్లు ఎంత సంపాదిస్తున్నారో, మీకేమీ తెలియదా, ఎన్ని వందల, వేల కోట్లు? ఇప్పుడు ఒకరు ఎన్నికై ఎలక్షన్లలో వస్తున్నారు. ఎన్ని కోట్లు ఖర్చు పెడతారో ఊహించడానికి లేదు. వస్తేనే డబ్బు అంటున్నారు. అడిగినా అడక్కపోయినా దేవాలయాలకి, మసీదులకి లక్షలు లక్షల రూపాయలు ఇచ్చే వాళ్లు ఉన్నారు. మా మిత్రులకు కూడా తెలుసు. నడమంత్రపు సిరి సంపాయించి అటువంటి వాళ్లు ఫీల్డులోకి వస్తున్నారు. వాళ్లు కష్టపడి సంపాయించిన వాళ్లు కారు. సిస్టం కొలాప్సయి, ప్రజాస్వామ్యం అపహాస్యం పాలై, డబ్బు పెద్ద రోలు ప్లే చేసేటటువంటి పరిస్థితి ఏర్పడింది. మజిల్ పవర్, మనీ పవర్ ఇవేనాండి మనం కోరుకునేది? మేమైతే ఇలాంటిది కోరుకుని మేం బలపరచలేదు. తమరు 5 సంవత్సరాలు పరిపాలించారు కదా. రైట్. వాట్ దట్ ఆపర్చునిటీ. ఇంకా పరిపాలించండి, మేమేమి కాదనడం లేదు. నాకు తెలిసినంతవరకూ మీ పరిపాలనలో, రైతులు, రైతాంగం, కార్మిక వర్గం, వేతన సంఘం ఎంప్లాయిస్ ఎవరైతే ఉన్నారో, చాలా మంది బాగున్నారంటున్నారు. గ్రామ సేవకుల సమస్యే ఎంత కాలం పట్టిందండి, మేం ఎంత ఆందోళన చేస్తే, వారికి రూ. 400 ఇచ్చారండి. వాళ్ళకి మినిమం వేజ్ వస్తోందాండి. ఇప్పుడు పెంచిన దానితోనే 13 + 14 మొత్తం రూ. 1,700 వస్తోంది. మీ హయాంలో జరిగే అంశాలకే మనం పరిశీలన చేద్దాం. మేటాస్ అంటే సత్యాన్ని తిరగవేస్తే మేటాస్ అన్నారు. సూర్యారావు గారు అన్నారు, 2 సంవత్సరాల కాలంలోనే అనగా టిడిపి ప్రభుత్వ హయాంలోనే సత్యం సంస్థ బాగా వెలుగులోకి వచ్చింది. నాకు తెలిసినంతవరకూ 292 కోట్ల రూపాయల టర్నోవర్ చూపెట్టారు. ఇవాళ మెటాస్‌కి 17,000 కోట్ల రూపాయలు. వాళ్ళకి ఏమి ఉందని ఇచ్చారు ఓడరేవులు. ఆ కంపెనీకి ఏమి ఎక్స్‌పీరియన్స్ ఉందని మెట్రో రైలు ఇచ్చారు? ఢిల్లీ ధరన్ గారు ఏం చెప్పారు? It is on record. I am challenging you. It is not a correct decision to

give him అని చెప్పినా మీరు వినలేదు. ఏమి బాధ్యత ఉందని జలయజ్ఞంలో అన్ని వేల కోట్ల రూపాయలు కట్టబెట్టారు. వాళ్ళు ఏం చేయాలనుకుని వచ్చారు, ఏ వ్యాపారంలోకి దిగారు? 23 టెంటకిల్స్ శక్తి ఒక్కటే, 23 వైపుల ప్రవహించింది. కొన్ని వేల వేల కోట్ల రూపాయలు మేటాస్ కంపెనీ దివాలా తీస్తే, దాని దెబ్బ ఎవరెవరికి తగిలిందో తెలియదు. నాకు తెలిసినంత వరకు చాలా మందికే తగిలి ఉంటుంది.

మ.1.40

మాది కాదు మీది అనుకుంటున్నారు. ఎవరికి కావలిసినంత దెబ్బ వారికి తగిలింది. దివాళా తీసింది ఆయన. దాని ప్రభావం రాజకీయాల మీద ఉంది. డబ్బు మీద ఉంది. ఎవరెవరు పెట్టుబడులు పెట్టారో చూడాల్సిన అవసరం ఉంది.

అధ్యక్షా, ఇక ఇందిరమ్మ ఇళ్లు. నాకు తెలిసినంత మేరకు మీ టార్గెట్‌లో 30 శాతం మాత్రమే అయింది. అది కూడా బ్రహ్మాండమే. మళ్లీ హుసేన్ గారంటారేమో. 30 శాతం అయిందని నాకున్న ఇన్ఫర్మేషన్. లోతుకు పోతే అంతే. 70 శాతంలో – ఫస్టు ఫేజ్, సెకండ్ ఫేజ్, థర్డ్ ఫేజ్ – శాచ్యురేషన్‌కి వచ్చిందంటారు. మూడవ ఫేజ్ ఇప్పుడు చేస్తున్నారు. చాలా చోట్ల రెండవ ఫేజ్ కూడా పూర్తి కాలేదు. Subject to correction మీ జిల్లాలో కూడా పూర్తి కాలేదు సార్.

ఫుడ్ ప్రొడక్షను 1.36 టన్నులు మాత్రమే. 1.96 పెంచాం అంటారు. What about prices? పంట పండించిన రైతు బాగుండాలి. ఆనాడు, ఈనాడు కూడా అప్పుల పాలయ్యాడు. ఆనాడు, ఈనాడు ఆత్మహత్యలు చేసుకుంటున్నాడు. అతడు రైతు గాని, చేనేత కార్మికుడు గాని ఈ వాస్తవాలన్నీ గమనించుకోనక్కర్లేదా? ఎవరో చెప్పాలా మనకి? అంతా బాగుందనే భ్రమని కల్పించి మేము సీట్లన్నీ గెలిచేస్తాం, అంటే, ఆ పరిస్థితి ఆనాడూ లేదు, ఈనాడు లేదు. Still it has to be assessed. ఈ నాలుగు పార్టీలూ కలిస్తే మీ కెందుకండీ అంత దుగ్ధ? చాలా పెద్ద మాటలన్నారు. దగా కూటమి అని. ఎవరిని మేము దగా చేశాము? అంటారా అనుకోండి. ఐదేళ్లు మీరు నిండుగా పరిపాలించారు. ఎవరడ్డు వచ్చారు మీకు? గౌరు వెంకట రెడ్డిని బయటకు తెస్తే అడ్డు రాలేకపోయాం. సుప్రీం కోర్టు ఆర్డరు – it also cannot sustain. చివరకు బయటకు వచ్చాడు. ఎవరడ్డు పడ్డారు మొద్దు సీనును హత్య చేస్తూ వుంటే. శిక్ష పడి జైలులోనైనా ప్రాణాలతో ఉంటాడనుకుంటే అర్ధరాత్రి హత్య చేశారు. ఆ వ్యక్తి ఎట్లా లోపలికి పోయాడు? How you have permitted? Why you have failed? మీ గవర్నమెంటుకు సంబంధం లేదా? ఎందుకు ఈ రాష్ట్రంలో మీరు శాంతిభద్రతల విషయంలో ఫెయిలయ్యారు?

ఇందాకా మా అపోజిషన్ లీడరు లెక్కలు చెప్పాడు. స్వీపింగ్ అనుకున్నా వాటిలో కొన్నిటికైనా సమాధానాలు కావాలి. ప్రజల మాన ప్రాణాలకి, ఆడపిల్లలకు కూడా రక్షణ ఇవ్వలేని పరిస్థితిలో వున్నారు. సిగ్గు పడాలి. మీరా మేమా? రేపు వచ్చేవారైనా పరిపాలన చేయాలి కదా? వారికి బాగా పంచిపెట్టాం, అది పెట్టాం, ఇది పెట్టాం అంటే పెట్టారు. ఎన్‌టి రామారావు గారు కూడా బ్రహ్మాండంగా పెట్టారు. ఆ రోజుల్లో మీరూ మెంబరు, నేనూ మెంబర్ని, పోటీ పడి విజయభాస్కర రెడ్డి గారు కేజీ బియ్యం రూ.1.90 పైసలకే ఇచ్చారు. Could it save him? Could it save Congress Party? I dont think. ప్రజలు పిచ్చవాళ్లు, అమాయకులు అని భ్రమ పడకూడదు. వాళ్లకేం వస్తోంది? ఏమీ రావడం లేదు. నిజంగానే మీరన్నీ బ్రహ్మాండంగా చేస్తే అనుకూలంగానే వుంటుంది. Why are you fearing? మేమెక్కడుంటే మీకెందుకండీ? మేము అనుమానం లేకుండా చెబు

తున్నాం. మతోన్మాదులకు వ్యతిరేకంగా వుంటాం. క్యాపిటలిస్టులతో లాలూచీ పడి పేదవాడికి, రైతాంగానికి, గనిలో పని చేసే కార్మికుడికి కాష్టాలు నష్టాలు వస్తూ వుంటే మేము చూస్తూ వూరుకోము. మా వాణి వినబడు తుంది. బయట కూడా వినబడుతుంది. పోరాటాలు చేస్తాం. ఆందోళన చేస్తాం. దేనికి పంపిస్తారు? ఉండా ల్సిన చోటే వుంటాం. 2004లో మీరెక్కడ ఉన్నారు? 2009లో మీరెట్లా వున్నారు? మేము ఉండాల్సిన చోటే ఉన్నాం. తెలంగాణా ప్రజల్ని మెప్పించలేక, ప్రజలను రక్షించలేక, ధరలు పెరిగి, అప్పులు పెరిగి, వైఫల్యాలు పెరిగి, అమెరికా సామ్రాజ్య వాదులతో లాలూచీపడి ఇక్కడ భూములు పంచిపెట్టకుండా మీరేదో బ్రహ్మాండం వెలగబె ట్టామని మరీ మరీ చెప్పుకోవడంలో అర్థం లేదని భావిస్తున్నాము. అందుకని ఎవరికి తగ్గ వాటా వారికి వడ్డించ డానికి ప్రజలు సిద్ధంగా వున్నారు. ఇంకో 70 రోజులుంది. మీ ప్రయత్నం మీరు చేయండి. మా ప్రయత్నం మేము చేస్తాము. ఇది నిజమైన తేడాగా వుండాలే తప్ప, అన్‌ఈవెన్ ఫోర్సెస్ మధ్య జరిగేదిగా కాకూడదు. ప్రజా స్వామ్యాన్ని కాపాడటానికి యావత్ శక్తితో కృషి చేస్తాము. మేము అనుకున్న మార్గంలో రాష్ట్రాన్ని తీసుకువెళ్లడా నికి మా వంతు కృషి చేస్తాము. ఎన్నికలలో కూడా మా వంతు పాత్ర పోషిస్తాము. అవసరమైన సర్దుబాట్లు చేసు కుని మీ నియంతృత్వాన్ని, మీ అవినీతి పోకడను, మీ చేతకానితనాన్ని ఎక్స్‌పోజ్ చేయడానికి మా యావత్ శక్తిని ఉపయోగించి ప్రయత్నం చేస్తాము. ఇది ప్రజాస్వామ్య ప్రక్రియే అనుకోవాలి తప్ప వారు వీరయ్యారు అంటే, ఆనాడు అట్లే ఉన్నాం, ఈ రోజు అట్లే వున్నాం, మా చేతనైన కృషి చేస్తామని చెబుతూ, ఇంకా అనేక విషయాలు చెప్పాలనుకున్నాం. గవర్నరు ప్రసంగం, బడ్జెటు చూశాము. ఆ అంశాలు కూడా సభ్యులు ఎవరైనా మాట్లాడిన పుడు నోట్ చేసుకుంటాము. ధన్యవాదాలు చెప్పాల్సిన అంశం ఇందులో నాకేమీ కనిపించలేదు. ఈ ప్రభుత్వం ఐదేళ్లు రెండు నెలలు తక్కువగా పరిపాలించిన తర్వాత దాని వైఫల్యాలు కనిపిస్తున్నాయి. ప్రజలకిచ్చిన వాగ్దా నాలు అమలు జరగలేదనే అభిప్రాయంతో మేమున్నాము. మేము పోయే మార్గం సరైన మార్గమే నని మేము అభిప్రాయ పడుతున్నాం. హసేన్ గారు, దుర్గేష్ గారు సభలో లేరు. వారు నా సందేశం వింటారనుకుంటాను. అమోస్ గారంటే కూడా గౌరవం వుంది. ఆనాడైనా ఈనాడైనా న్యాయం కోసమే నిలబడతాము. రేపు కూడా దాని కోసమే నిలబడతామని ఈ సభ ద్వారా తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

MR.CHAIRMAN: The House is adjourned to meet again at 10.00 A.M. on Tuesday, the 10th of February 2009.

(The House then adjourned at 1.47 P.M. to meet again at 10 A.M. on Tuesday, the 10th day of February, 2009.).